పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 176 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 27-9-2026 పేజీలు 15 వేల 5/-

ఇరాన్‌తో డీల్ ప్రసక్తే లేదు..!

మిడ్ ఎన్నికల తర్వాత మరోసారి ఆ దేశంపై బాంబుదాడులు

తన యంత్రాంగానికి ట్రంప్ ఆదేశాలు



వాషింగ్టన్, సెప్టెంబరు 26:
దాదాపు ఏడు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇరాన్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించారు. అమెరికాలో నవంబరు 3వ తేదీన మిడ్‌టర్మ్ ఎన్నికలు ముగిసిన తర్వాత మరోసారి ఇరాన్‌పై బాంబుదాడులతో విరుచుకుపడాలని తన యంత్రాంగానికి అంతర్గతంగా ట్రంప్ ఆదేశాలిచ్చినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ వార్తా సంస్థ శనివారం పేర్కొంది. ఇరాన్ డీల్‌ను తిరస్కరిస్తున్నట్లుగా సంకేతమిస్తూ ఆయన శనివారం హోర్ముజ్ జలసంధి చిత్రాన్ని 'ట్రంప్ జలసంధి' అని పేర్కొంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమపై విధించిన అన్ని రకాల ఆంక్షలను ఏడురోజుల్లో ఎత్తివేయటంతోపాటు హోర్ముజ్ జలసంధిపై విధించిన దిగ్బంధనాన్ని తొలగించాలని ఇరాన్ ప్రతిపాదించింది. ట్రంప్‌పై రోజు రోజుకు అమెరికా ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. గత 36 ఏళ్లలో మధ్యంతర ఎన్నికకు ముందు ఏ అమెరికా అధ్యక్షుడికీ రానంత తక్కువ అప్రూవల్ రేటింగ్ ట్రంప్‌కు వచ్చింది. వాల్‌స్ట్రీట్ జర్నల్ తాజాగా నిర్వహించిన పోల్‌లో ట్రంప్ అప్రూవల్ రేటింగ్ 37 శాతానికి పడిపోగా, 61% వ్యతిరేకత నమోదైంది. 1990 తర్వాత మిడ్‌టర్మ్ పోలింగ్‌కు ముందు ఇంత తక్కువ స్థాయి ఆమోదం ఏ అధ్యక్షుడికి తమ పోలింగ్‌లో రాలేదని వాల్‌స్ట్రీట్ పేర్కొంది. ఇరాన్‌తో యుద్ధం, ఇంధన ధరల కారణంగా ప్రజల్లో ఆయనపై వ్యతిరేకత పెరుగుతోంది.

'భద్రతా మండలిలో భారత్'కు రష్యా మద్దతు

ఐరాస భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్‌ల శాశ్వత సభ్యత్వానికి రష్యా మద్దతిచ్చింది. అదే సమయంలో మరిన్ని పశ్చిమ దేశాలకు ఆ అవకాశం కల్పించరాదని గట్టిగా పేర్కొంది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ యూఎన్ జనరల్ అసెంబ్లీలో శనివారం మాట్లాడుతూ.. ముఖ్యంగా జర్మనీ, జపాన్‌లకు భద్రతా మండలిలో అవకాశం ఇవ్వవద్దని కోరారు. భద్రతా మండలిలో భారత శాశ్వత సభ్యత్వానికి రష్యా చాలా కాలంగా మద్దతునిస్తోంది.

ఆర్థిక సంస్కరణల రూపశిల్పికి సత్కారం

- మన్మోహన్ సింగ్ విగ్రహం ఆవిష్కరణ - ఆర్థిక సంస్కరణల రూపశిల్పికి ఘన నివాళి

- విప్రో కూడలిలో విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

- ప్రముఖ న్యాయవేత్తలు, ప్రజాప్రతినిధుల హాజరు - భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 26:
హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని విప్రో కూడలిలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్వోన్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, మాజీ ఆర్థిక సలహాదారు మోహన్ గురుస్వామి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశం గర్వించదగ్గ మహనీయుడని పేర్కొన్నారు. ఆర్థిక రంగంలో ఆయన అందించిన సేవలు భారతదేశ అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశానికి విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. పీవీ నరసింహారావు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి తెలిపారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల ద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన అనేక సంస్థలు సేవలందిస్తున్న హైదరాబాద్ ఆర్థిక ప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సముచితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా డాక్టర్ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని



గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిర్ణయానికి సంబంధించిన చారిత్రక గుర్తింపును విగ్రహ ప్రాంగణంలో పొందుపరిచినట్లు తెలిపారు. విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, భూసేకరణ మరియు పునరావాస చట్టం వంటి కీలక నిర్ణయాలు దేశ సామాజిక అభివృద్ధికి దోహదపడ్డాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భూమిలేని పేదలకు కూడా హక్కులు కల్పించే విధంగా తీసుకొచ్చిన సంస్కరణలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. దేశ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలకు గుర్తింపుగా ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించాలని ప్రధానిని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే ఆయన పేరుతో దేశ రాజధానిలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ముఖ్యమంత్రిగా తనకు గర్వకారణమని పేర్కొంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

గాంధీ పరివారానికి బానిసత్వం కాంగ్రెస్ నైజం

నేషన్ ఫస్ట్.. మా సిద్ధాంతం: రాంచందర్ రావు

సీఎం రేవంత్ వ్యాఖ్యలు హాస్యాస్పదమని ధ్వజం



హైదరాబాద్, సెప్టెంబరు 26:
గాంధీ పరివారానికి బానిసత్వం కాంగ్రెస్ నైజమని, నేషన్ ఫస్ట్ అనేది తమ సిద్ధాంతమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. గాంధీ పరివార్ వర్సెస్ సంఘ్ పరివార్ అంటూ సీఎం రేవంత్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ నడిపే కుటుంబ స్వార్థ రాజకీయాలకు, సంఘ్ పరివార్ నమ్ముకున్న నిస్వార్థ దేశ భక్తికి మధ్య చాలా తేడా ఉందన్నారు. "కాంగ్రెస్ పార్టీకి రాజకీయం అంటే ఒకే ఒక్క కుటుంబంతో మొదలవుతుంది.. ఆ కుటుంబంతోనే ముగుస్తుంది. కానీ మాకు వ్యక్తి లేదా కుటుంబం కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యం. సంఘ్ పరివార్ ఏ ఒక్కరి ఇంటి పేరు మీదో, ఒక కుటుంబం వారసత్వం మీదో నడిచేది కాదు. సమాజ సేవ, దేశ నిర్మాణం, క్రమశిక్షణ కోసం జీవితాలను త్యాగం చేసిన తరతరాల కార్యకర్తల త్యాగాలతో నిలబడిన వ్యవస్థ సంఘ్" అని వ్యాఖ్యానించారు. దేశ రాజకీయాలు ఎప్పుడూ 'గాంధీ కుటుంబం' చుట్టూనే తిరగాలని కాంగ్రెస్ కోరుకుంటుందని పేర్కొన్నారు. "గాంధీ కుటుంబం కాళ్ల దగ్గర పడి తన బానిసత్వాన్ని నిరూపించుకోవడానికి రేవంత్‌రెడ్డి ఎంతైనా పాకులాడవచ్చు. కానీ తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నది కుటుంబ పాలన కాదు.. ప్రజా సంక్షేమం. వంశపారపర్య పెత్తనం కాదు.. దేశ ప్రయోజనాలు" అని రాంచందర్‌రావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కాగా, గాంధీ పరివార్ వర్సెస్ సంఘ్ పరివార్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్య హాస్యాస్పదమని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ పేర్కొన్నారు.

ఇళ్లకే బీఎల్వోలు

'సర్' విచారణ కోసం ఓటర్ల వద్దకే అధికారులు

నోటీసులొచ్చిన ఓటర్లు ఈఆర్వో ఎదుట

హాజరుకావాల్సిన అవసరం లేదు

ఆన్‌లైన్‌లోనే విచారణ.. పత్రాల అప్‌లోడ్

అత్యవసరమైతేనే వ్యక్తిగతంగా హాజరు

పేదలు, కార్మికుల కోసం హెల్ప్ డెస్క్‌లు

సర్ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే..

ఢిల్లీలో భేటీ అనంతరం ఈసీ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:
'సర్' ప్రక్రియపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో.. ఎన్నికల సంఘం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాత 'సర్'తో మ్యాపింగ్ కాకపోవడం, వయసు, బంధుత్వాల్లో తేడాలు వంటి తార్కిక వ్యత్యాసాలతో నోటీసులు అందుకున్న ఓటర్లు.. ఇకపై ఈఆర్వో (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) ఎదుట నేరుగా విచారణకు హాజరుకావాల్సిన అవసరం లేదు. బూత్ స్థాయి అధికారులే (బీఎల్వో) ఓటర్ల ఇళ్లకు వచ్చి అవసరమైన పత్రాలు సేకరిస్తారు. ఈఆర్వోలు సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్‌లోనే విచారణ నిర్వహిస్తారు. అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ఓటర్లను వ్యక్తిగతంగా విచారణకు పిలుస్తారు. ఇక ఈసీఐనెట్ వ్యవస్థపై పలు



సందేహాలు వ్యక్తమైన నేపథ్యంలో.. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో పలువురు అధికారులు, ఐఐటీ లేదా ట్రిపుల్ ఐటీ స్వతంత్ర నిపుణుడు సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేసి, పరిశీలన జరిపించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. అంతేకాకుండా 'సర్' ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదం పొందినవేనని మరోసారి పేర్కొంది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషిలతో కూడి పూర్తి ఎన్నికల సంఘం భేటీ అయి పలు అంశాలపై చర్చించింది.

జనసేన తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడల



హైదరాబాద్, సెప్టెంబరు 26
జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు నియమితులయ్యారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇన్‌చార్జి శంకర్‌గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలకు ధన్యవాదాలు చెప్పారు. ఈ బాధ్యతను పదవిగా కాకుండా ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానన్నారు.

100 శాతం ఇథనాల్‌తో నడిచే కారు!

అక్టోబరులోనే మార్కెట్‌లో అందుబాటులోకి: గడ్కరీ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:
పూర్తిగా ఇథనాల్‌తో నడిచే కారును వచ్చే నెలలో ఆవిష్కరించనున్నట్లు కేంద్ర రవాణా మంత్రి గడ్కరీ చెప్పారు. పెట్రోల్ లీటరు రూ.25 ఉంటే ఎంత నిర్వహణ వ్యయమవుతుందో.. అంతే ఖర్చుతో ఈ కారు నడుస్తుందని చెప్పారు. అక్టోబరులో టయోటా కంపెనీకి చెందిన 'ఇన్నోవా ఫ్లెక్స్-ఫ్యూయల్' (100 శాతం ఇథనాల్‌తో నడిచే) కారు ఆవిష్కరణ కార్యక్రమానికి తాను హాజరుకానున్నట్లు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ వెల్లడించారు. ఈ కారుకు చుక్క పెట్రోలు కూడా అవసరం లేదన్నారు. పైగా ఇది నడుస్తున్నప్పుడు ఏకంగా 60 శాతం విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 19 దేశాల్లో ఇథనాల్ వినియోగిస్తున్నారని, మన దేశంలోనూ ఈ20 పెట్రోలుతో నడిచే వాహనాలకు సంబంధించి ఇప్పటిదాకా ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని ఆయన స్పష్టం చేశారు.

ఐ అండ్ పీఆర్‌కు జాతీయ గుర్తింపు

డిజిటల్ కార్పొరేషన్‌కు గోల్డ్ స్కోచ్ అవార్డు

అమరావతి, సెప్టెంబరు 26
రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినందుకు స్కోచ్ సిల్వర్ అవార్డు దక్కింది. అదేవిధంగా ఐ అండ్ పీఆర్ ఆధ్వర్యంలోని ఏపీడిజిటల్ కార్పొరేషన్‌కు గోల్డ్ స్కోచ్ అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో శనివారం నాడు ఐ అండ్ పీఆర్ కమిషనర్ తరపున జాయింట్ డైరెక్టర్ సూర్యచంద్రరావు అవార్డు అందుకున్నారు. మీడియా ప్రతినిధులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని రూపొందించి అర్హులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో దేశంలోనే ఏపీ పారదర్శకత ప్రదర్శించింది. ఇది తమ శాఖలో సిబ్బంది సమిష్టి కృషికి దక్కిన గౌరవమని డైరెక్టర్ విశ్వనాథన్ చెప్పారు. డిజిటల్ కార్పొరేషన్ గోల్డ్ అవార్డును సంస్థ ఈడీ రాణి సుస్మిత స్వీకరించారు.

ప్రశాంతంగా నిమజ్జనం


సహకరించినవారందరికీ ధన్యవాదాలు

కలర్ పేపర్ షాట్స్‌తో రోడ్లన్నీ కలుషితం

వచ్చే ఏడాది శోభాయాత్రలో నిషేధిస్తాం

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్

హైదరాబాద్ మహానగరంలో గణేశ్ విగ్రహాల నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగియటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎక్కడా పెద్దగా సమస్యలు తెలెత్తకుండా పక్కా ప్రణాళికతో ఈ మహా క్రతువును పూర్తిచేసినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. శనివారం సచివాలయం సమీపంలో ఉన్నతాధికారులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దాదాపు 48 గంటలపాటు వైభవంగా సాగిన వినాయక నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసిందని ప్రకటించారు. ఇందుకోసం మూడు నెలల ముందు నుంచే కసరత్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఏడాది ఖైరతాబాద్ మహా గణపతిని సుమారు 30 లక్షల మంది, బాలాపూర్ గణనాథుడిని 15 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు వెల్లడించారు. మహా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగియటానికి సహకరించిన పోలీసులు, పారిశుద్ధ్య సిబ్బంది, జీహెచ్ఎంసీ, హైడ్రా, ఆర్అండ్ బీ, టీజీఎస్పీడీసీఎల్, వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు, సిబ్బందికి, ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు హోంగార్డు నుంచి ఐపీఎ?సల వరకు అందరూ రాత్రి పగలూ తేడాలేకుండా రోడ్లపైనే ఉన్నారని చెప్పారు. గణేశ్ శోభాయాత్రలు, ఊరేగింపుల్లో కలర్ పేపర్ షాట్స్ వాడటం వల్ల రోడ్లపై విపరీతంగా వ్యర్థాలు పేరుకుపోయాయని, వీటి వినియోగాన్ని




వచ్చే ఏడాది నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు. మీడియా సమావేశం అనంతరం సిబ్బందిలో ఉత్సాహం నింపేందుకు సజ్జనార్ వారితో కలిసి తీన్మార్ డ్యాన్స్ చేశారు. డీసీపీలు వైభవ్ గైక్వాడ్, శిల్పవల్లి, రక్షితామూర్తి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులంతా కలిసి డ్యాన్స్ చేశారు. పలువురు సిబ్బంది సజ్జనార్‌ను ఎత్తుకొని డ్యాన్స్ చేశారు. కాగా, గణేశ్ నిమజ్జనం కారణంగా నగరంలోని జలాశయాల్లో నీటి కాలుష్యంపై అధ్యయనం చేస్తున్నట్లు కాలుష్య నియంత్రణ మండలి ఒక ప్రకటనలో తెలిపింది. సంగారెడ్డి జిల్లా కంగ్టిలోని గణేశుడిలడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో భీంరా గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు మోహిన్ రూ.4.45 లక్షలకు దక్కించుకున్నాడు. వినాయక నిమజ్జనంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు. హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ వద్ద శనివారం తెల్లవారుజామున వినాయకుడిని తరలిస్తున్న లారీకింద పడి కర్ణాటకకు చెందిన దీపక్ (35) మరణించాడు. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన పార రమేష్ (38), నవీన్ (26) శుక్రవారం రాత్రి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దచెరువులో వినాయకుడిని నిమజ్జనం చేసిన అనంతరం వీరు స్నానం చేసేందుకు నీటిలోకి దిగారు. వారికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మరణించారు.

గణేష్ నిమజ్జనం సేవల్లో హైడ్రా

గణేష్ నిమజ్జనాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

పహారాలో 234 మంది హైడ్రా స్విమ్మర్లు -వీరికి తోడు 51 డీఆర్ఎఫ్ బృందాలు




బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 26:

నిమజ్జన ఘాట్ వద్ద ఖైరతాబాద్ మహాగణపతికి ప్రత్యేక పూజలు చేసిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్. నిమజ్జనానికి ముందు జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హైడ్రా కమిషనర్. హైడ్రా కమిషనర్ తో పాటు అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య,=ఖీూ జయప్రకాష్, ాఖీూ చంద్రశేఖర్ బాబు కూడా ప్రత్యేక నిమజ్జన పూజల్లో పాల్గొన్నారు.చీ= మార్గంలోని న్ణ=ూూ కంట్రోల్ రూమ్ వేదిక నుంచి నిమజ్జనాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్.హైడ్రా బోట్స్ పహారాను పరిశీలించిన హైడ్రా కమిషనర్.భక్తిశ్రద్ధలతో పూజలనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమంలో నగర ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని తెలిపారు. ఇప్పటికే కొన్ని విగ్రహాలు నిమజ్జనం పూర్తి చేయగా.. శుక్రవారం ప్రధాన నిమజ్జన ఘట్టం ప్రారంభం అయింది అని అన్నారు.ఇంకా ఈరోజు అంటే శనివారం కూడా నిమజ్జనం కొనసాగుతుంది అని తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా హైడ్రా ఏర్పాట్లు చేసింది. కూకట్ పల్లి ఐడీఎల్ చెరువు అభివృద్ధి పనులు పూర్తవ్వనప్పటికీ.. గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా.. ఏకంగా 25 అడుగుల మేర చెరువును తవ్వి నిమజ్జనాలు సాఫీగా సాగేలా ఏర్పాట్లు చేసింది హైడ్రా అని తెలిపారు. ఈ ఏర్పాట్లు ఇలా ఉండగా.. హుస్సేన్‌సాగర్‌తో పాటు నిమజ్జనం పెద్ద సంఖ్యలో జరిగే చెరువులలో హైడ్రా స్విమ్మర్లను రంగంలోకి దించింది. హుస్సేన్‌సాగర్లో మూడు షిఫ్టులలో చెరి 50 మంది చొప్పున మొత్తం 150 మంది స్విమ్మర్లను అందుబాటులోకి తెచ్చింది అని అన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరో 84 మంది స్విమ్మర్లను విధుల్లో ఉంచింది. వీరికి అదనంగా 51 డీఆర్ ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి.కూకట్పల్లి ×ణూ చెరువులో గణేష్ నిమజ్జనాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. మూసాపేట గణపతి ఉత్సవ కమిటీ అభ్యర్థన మేరకు నిమజ్జనానికి ముందు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మిగతా శాఖలతో కలిసి హైడ్రా చర్యలు తీసుకుంటోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.నిమజ్జనం పూర్తయ్యేవరకు అన్ని శాఖలతో హైడ్రా అధికారులు, సిబ్బంది సమన్వయంగా పని చేయాలని సూచించిన హైడ్రా కమిషనర్.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ TPF -ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు నియంత్రణ అవసరం

విద్యకు బడ్జెట్‌లో 18 శాతం కేటాయించాలి



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 26:

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలని, విద్యారంగానికి రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో 18 శాతం నిధులు కేటాయించాలని వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఫ్రాఫీ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం తదితర అంశాలపై నల్లగొండ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సభాధ్యక్షత వహించారు. సమావేశంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజుల భారం, విద్యకు ప్రభుత్వ బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ యంపల్ల పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, మార్పు గురించి మాట్లాడే ముందు మార్పును మన నుంచే ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఊరు ఊటుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం కేవలం 15 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని, అందులో తన ఇద్దరు కుమారులు కూడా ఉన్నారని తెలిపారు.తాను తన పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్థోమత ఉన్నప్పటికీ, తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మూతపడే పరిస్థితిని గుర్తించి, ప్రభుత్వ విద్యను కాపాడాలనే ఉద్దేశంతో తన ఇద్దరు కుమారులను ఊటుకూరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు చెప్పారు.“ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ఒకవైపు మాట్లాడి.. మన పిల్లలను మాత్రం ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తే మన మాటలకు, చేతలకు విలువ ఉండదు. మార్పు మన నుంచే ప్రారంభం కావాలి. మనం ఆచరించినప్పుడే సమాజం మన మాటలను విశ్వసిస్తుంది” అని పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి తెరిపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. 2245 పాఠశాలలు మూతపడిన అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి, వాటి పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమస్యలను గుర్తించేలా తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కార్యాచరణ చేపట్టాలని సూచించారు.ప్రతి పల్లెలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని అధ్యయనం చేసి, అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకం, నాణ్యమైన విద్య తదితర అంశాలపై ప్రజలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.“ప్రభుత్వ బడి బతకాలి -- ప్రతి పేద బిడ్డ భవిష్యత్తు వెలగాలి. ప్రైవేట్ ఫీజుల భారం తగ్గాలి -- ప్రభుత్వ విద్య బలోపేతం కావాలి. మూసివేసిన బడులు తెరవాలి -- ప్రతి పల్లెలో విద్య వెలగాలి” అని ఆయన అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రొఫెసర్ పద్మజా షా, టీపీఎఫ్ ఫౌండర్ ఆకునూరి మురళి, మాజీ ఐఏఎస్, ఎం.వి. రెడ్డి, మాజీ ఐఏఎస్, ఎం. చంపాలాల్, మాజీ ఐఏఎస్, సృజనా యాదవ్, ముప్పూరి కుమారన్న, నిఖిల్ విజయకృష్ణ, పాలకూరి అశోక్ కుమార్, తెలంగాణ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ యంపల్ల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల నివాళులు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 26 న్యూస్ : భారత మాజీ ప్రధాని, దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ 94వ జయంతి సందర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో, అభివృద్ధి పథంలో భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గాల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్‌లు కర్రల రాములు ముదిరాజ్, దోమ శ్రీనివాసరెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే భిక్షపతి, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యాల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్, రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ మహేశ్వరం మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ ఏపూరి నరసింహ, మహేశ్వరం



పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, మహేశ్వరం గ్రామ 2వ వార్డు ఇన్‌చార్జ్ గదగూటి మహేందర్ ముదిరాజ్, 14వ వార్డు ఇన్‌చార్జ్ పుట్లగారి చందు, నాయకులు హనుమంత్ రెడ్డి, పినమొని శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

జిల్లాలగూడలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం




బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 26 న్యూస్ : మహేశ్వరం నియోజకవర్గం జిల్లాలగూడ డివిజన్‌లోని చందన చెరువు కట్టపై వీరవనిత చాకలి ఐలమ్మ గారి 131వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, ఖాఖీ×ణజ చైర్మన్ గారు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రజక సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఐతరాజు భాస్కర్, రాజేందర్, అంజయ్య, యాదయ్య, నరేష్, ఆనంద్ కుమార్, దశరథ, చంద్రయ్య, బాలరాజు, అశోక్, రాజు, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్, ప్రశాంతి డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సెక్రెటరీ శేఖర్ రెడ్డి, పరుశురాం, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కోటేష్, ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.అలాగే పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వీరవనిత చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు, అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కొనియాడారు.నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం గడీల పాలనపై తిరుగుబాటు చేసి తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. తన హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరిలో చైతన్యాన్ని నింపుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితరావాలనిపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్లు, రజక సంఘం సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,



వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,రజక సంఘం ప్రతినిధులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 26

సైదాపూర్ మండల కేంద్రంలోని లస్మన్నపల్లి గ్రామపం చాయతీలో శనివారం సర్పంచ్ మ్యాకల స్వప్న--సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అణచివేత, దోపిడీ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయ కమన్నారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతికి కృషి



చేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ అందె రాకేష్, కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు తలారి యాదగిరి, తలారి రాము, మ్యాదరి స్వరూప, మొలుగూరి భారతి, పెసరి లత, వీవో అధ్యక్షురాలు పెసరి కీర్తన, అంగన్‌వాడీ టీచర్ స్వరాజ్యం, ఆశా కార్యకర్త ఎర్రల నిర్మల, మార్కెట్ డైరెక్టర్ బైరి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 3వ జాతీయ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌అధిపతుల సదస్సులో ఉత్తమ అవార్డు అందుకున్న, ఈగల్ తెలంగాణ డీజీపీ శ్రీ సి.వీ. ఆనంద్, ఐపీఎస్, సన్మానించారు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 26:

అరెస్టులు, ఆస్తుల స్వాధీనం, అంతర్జాతీయ దర్యాప్తులు, డార్క్ వెబ్ విశ్లేషణ, భారీ మొత్తంలో మాదకద్రవ్యాల స్వాధీనం వంటి ఆరు కీలక ప్రమాణాల్లో ఈగల్ బృందం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని తెలంగాణ డీజీపీ సి.వీ. ఆనంద్, ఐపీఎస్ పేర్కొన్నారు.మాదకద్రవ్యాల కేసుల్లో ఈగల్ బృందం ఒక్కో కేసుకు సగటున 3.7 అరెస్టులు సాధించిందని, ఇది జాతీయ సగటు 1.3తో పోలిస్తే దాదాపు మూడు రెట్లు ఎక్కువని ఆయన వెల్లడించారు. అలాగే 500 కిలోలకు పైగా మాదకద్రవ్యాలకు సంబంధించిన 15కు పైగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇదే స్ఫూర్తితో పనితీరును కొనసాగిస్తూ, మిగిలిన విభాగాల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని డీజీపీ బృందాన్ని ప్రోత్సహించారు. అక్రమంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల తయారీ కేంద్రాలు, డార్క్ వెబ్ ఆధారిత డ్రగ్ డీల్స్‌పై నిఘాను మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు.మాదకద్రవ్యాలపై పోరాటాన్ని మరింత బలోపేతం చేసేందుకు మానవ వనరులు, సాంకేతిక పరిజ్ఞానం పరంగా ఈగల్ బృందానికి పూర్తి సహకారం అందిస్తామని సి.వీ. ఆనంద్, ఐపీఎస్, హామీ ఇచ్చారు.

ఐలమ్మ, మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం: గుడ్ల శ్రీనివాస్ మహారాజ్



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , సెప్టెంబర్ 26 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని +ఎవీజ బడంగ్‌పేట్ 62వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు బంగారు అశోక్ ఆధ్వర్యంలో కీ.శే. చాకలి ఐలమ్మ మరియు భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అదేవిధంగా మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రధానిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఐలమ్మ, మన్మోహన్ సింగ్ చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బంగారు ఐలయ్య, పుట్టగాళ్ల జగన్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, మర్రి శేషాంక్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, మర్రి తిరుపతి రెడ్డి, కుమార్, చిన్నారెడ్డి, ఆనంద్ రెడ్డి, విజయ్ కుమార్, రవి కుమార్ కూర్మ, వెంకటేష్ గౌడ్, బంగరు శంకర్, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ సోహెల్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ హాజీ బాబా




బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 26 న్యూస్

మహేశ్వరం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సయ్యద్ సోహెల్ అలీ 27వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా కేక్ కట్ చేసి సయ్యద్ సోహెల్ అలీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెయింటింగ్ ఆర్టిస్ట్ షేక్ అబ్దుల్లా, మిస్టర్ ఫ్యాషన్ మెన్స్ వేర్ ప్రొప్రైటర్ మొహమ్మద్ సల్మాన్ ఖాన్, షేక్ అబ్దుల్ రెహమాన్, సయ్యద్ నేమత్ అలీ, మొహమ్మద్ అబ్దుల్ మోహిత్, అబ్దుల్లా మకరం తదితరులు పాల్గొని సయ్యద్ సోహెల్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ జయంతి వేడుకల కోకోనున్నారుగా కోట కిషోర్ నియామకం


మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 26):



ఆచార్య కొండా లక్ష్మణ్ బాబు గారి 111వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 27న హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న సందర్భంగా వేడుకలకు సంబంధించిన కమిటీలు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ ను జయంతి వేడుకల కో- కన్వీనర్ గా నియమించింది. ఈ సందర్భంగా కోట కిషోర్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమ నిర్మాత బడుగు బలహీన వర్గాల నాయకుడు కీర్తిశేషులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాబు గారికి భారతరత్న అత్యున్నత పురస్కారం ఇవ్వాలని కోరారు. బాబు జయంతి వేడుకల్లో కో-కన్వీనర్ గా అవకాసం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బాపూ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ గుండు శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.

పండుగల సాయన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 26):



అచ్చంపేట పట్టణ అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన మహా వీరుడు పండుగల సాయన్న విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయి ంచాలని ముది రాజ్ మహాసభ తాలూకా అధ్యక్షులు అజ్జమోని నరసింహ ముదిరాజ్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ మరియు మున్సిపల్ కమిషనర్ను కలసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.అందించిన వారిలో ముక్తాల రేణయ్య, ఆర్. వెంకటయ్య, శ్రీశైలం, విష్ణు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు న్యాయం చేయాలి

ఎస్టీ కమిషన్‌కు వినతిపత్రం



జనగామ జిల్లా మీడియా టుడే
సెప్టెంబర్ 26:

జనగామ జిల్లా కొడకండ్ల మండలం గిర్నితండా లో గిరిజన రైతుల భూములకు సంబంధించిన సమస్యలపై ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌ను శని వారం రోజు కలిసి వినతిపత్రం అందజేశారు.గిర్నితండా గ్రామంలోని ఎస్టీ రైతుల భూములకు సంబంధించిన పట్టా పాస్‌బుక్లు, రెవెన్యూ రికార్డులు, మ్యూటేషన్ ఎంట్రీలు జనగామ కలెక్టర్ రద్దు చేసిన అంశాన్ని వినతిపత్రంలో వివరించారు. రైతుల భూములు, వ్యవసాయ ఆధారిత జీవనోపాధి మరియు హక్కులకు రక్షణ కల్పించాలని కమిషన్‌ను కోరారు.ఈ విషయంపై సమగ్రంగా విచారణ జరిపి, బాధిత గిరిజన రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఎస్టీ కమిషన్‌ను విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యను పరిశీలించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.అభిమాన్ గాంధీ నాయక్,రాజ్ కుమార్ ,రాజన్న నాయక్,రాజు,నీమా,బాలు నాయక్ ఉన్నారు.

యంనంపేట్ ఫ్లైఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

ఆర్టీసీ బస్సు ఢీకొని బీటెక్ విద్యార్థి దుర్మరణం

యువతికి తీవ్ర గాయాలు

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఘట్కేసర్ సెప్టెంబర్ 26



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యంనంపేట ఫ్లైఓవర్‌పై శనివారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువతి తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా తిప్పారెడ్డిపల్లికి చెందిన బద్దుల కిషోర్ (19) అనే విద్యార్థి ప్రస్తుతం బీ.ఎన్.రెడ్డి నగర్‌లో నివాసముంటూ ఇబ్రహీంపట్నంలోని సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. శనివారం ఉదయం తన బంధువైన విజయ అనే యువతిని యంనంపేటలోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష రాయించేందుకు ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా, ఫ్లైఓవర్‌పై ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిషోర్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన విజయను వెంటనే మేడిపల్లిలోని శ్రీకర ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గరికపాడు కేవీకేను సందర్శించిన తేజ విద్యార్థులు

కోదాడ, సెప్టెంబర్ 26 (మీడియా టుడే)–:

గరికపాడు (జగ్గయ్యపేట) స్థానిక డాక్టర్ కె.ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)ను శనివారం తేజ విద్యాలయ కోదాడ విద్యార్థులు సందర్శించారు. ఈ పర్యటనలో కేవీకే శాస్త్రవేత్తలు విద్యార్థులకు కేంద్రంలో జరుగుతున్న వివిధ పరిశోధనలు, పంటల ఉత్పత్తి విధానాలు మరియు సస్యరక్షణ చర్యల గురించి సమగ్రంగా వివరించారు. అలాగే వివిధ రకాల మొక్కల ప్రవర్ధన పద్ధతులు, సుస్థిర వ్యర్థాల నిర్వహణ వంటి ఆధునిక సాంకేతికతలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు కేవీకేలోని వివిధ ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం ప్రాముఖ్యత గురించి కూడా శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. పర్యటనలో పాఠశాల ఉపాధ్యాయులు జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వసీమా , ఉస్మాన్ పాషా, కేవీకే శాస్త్రవేత్తలు జస్వంత్ రెడ్డి, వెంకట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.00

ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుంది

శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు


భూపాలపల్లి/ మీడియా టుడే సెప్టెంబర్ 26

భూపాలపల్లి గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టడంతో పాటు గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని సూచించారు.డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధులను కూడా స్థానిక అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉన్నందున ఆ ప్రాతిపదికన అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో నీరు, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కార్యాచరణ తయారు చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు జారీ చేసి కూలీలను పెంచాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతి, విఓ భవనాలు, పాఠశాలలకు ప్రహరీ నిర్మాణంతో పాటు అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. భూ గర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు, ఫామ్ పాండ్స్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

మనివేరా అకాడమీ ఆధ్వర్యంలో స్టడీ స్కిల్స్ ఏకాగ్రత, హ్యాండ్‌రైటింగ్‌పై అవగాహన

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 26):



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పాఠశాల విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, రాత నైపు ణ్యాలను పెంపొందించేందుకు మనివేరా అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆక్టివ్ రికాల్ , స్పేసడ్ రిపీటీషన్ , ఫొజిట్టింగ్ కర్వ్ , ఎర్రర్ చెకింగ్ వంటి ముఖ్యమైన స్టడీ స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదివిన విషయాలను సులభంగా గుర్తుంచుకోవడం, సరైన సమయంలో పునశ్చరణ చేయడం, చేసిన తప్పులను గుర్తించి సరిదిద్దుకోవడం వంటి అంశాలను వివరించారు.అదేవిధంగా శ్రీ చక్రం ద్వారా ఏకాగ్రత సాధనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏకాగ్రతను పెంపొందించుకోవడం, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం వంటి అంశాలపై సూచనలు అందించారు.పబ్లిక్ పరీక్షల్లో మంచి హ్యాండ్‌రైటింగ్ ప్రాధాన్యత, అక్షరాల స్పష్టత, రాతలో సమతుల్యత, పరీక్షల్లో జవాబులను చక్కగా ప్రజెంట్ చేయడం వంటి అంశాలపై కూడా విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్టడీ స్కిల్స్ షీట్ , శ్రీచక్ర షీట్ , సపోర్టింగ్ షీట్ మరియు ప్లయిర్ ఫైటర్ 0.7 ట్రీఆంగల్ పెన్ వంటి అవసరమైన మెటీరియల్స్ అందించారు.

కోదాడలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు



కోదాడ, సెప్టెంబర్ 26 (మీడియా టుడే)–:

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి టీపీసీసీ ప్రతినిధి లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, పారసీతయ్య, పిల్లుట్ల శ్రీను తదితర ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నాటి హైదరాబాద్ సంస్థానంలో కొనసాగిన నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట పటిమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో సాగిన ప్రజా ఉద్యమంలో ఐలమ్మ కీలకంగా పాల్గొన్నారని తెలిపారు. పాలకుర్తిలో విస్నూర్ రామచంద్రారెడ్డి వర్గం నుంచి ఎదురైన దౌర్జన్యాలకు, అణచివేతకు ఆమె ఏమాత్రం భయపడకుండా ఎదురొడ్డి నిలిచారని గుర్తుచేశారు. తన ప్రాణాలను, ఆస్తులను సైతం లెక్కచేయకుండా ప్రజల హక్కుల కోసం పోరాడారని అన్నారు.ఐలమ్మ తన ఇంటినే సంఘం కార్యకలాపాలకు వేదికగా మార్చి ఉద్యమానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. నిజాం పాలకుల నుంచి నిర్బంధం, చిత్రహింసలు ఎదురైనా ఆమె తన పోరాట పంథాను వీడలేదని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన తెగువ, పట్టుదల, ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.అందుకే నేటి ప్రభుత్వం ఆమె పోరాటానికి గుర్తింపుగా మహిళా విశ్వవిద్యాలయానికి.. ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయం గా నామ కరణం చేసింది. ఆమే పోరాటానికి గుర్తింపుగా వరంగల్ ఎకరం లో ఐలమ్మ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయలని, ఆమె చిత్రపటాన్ని అసెంబ్లీలో ఏర్పాట చేయలని డిమండ్ చేస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సట్టు ఎల్లయ్య, పిల్లుట్ల కృష్ణయ్య, పొనుగోడు కోటయ్య,డి ఎన్ స్వామి, గండారపు వీరయ్య, ఉల్లెందుల లింగయ్య, సతీష్, రమణ, తంగేళ్ల సురేష్, సట్టు శ్రీను, భూమా శ్రీను, గోపాలకృష్ణ, శివ, ప్రసాద్, వీరయ్య, ఆత్మూరి భాస్కర్, పెద్దారపు నాగేశ్వరావు, మొదలగున్నవారు పాల్గన్నారు .

అమ్మకు అక్షరమాల.. ములుగు జిల్లాలో 3,597 మందికి అక్షరాస్యత పరీక్ష

171 గ్రామ పంచాయతీలు, 20 పట్టణ వార్డుల్లో పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా సెప్టెంబర్26(మీడియా టుడే)

ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 'అమ్మకు అక్షరమాల' ద్వారా ములుగు జిల్లాలోని 171 గ్రామ పంచాయతీలు, 20 పట్టణ వార్డుల పరిధిలో గుర్తించిన 3,597 మందికి ఆదివారం మూల అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన మదింపు పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో జాతీయ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉల్లాస్ విద్యా కేంద్రాల్లో 100 రోజులపాటు చదవడం, రాయడం, ప్రాథమిక లెక్కలపై శిక్షణ పొందిన అభ్యర్థులు 150 మార్కులకు పరీక్ష రాయనున్నట్లు వివరించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జాతీయ సార్వత్రిక విద్యాపీఠం నుంచి అక్షరాస్యత ధ్రువపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అభ్యర్థుల కోసం స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో, ములుగు పట్టణ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు అభ్యర్థుల సౌకర్యాన్ని బట్టి రెండు గంటలపాటు పరీక్ష రాసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.మండలాల వారీగా ఏటూరునాగారంలో 435 మంది, గోవిందరావుపేటలో 223 మంది, కన్నాయిగూడెంలో 220 మంది, మంగపేటలో 421 మంది, ములుగు మండలంలో 115 మంది, ములుగు పట్టణ పరిధిలో 120 మంది, తాడ్వాయిలో 23 మంది, వెంకటాపూర్‌లో 325 మంది, వెంకటాపురంలో 719 మంది, వాజేడులో 996 మంది చొప్పున మొత్తం 3,597 మంది పరీక్ష రాయనున్నట్లు వివరించారు. అక్షరజ్ఞానం వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు రోజువారీ జీవితంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. చదవడం, రాయడం, ప్రాథమిక లెక్కలు నేర్చుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలు, బ్యాంకు లావాదేవీలు, ఆరోగ్య సూచనలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని నిరక్షరాస్యులు సద్వినియోగం చేసుకొని పరీక్షకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించి అక్షరాస్యులుగా సమాజంలో గౌరవం, గుర్తింపు పొందాలని



ఆకాంక్షించారు. అభ్యర్థుల కుటుంబ సభ్యులు వారిని ప్రోత్సహించి పరీక్ష కేంద్రాలకు పంపించాలని కోరారు.పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, కూర్చునే సదుపాయం వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గుర్తించిన అభ్యర్థులందరూ పరీక్షకు హాజరయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా శాఖల సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.

గ్రామ అవసరాలకు అనుగుణంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించాలి

గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించాలి. -పనుల ఎంపికలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.



ములుగు జిల్లా సెప్టెంబర్26(మీడియా టుడే)


గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా స్థానిక అవసరాలకు అనుగుణంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు సంబంధిత అధికారులకు సూచించారు.శనివారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులకు వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక రూపకల్పనపై రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మొదటి విడతలో ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలు, రెండవ విడతలో మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. శిక్షణ పొందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు సెప్టెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామ అవసరాలను గుర్తించి, లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా పనులను ఎంపిక చేసి షెల్ఫ్ ఆఫ్ వర్క్స్‌ను రూపొందించాలన్నారు. పనుల ఎంపికలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సిద్ధం చేసిన ప్రణాళికపై అక్టోబర్ 2న గ్రామ పంచాయతీ సమావేశంలో తీర్మానం చేసి, ఆమోదం కోసం జిల్లా కలెక్టర్‌కు పంపించాలని తెలిపారు.వీబీ--జీ రామ్‌జీ పరిధిలో గుర్తించిన 375 పనుల్లో గ్రామానికి అవసరమైన వాటిని ఎంపిక చేసుకోవచ్చని వివరించారు. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. అక్టోబర్ 2 నుంచి 2027 జూన్ 30 వరకు చేపట్టాల్సిన పనులన్నింటినీ ముందుగానే ప్రణాళికలో పొందుపరచాలని తెలిపారు.వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక రూపకల్పనపై ఇప్పటికే జిల్లా స్థాయి అధికారులు, కన్వర్జెన్స్ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, వీబీ--జీ రామ్‌జీ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రణాళికలను సమర్థంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులో సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో రవీందర్, డీపీఓ వెంకయ్య, ఏపీడీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిది స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేత

గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం

మానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకానికి సంబంధించిన 11 చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి (జపీ=ళీ) కింద 15 చెక్కులు, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందడం వల్ల వివాహ సమయంలో తల్లిదండ్రులకు కొంత ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా అనారోగ్యం, ప్రమాదాలు, వైద్య చికిత్స వంటి అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సరుకులు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా అందుతాయని డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారుప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని, పథకాల కోసం దళారులను ఆశ్రయించకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న



లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ వినోద్ పాటిల్ గారు దానికి సంబంధించిన సర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాయికల్ గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ 131 జయంతి ఉత్సవాలు ఏసీపి మాధవి సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి

మీడియట్ టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 26

సైదాపూర్ మండల కేంద్రంలోని రాయికల్ గ్రామంలో చాకలి ఐలమ్మ 131 జయంతి సందర్భగా రాయికల్ గ్రామపంచాయతీ కార్యాలయం వార్డ రాయికల్ సర్పంచ్ చాడ అఖిల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా హుజురాబాద్ ఏసీపీ మాధవి మేడం, సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి స్వాతి మేడం, ఉప సర్పంచ్ కొలకాని మమత, వార్డ్ సభ్యులు చేరాల రాజు, కుక్కల సాంబరాజు గుంపుల రాజు రజక సంఘం అధ్యక్షులు ఊళ్లేంగుల పాపయ్య, పైడకుల రాజయ్య రజకాసంఘం సభ్యులు, మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం నీ ఉదేశించి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు ఆమె జీవితం చరిత్రని భావితరాలకు తెలియజేయాలి అని తెల్పినరుచాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి మరియు సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి. దొరల గడీలను, రజాకార్ల దురాగతాలను ధీటుగా ఎదుర్కొని, తెలంగాణ చరిత్రలో "తొలి భూపోరాట వీరురాలిగా" ఆమె నిలిచారు.ఆమె పూర్తి జీవిత చరిత్ర మరియు పోరాటశీ,జననం మరియుబాల్యంపుట్టుక,ఐలమ్మ 1895 సెప్టెంబరు 26న వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలు దంపతులకు నాల్గవ సంతానంగా జన్మించారు.నేపథ్యం,బహుజన రజక (చాకలి) కులానికి చెందిన ఆమె కుటుంబం తీవ్ర పేదరికాన్ని, సామాజిక అణచివేతను అనుభవించింది.వివాహం,11 ఏండ్ల వయసులోనే పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఆమెకు బాల్య వివాహం జరిగింది.వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె కలిగారు.ఈ దంపతులకు కుమారులు (సోమయ్య, లచ్చయ్య, ముత్తిలింగయ్య, లక్ష్మీ నర్సయ్య, ఉప్పలయ్య), ఒక కుమార్తె (సోమ నర్సమ్మ) ఉన్నారు.విప్లవానికి నాంది (భూపోరాటం) కుటుంబ జీవనోపాధి కోసం పాలకుర్తిలో మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు చెందిన 4 ఎకరాల భూమిని ఐలమ్మ కౌలుకు తీసుకుని సాగు చేయడం ప్రారంభించారు.దొరల కుట్రఒక వెనుకబడిన కులానికి చెందిన మహిళ సొంతంగా వ్యవసాయం చేయడం నచ్చని పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావు, విస్నూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి (విస్నూరు దొర)లు ఆమె భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని చూశారు.దిక్కరణదొర పంపిన గూండాలు ఆమె పంటను బలవంతంగా కొల్లగొట్టడానికి ప్రయత్నించినప్పుడు, ఐలమ్మ సింహంలా ఎదురుతిరిగారు. "నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు" అని సవాల్ విసిరారు.సాయుధ పోరాటంలోపాత్రకమ్యూనిస్టుల మద్దతు,ఈ క్రమంలో ఆమె ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీ (జ్రూ×) లలో చేరి, ఎర్రజెండాను చేతబూనారు. పంటరక్షణ,ఆంధ్రమహాసభ మరియు 'గుత్పల సంఘం' (కర్రల దళం) కార్యకర్తల సహాయంతో దొర పంపిన రౌడీలను తరిమికొట్టి, తన పంటను సురక్షితంగా ఇల్లాలుచేర్చుకున్నారు.ప్రతీకారం,దొరలు తప్పుడు కేసులు పెట్టి ఆమె భర్త, కుమారులను అరెస్టు చేయించారు. ఆమె కూతురిపై అరాచకాలకు పాల్పడి, ఇల్లు తగలబెట్టారు. అయినా లొంగని ఐలమ్మ, న్యాయస్థానంలో పోరాడి గెలవడమే కాకుండా, పట్వారీ ఇల్లు కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న తోట వేసి ప్రతీకారం తీర్చుకున్నారు.కార్యాలయంగా ఇల్లు,నిజాం సైన్యానికి, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడే విప్లవకారులకు ఆమె ఇల్లే ప్రధాన కేంద్రంగా (షెల్టర్ జోన్) మారింది.మరణం మరియు,వారసత్వంమరణం: నిజాం విముక్తి తర్వాత కూడా ప్రజా సేవలో నిలిచిన ఐలమ్మ, వృద్ధాప్య అనారోగ్య కారణాల వల్ల 1985 సెప్టెంబర్ 10న పాలకుర్తిలోకన్నుమూశారు .గౌరవం,విస్నూరు దొరపై ఆమె సాధించి విజయం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి (1946–51) పెద్ద స్ఫూర్తినిచ్చింది.ఆమె ధైర్యాన్ని గౌరవిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా సెప్టెంబర్ 26న ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోంది.ఇది కదా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప చరిత్ర ఐలమ్మ కత్తి పడితే ఎదురు వచ్చే వారికి గుండెల్లో రైళ్లు పరిగెడుతూ పారిపోయేవారు,

పొద్దుటూరు,ఏదుల్లగూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలి

ఆర్టీసీ అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరిని వీడాలి: సిపిఎం మండల పార్టీ డిమాండ్



మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 26

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పొద్దుటూరు, ఎదుల్లగూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరిని వీడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం రోజు మండల పరిధిలోని ఎదుళ్లగూడెం స్టేజి వద్ద సిపిఎం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఏదుళ్ళగూడెం గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఇప్పటికే అనేకమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు,స్థానిక ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే పరిస్థితులు లేవని ఈ రెండు గ్రామాలకు సంబంధించిన అనేకమంది ప్రయాణికులు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఇప్పటికైనా తమ నిర్లక్ష్య వైఖరిని విడనాడి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అనేక గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని గొప్పలు చెబుతూ పొద్దుటూరు, ఎదుల్లగూడెం గ్రామాలకు మాత్రం గత మూడు సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సు ఎందుకు వేయలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆ గ్రామ ప్రజల తీవ్రమైన సమస్యగా ఉన్న బస్సు సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎదుళ్ళగూడెం గ్రామ సర్పంచ్ కొంతం శ్రీనివాస్ గౌడ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, మాజీ ఎంపీటీసీ భూమి మాధవి బాలశంకర్, సిపిఎం శాఖ కార్యదర్శి పలుసం లింగం, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు పెద్ద బోయిన భీమరాజు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దండు వేణు, సిపిఎం నాయకులు బత్తుల నరసింహ, బత్తిని అంజమ్మ, బొడ్డు శంకర్, పెద్ద బోయిన శివశంకర్, విద్యార్థినీ విద్యార్థులు, రెండు గ్రామాల ప్రజలు నీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారులు

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 26

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకల సందర్భముగా పట్టణ కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఉద్యమకారులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తి ఉద్యమకారులకు స్ఫూర్తి అని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటరాలు చాకలి ఐలమ్మ పేరును చరిత్ర పూటలలో లిక్కించబడినదని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కోటి ఉమెన్స్ కాలేజ్ ని వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా పేరు మార్చడం వీరనారి చాకలి ఐలమ్మ పేరు చిరస్థాయిగా చరిత్ర పుటలలో నిలిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఈ సందర్భంగా వారు అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమకారులు స్ఫూర్తి పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ ఉద్యమకారుల ఫోరం జిల్లా గౌరవ సలహాదారులు బొడిగె సుదర్శన్ కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం ఉద్యమకారులు కొండూరు సత్తయ్య ఎదురుగట్ల పెద్ద యాదగిరి సందయ్య యాదగిరి



లక్ష్మయ్య తదిత ఉద్యమకారులు పాల్గొని తెలంగాణ సాయుధ పోరాట వివరాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చాకలి ఐలమ్మ రైతాంగ పోరాట మాతృమూర్తి

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి / మీడియా టుడే సెప్టెంబర్ 26

తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కలెక్టర్ కార్యాలయం ఐడీఓసీలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దోపిడీ, దొరల అణచివేత, బహుజన వర్గాలపై జరిగిన వివక్ష, మహిళలు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాకుండా ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాగిన మహోన్నత ఉద్యమమని పేర్కొన్నారు.తాము సాగు చేస్తున్న భూములపై హక్కులు సాధించాలనే సంకల్పంతో పేదలు, రైతులు, కూలీలు సంఘటితమై పోరాడిన చారిత్రక సందర్భంలో చాకలి ఐలమ్మ ముందుండి నాయకత్వం వహించి విజయం సాధించిందని ఎమ్మెల్యే తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో ఆమె పోషించిన పాత్ర తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆమె చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. సామాజిక న్యాయం, భూ హక్కులు, మహిళా సాధికారత కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికీ ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని చెప్పారు.చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రైతాంగ పోరాట స్ఫూర్తిని, మహిళా నాయకత్వ గొప్పతనాన్ని, అణగారిన వర్గాల హక్కుల సాధన గాథలను కొత్త తరాలకు పరిచయం చేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ, మహిళా సాధికారతనే విలువలను గుర్తు చేసే ప్రేరణాత్మక దినోత్సవంగా ఈ జయంతి నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, సంబంధిత శాఖ అధికారులు,భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు జరుగు ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు : కొలను శ్రీనివాస్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 26

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట లో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డా. చీమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరుపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల నుంచి తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉద్యమకారుల ఐక్యతను చాటాలని ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొలను శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను కళాకారులను అభిమానులను ఆహ్వానిస్తూ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరంను డా. చీమ శ్రీనివాసరావు గత 9వ సంవత్సరం క్రితం స్థాపించి తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లాఠీ దెబ్బలు రబ్బరు బుల్లెట్లకు బాష్పవాయువులకు ఎదురొడ్డి అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులను ఒకటిగా చేసి ఉద్యమకారులను ఒకతాటిపైకి తెరవడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్థాపించిన డా. చీమ శ్రీనివాసరావు కు అభినందనలు తెలుపుతూ రేపు యాదగిరి గుట్ట జరుగు 9వ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయవలసిందిగా ఉద్యమకారుల్ని కళాకారులను అభిమానులను కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అలుపెరుగని పోరాటం చేసి ఆర్థికంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్రలు పోషించి ఉద్యమాన్ని ఒక తాటి పైకి నడిపించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తలలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారుల కోరికలను నెరవేర్చడానికి గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ జాతిపిత అనే చెప్పుకునే కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమకారులను పట్టించుకోకుండా పది సంవత్సరాలు పాలన చేశాడు ఉద్యమకారుల ఉసిరి తగిలి తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో ఉద్యమం చేసి రాష్ట్ర ప్రజలని కవులని కళాకారులని ఉద్యమంలో వారు చేసిన అలుపెరుగని పోరాటంతో రాష్ట్రం సాధించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమకారులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ఉద్యమకారులను ఆదుకుంటామని అప్పటి టీపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పెన్షన్ 250 గజాల ప్లాటును తదితర హామీలను ఇచ్చి ఎన్నికలలో గెలుపొందిన నాటి నుండి ఉద్యమకారులకు వివరాలను సేకరిస్తూ కేకే కమిటీ వేసి ఉద్యమకారుల యొక్క ఏ ప్రాతిపదికన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఉద్దేశంతో కసరస్తు చేస్తూ వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఉద్యమంలో పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమకారులు కళాకారులు ఒకచోటికి తేవాలని ఉద్దేశంతో డాక్టర్ చీమ శ్రీనివాసరావు. ఈ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్థాపించి ఉద్యమకారులను ఒక తాటికి తెచ్చి ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్దేశంతో పనిచేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఉద్యమకారుల పురం స్థాపించి 9 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో తెలంగాణ ఉద్యమకారులను 9వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు కవులు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని 9వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొలను శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు అభిమానులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

వేములగట్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ జయంతి



గజ్వేల్ సెప్టెంబర్ 26 మీడియా టూ డే

గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో వేములగట్ గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. దొరల అరాచకాలు,భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రజకుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కర్రోళ్ల నర్సింలు,గౌరవ అధ్యక్షుడు ప్యాట బాబు,పుల్లయ్యగారి నారాయణ,మంగరి స్వామి, కర్రోళ్ల బిక్షపతి,ముత్తమ్మ, బాలయ్య,తిప్పరం కిష్టయ్య, కొండరి కృష్ణ,ప్యాట కాసిర్,కాడి సత్తయ్య, ప్యాట నడిపి బాబు, మంగరి శిరీష్,తీగుల్ల ఎల్లయ్య, పుల్లయ్యగారి బాలలక్ష్మి, తిప్పరం నర్సమ్మతో పాటు రజక సంఘం నాయకులు, గ్రామ పెద్దలు,భవాని,భార్గవి,నిఖిల్, బిట్టు, శ్రవణ్ తదితర స్థానిక యువకులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం

ఇద్దరు మృతి, పలువురికి గాయాలు



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి: కీసర సెప్టెంబర్ 26

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్డుపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కీసర నుండి షామీర్పేట్ వైపు కూలీలతో వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం వెనుక టైర్ పేలి ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో 11 మందికి స్వల్ప గాయలయ్యాయి. మృతులు మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన వారుగా పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాయికల్ జలపాతం సందర్శించి

ఏసిపి మాధవి ఎస్సై కొప్పుల స్వాతి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 26

రాయికల్ వాటర్ ఫాల్స్ నీ సందర్శించిన హుజురాబాద్ ఏసీపీ మాధవి, సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి స్వాతి సందర్శించి పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రతి పర్యాటక్కుల వివరాలు నోట్ చేసుకోవాలని ఉదయం 10.టూ సాయంత్రం 4.00 వరకు పర్యాటక్కులను పంపాలని ఆతరువాత అనుమతి ఇవ్వరాదు అని పూర్తిగా ఎటువంటి మద్యపానం ఇక్కడ సేవించరాదు వాతావరణం అనుకూలంగా లేకపోతే లోనికి అనుమతి లేదు అని తెలపడం జరిగింది. రాయికల్ గ్రామపంచాయతీ నుండి ఒక సెక్యూరిటీ గార్డ్ నీ ఏర్పాటు చేయడం, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి ఒక్క సెక్యూరిటీ గార్డ్ నీ ప్రతి రోజు పోలీస్ ప్రహర ఉంటుంది.అని బ్రీత్ ఎనాలిజర్ ప్రతి రోజు ఉంటున్నది అని తెల్పినరు.

విద్యార్థుల్లో పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించాలి

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పోటీలు



నిర్మల్ జిల్లా: మీడియా టుడే సెప్టెంబర్ 26, 2026

ప్రపంచ పర్యాటక దినోత్సవం--2026ను పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలోని యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు శనివారం నిర్వహించారు. "డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పర్యాటక రంగంలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంతో చోటుచేసుకుంటున్న మార్పులు, నూతన అవకాశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వారిలో సృజనాత్మకతను వెలికితీయడం పోటీల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా టూరిజం నోడల్ అధికారి శ్రీకాంత్ రెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు పర్యాటకం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతపై ఆసక్తి పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో పర్యాటక రంగ అభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు .కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యువ టూరిజం క్లబ్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ భూ భారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

రీ సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా: మీడియా టుడే సెప్టెంబర్ 26, 2026

పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పెండింగ్ భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రీ సర్వే ప్రక్రియ నిర్వహణ అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులన్నీ పరిష్కరించాలన్నారు. అవసరమైన దరఖాస్తులను తమ స్థాయి నుంచి పై స్థాయికి పంపాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారం పారదర్శకంగా ఉండాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారంలో అవసరమైతే క్షేత్రస్థాయిలో అటవీ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా సర్వేలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డిఓ తహసిల్దార్లందరూ రీ సర్వే ప్రక్రియను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. రోజూవారీగా తమ పరిధిలోని రీ సర్వే వివరాలను సమీక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, అటవీ, రెవెన్యూ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శ నా మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి/మొగుళ్ళపల్లి మీడియా టుడే సెప్టెంబర్ 26



మొగుళ్ళపల్లి మండలం పిడిసిల్ల గ్రామ వాస్తవ్యులు దాసరి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అనంతరం పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు తిమ్మాపురం ఆనంద్ మాతృమూర్తి కీ.శే సారక్క కీ.శే బుర్కపల్లి చంద్రయ్య అదే విదంగా ఇప్పలపల్లి గ్రామ వాస్తవ్యులు సరిగోమ్ముల విజయరత్నం పోషయ్య ఇటీవల మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి వారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జవహర్‌నగర్‌లో దశాబ్దాలుగా నివాసముంటున్న ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలి

ప్రజలకు పూర్తి హక్కులు కల్పించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 26

జవహర్‌నగర్ ప్రాంతంలో దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లను రెగ్యులరైజ్ చేసి, వారికి పూర్తి హక్కులు కల్పించాలని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ ప్రాంతంలో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూములు, ఇళ్ల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని అక్కడే నివాసముంటున్న ప్రజలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని, వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వజ్రేష్ యాదవ్ కోరారు.వినతిపత్రంపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి జవహర్‌నగర్‌లో నివాసముంటున్న ప్రజలకు ఇళ్లపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాం. ప్రజల న్యాయమైన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, బల్లి శ్రీనివాస్, బింగి సతీష్ గౌడ్, మనోధర్ రెడ్డి, మాట్ల వినయ్ కుమార్, యాదగిరి యాదవ్, ఎర్రగుంట్ల వెంకటేష్, వీర్ల బుజ్జి, నాయకం భాస్కర్, నర్ర మహేష్, బబ్లూ ముదిరాజ్, గజ్వేల్ శంకర్, మాధవరెడ్డి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండపేట ఉన్నత పాఠశాలకు అవోపా బీరువా బహూకరణ

పాఠశాల అవసరాల కోసం సేవా కార్యక్రమం

అవోపా సభ్యులను అభినందన



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 26

కల్వకుర్తి అవోపా యూనిట్ ఆధ్వర్యంలో ఊరుకొండపేట ఉన్నత పాఠశాలకు శనివారం బీరువాను బహూకరించారు. పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవోపా సభ్యులు ఈ బీరువాను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, అవోపా కల్వకుర్తి యూనిట్ అధ్యక్షులు కలిమిచర్ల రాఘవేందర్, కార్యదర్శి యాద శోభన్ బాబు, ఆర్థిక కార్యదర్శి కల్వ ఆంజనేయులు, సీనియర్ సభ్యులు గాదే కుమారస్వామి, పాలుట్ల జంగయ్యతో,కలిమిచర్ల కావ్య తో పాటు కల్వకుర్తి, ఊరుకొండ ప్రాంతాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.పాఠశాల అవసరాలకు ఉపయోగపడే విధంగా బీరువాను అందించిన అవోపా కల్వకుర్తి యూనిట్ సభ్యులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. విద్యాభివృద్ధికి తోడ్పడే సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు.

జిల్లా పర్యాటక ప్రదేశాలపై ప్రచారం అవసరం

పురాతన కట్టడాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి -పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్. -గద్వాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 26)

జోగులాంబ గద్వాల జిల్లాలోని విద్యార్థులు చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రదేశాల విశిష్టతను తెలుసుకుని వాటి ప్రాధాన్యతపై సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గద్వాలలోని ప్రభుత్వ మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని వెలుగులోకి రాని పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిజాం కొండ, బీచుపల్లి, అలంపూర్ ఆలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గద్వాల చేనేత చీరల ప్రాముఖ్యతపై కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ, ఇక్కడ చేనేత పార్క్ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం టూరిస్ట్ గైడ్ ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తుందన్నారు. జిల్లాలోని పలు ప్రాచీన కట్టడాలను ఇప్పటికే పురావస్తు శాఖ గుర్తించిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు,రహదారులు, వసతి, పారిశుధ్య సౌకర్యాలను మెరుగుపరిస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. తద్వారా స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు ఆదాయ అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధి ఒక ప్రాంత అభివృద్ధికి మాత్రమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు అవకాశాలు, ప్రభుత్వానికి ఆదాయం కల్పించే కీలక రంగమని అన్నారు. పర్యాటకులు పెరిగే కొద్దీ హోటళ్లు, రవాణా, గైడ్ సేవలు, స్థానిక ఉత్పత్తులు, హస్తకళలు తదితర రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు పర్యాటక రంగాన్ని ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.అలంపూర్ జోగుళాంబ ఆలయం, బీచుపల్లి, నదీ పరివాహక ప్రాంతాలు తదితర ప్రాంతాలను ప్రోత్సహించడం ద్వారా జిల్లాకు ప్రత్యేక పర్యాటక గుర్తింపు తీసుకురావచ్చని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో భద్రత, పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు.అనంతరం పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే గద్వాల మెడికల్ కళాశాలలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామలింగేశ్వర గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి



కులకచర్ల: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను కులకచర్ల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు టి. రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంబంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. భూస్వామ్య ఆధిపత్యానికి వ్యతిరేకంగా, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బోల్సని భీంరెడ్డి, స్థానిక సర్పంచ్ వర్ప్యాళ్ల అంజిలయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, ఏఎంసీ చైర్మన్, ఉప సర్పంచ్ మలే విజయ్ కుమార్, బీజేపీ నాయకులు చంద్రలింగం, గాదె మహిపాల్,దళిత సంఘాల కన్వీనర్ తుప్పాలి అశోక్ కుమార్,గోపాల్, జిల్లా నాయకులు ప్రేమ్ ప్రకాష్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఐఆర్--ఎన్‌జీఆర్ఐలో 85వ వ్యవస్థాపక దినోత్సవం

- ఓపెన్ డేకు పోటెత్తిన సందర్శకులు

- భూవిజ్ఞాన పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన



మీడియా టుడే, హబ్సిగూడ, సెప్టెంబర్ 26, మేడ్చల్ బ్యూరో సురేష్ ఇడపాక:

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) 85వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్--నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ)లో శనివారం ఓపెన్ డే నిర్వహించారు. శాస్త్రీయ పరిశోధనలను ప్రజలకు చేరువ చేయడం, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు సాధారణ ప్రజలు కలిపి సుమారు 5 వేల మంది హాజరయ్యారు. ఎన్‌జీఆర్ఐలోని ఆధునిక ప్రయోగశాలలు, పరిశీలనా కేంద్రాలు, పరిశోధనా సదుపాయాలను సందర్శించే అవకాశం కల్పించారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖిగా మాట్లాడి భూవిజ్ఞాన పరిశోధనలకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. సుమారు 20 అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భూకంపాల నమోదు, విశ్లేషణ, భూగర్భ జలాల గుర్తింపు, ఖనిజ వనరుల అన్వేషణ తదితర అంశాలపై శాస్త్రవేత్తలు ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. మాగ్నెటోటెల్యూరిక్ సాంకేతికతపై 3డీ ప్రదర్శనతో పాటు మొబైల్ ఫోన్ల తయారీలో ఉపయోగించే వివిధ రాళ్లు, ఖనిజాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది. నేపాల్‌లో సంభవించిన భారీ వరదలకు సంబంధించిన నమూనా, భూకంపాలను గుర్తించి శబ్ద హెచ్చరికలు అందించే ఆండ్రాయిడ్ మొబైల్ అప్లికేషన్ ప్రోటోటైప్‌ను ప్రదర్శించారు.అంటార్కిటికాలో నిర్వహించే శాస్త్రీయ పరిశోధనా యాత్రలపై 'మిరాకిల్ ఇన్ అంటార్కిటికా' పేరుతో వీడియో ప్రదర్శించారు. విద్యార్థుల కోసం నిర్వహించిన సైన్స్ క్విజ్‌కు విశేష స్పందన లభించింది. శాస్త్రవేత్తలు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రకృతి వైపరీత్యాల అంచనా, భూగర్భ జలాల నిర్వహణ, సహజ వనరుల సుస్థిర అన్వేషణలో భూవిజ్ఞాన పరిశోధనల ప్రాధాన్యతను వివరించారు.ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ కుమార్ ఓపెన్ డే కార్యక్రమాలను పరిశీలించి పలు ప్రదర్శన స్టాళ్లను సందర్శించారు. విద్యార్థులు, సందర్శకులతో మాట్లాడి పరిశోధకులను ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని ఫౌండేషన్ డే కమిటీ చైర్మన్, సైంటిస్ట్ జీ డాక్టర్ బి.పి.కె. పట్రో సమన్వయం చేశారు. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో ప్రేరణ లూంబాకు పీహెచ్.డీ

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 26 :

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ప్రేరణ లూంబా డాక్టరేట్ కు అర్హత సాధించారు.'అమ్మోనియా, ఎసిటిలీన్ కోసం మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కు (మీఖీ), కోవలెంట్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కు (జూఖీ) పదార్థాల సంశ్లేషణ, లక్షణాల పరిశీలన, గది ఉష్ణోగ్రత వద్ద వాయువును గుర్తించే పనితీరు'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమ్మోనియా, ఎసిటిలీన్ వంటి ప్రమాదకరమైన వాయువులను సున్నితంగా, ప్రత్యేకంగా గుర్తించడం కోసం, పోరస్ మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కులు (ఎంవోఎఫ్ లు), కోవలెంట్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కులు (సీవోఎఫ్ లు) రూపకల్పన, అభివృద్ధిపై ఆమె డాక్టరల్ పరిశోధన కేంద్రీకృతమై ఉందని తెలియజేశారు. ఈ అధ్యయనం, షిఫ్ బేస్-ఉత్పన్న, మెటల్-డోప్డ్ ఫ్రేమ్ వర్కుల యొక్క అసాధారణమైన సెన్సింగ్ పనితీరు, స్థిరత్వం, ఎంపిక సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. పర్యావరణ పర్యవేక్షణ, పారిశ్రామిక భద్రత, ప్రజారోగ్యంలో వీటికి వినియోగిస్తున్నట్టు తెలిపారు. ఈ పరిశోధనలో, నిర్దిష్ట వాయువులను గుర్తించడం కోస్ం అ (ణణా) ఖఅ జశీ (ణణా) మీఖీం , బహుళ లోహ కేంద్రాలు కలిగిన అధిక-ఎంట్రోపీ ఎంవోఎఫ్ లు, జింక్-డోప్డ్ సీవోఎఫ్ ల అభివృద్ధి ఉన్నాయన్నారు. అధునాతన డీఎఫ్టీ అధ్యయనాలు ఈ పదార్థాల మెరుగైన సెన్సింగ్ విధానాలను, ఎలక్ట్రానిక్ లక్షణాలను మరింతగా ధృవీకరించాయని వివరించారు. డాక్టర్ లూంబా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పరిశోధనకు ఆమె చేసి గణనీయమై కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబును కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ముదిరాజ్ సంఘం డైరెక్టర్‌గంట శ్రీనాథ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 26

హుజురాబాద్,మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి ముదిరాజ్ సంఘం లో జరిగిన ఎన్నికలలో గంట శ్రీనాథ్ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించిన హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, ూవీజ డైరెక్టర్ పానుగంటి కిరణ్ రెడ్డి, బీసీ సెల్ అసెంబ్లీ చైర్మన్ కుర్ర శ్రీనివాస్ గౌడ్,జూపాక సమ్మక్క,సారలమ్మ.చైర్మన్ దాసరి సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉట్ల రత్నాకర్ రెడ్డి, గంట కొమురయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 26 :



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 30న చేపట్టనున్న కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పర్యటనను విజయవంతం చేయాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై చర్చించారు.ఈ నెల 30న కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన అనంతరం నేరుగా సిరిసిల్లకు వెళ్లనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సిరిసిల్ల పర్యటనను పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున, అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మానకొండూర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అన్ని విభాగాల నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు, సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులను సీఎం సభకు తరలించాలని ఎమ్మెల్యే కోరారు. మండలాల వారీగా సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు సీఎం సభకు హాజరయ్యేలా నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.
వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు

వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సింగిల్ విండో చైర్మన్ : గరిషే రవి

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 26

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వలిగొండ సింగిల్ విండో చైర్మన్ ఘర్ష రవి మాట్లాడు. వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి పాలకులను ఎదిరించిన మహా వీరు నారి చాకలి ఐలమ్మ అని ఆమె పోరాట స్ఫూర్తితో స్మరిస్తూ ఆమె 131వ జయంతి వేడుకలలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు, వలిగొండ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మైసోళ్ళ మత్స్యగిరి, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మైసోళ్ళ రామ నర్సు, ఏలిమినేటి సత్యనారాయణ, మైసో ళ్ళ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ 131 జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.

చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి అనుసరణీయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 26 :

తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరాలకు అనుసరణీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని రజక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగినసాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, రజక సంఘం అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఘనంగా సత్కరించిన పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ




?కుల్కచర్ల(మీడియా టుడే) సెప్టెంబర్,26: విద్యా రంగానికి విశేష సేవలందిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను పీఆర్‌టీయూ టీఎస్ కుల్కచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల శాఖ ప్రతినిధులు వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.?సన్మానం పొందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు:?శ్రీ కావలి శ్రీశైలం -- స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు), కుల్కచర్ల?శ్రీ విస్లావత్ తులసి నాయక్ -- స్కూల్ అసిస్టెంట్ (గణితం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాల్వీడ్?శ్రీ కొండ ఎల్లయ్య -- స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ముజాహిద్‌పూర్?శ్రీ భక్తవత్సల్ -- స్కూల్ అసిస్టెంట్ (హిందీ), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు), కుల్కచర్ల?శ్రీ ఆంజనేయులు -- స్కూల్ అసిస్టెంట్ (భౌతికశాస్త్రం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుట్టపహాడ్?ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు మాట్లాడుతూ, నిరంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తూ జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం మండలానికే గర్వకారణమని కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ టి యు మండల అధ్యక్షుడు శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి దస్తయ్య, గౌరవ అధ్యక్షుడు డి వెంకటయ్య,పెంటయ్య,బస్వరాజు,ఆనంద్, రాఘవేందర్ రెడ్డి, శేఖర్,మండల పీఆర్‌టీయూ పలు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా

ఎన్ఎస్ఎస్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

ఎన్ఎస్ఎస్ పూర్వ వాలంటీర్లకు ఘన సన్మానం



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 25 కరీంనగర్ జిల్లా ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ 2005ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఎన్ఐసి పూర్వ వాలంటీర్ చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన పత్తేం శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ 50ఇయర్స్ గోల్డెన్ జూబ్లీ వారోత్సవాలను వైభవంగా నిర్వహించిన సందర్భంగా ఈ వేడుకల్లో భాగంగా మాజీ వాలంటీర్లు, యూత్ అవార్డు గ్రహీతలు, నేషనల్ అవార్డీలు,అలాగే ఎన్ఎస్ఎస్ ఎన్ఐసి పలు క్యాంపుల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపైకి చేరారు.50సంవత్సరాల ఈ మైలురాయిని పురస్కరించుకుని విద్యార్థులు చేసిన సంబరాలు అంబరాన్నంటాయి.ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్,కేయూ వైస్ ఛాన్సలర్ కె ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్ వి రామచంద్ర,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ కలిసి ఈ ఎన్ఎస్ఎస్ డేను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు కిష్టయ్య,తాళ్లపల్లి మనోహర్,సురేష్ లాల్,రమణ,ఆర్ ప్రవీణ్ కుమార్,సత్యనారాయణ యాదగిరి,ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీ, జ్యోతి,ఎన్ఎస్ఎస్ అవార్డీలు కొండ రవి,కళింగ శేఖర్,ఏ కిరణ్,అలువాల విష్ణు,రవి ప్రసాద్,మధు,ఎన్ఐసి పత్తేం శ్రీనివాస్,మాజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్, జబర్దస్త్ కమెడియన్ జీవన్,జబర్దస్త్ రాజమౌళి,వడ్లకొండ అనిల్,బుర్ర సతీష్,నాగరాజు,మధు, ప్రవీణ్,అశోక్, శ్రీనివాస్, ఓరుగంటిశేఖర్, పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కోస్గిలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు:

చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి



కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 26 :దొరలు, నవాబులు, మున సబ్బులు, రాజులు, పటేళ్లు, పట్వారిలు, గడిల పరిపాలన సమాజంలో ఆధిపత్యం కొనసాగుతున్న తరుణంలో , 1895 ంవజూ.26 శుద్ర వర్ణంలో జన్మించి 1985 ంవజూ 10న భువినుంచి దీవెకేగిన ధ్రువ తార చాకలి ఐలమ్మ. భూమి కోసం,భూక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,సామాజిక న్యాయం కోసం, క్షత్రియ తెగువను వంట పట్టించుకోని,పెత్తందారుల వ్యవస్థను ప్రశ్నిస్తూ, సమాజానికి స్ఫూర్తిని, ప్రేరణను, రగిలిస్తూ, ఆదర్శవంతమైన జీవితాన్ని ఆదర్శంగా అందిస్తూ,ఎందరో భూస్వాముల పెత్తందారుల ఎకరాల భూములను నిరుపేదలకు ఆర్తులకు అనార్తులకు పంచి, సామాజిక న్యాయంలో ఎందరికో న్యాయాన్ని అందించిన న్యాయ కోవిదురాలు ఐలమ్మ.అణచివేత ఎంత పెద్దదైనా ఆత్మవిశ్వాసం ముందు అది చిన్నది. పోరాటం ఎంత కఠినమైన,లక్ష్యం పవిత్రమైతే విజయం తప్పదు.అనే నినాదంతో ముందుకు సాగి సమాజ ఉద్ధరణలో తనదైన శైలితో తనదైన భావాలతో, తనదైన ఆలోచనతో, సమాధి హితం కోసం, సమాజ ఉద్ధరణ కోసం, సమాజాన్ని జాగ్రత్త పరచి శుద్రత్వానికి వన్నెతెచ్చిన నాయకురాలు అయిలమ్మ, ఆమె ఆదర్శాన్ని పోరాట పటిమను ఆదర్శాన్ని కొనసాగించాలని ఉద్దేశంతో,కోస్గి రజక సంఘం స్మృతి పతంలో శివాజీ కుడలియందు అధ్యక్షుడు దస్తయ్య గారు, కార్యదర్శి శేఖర్, గౌరవ అధ్యక్షులు నారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులైన ఎల్లప్ప గారు, బసవరాజు, శ్రీను, రాజు, నర్సింలు, రఘు, అశోక్ తదితరులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ లర్పించారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన 'మోకుదెబ్బ' రమేష్ గౌడ్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్,సెప్టెంబర్ 26 నర్సంపేట డివిజన్ పరిధిలో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను 'గౌడ జన హక్కుల పోరాట సమితి' (మోకుదెబ్బ) నాయకుడు రమేష్ గౌడ్ పరామర్శించారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో మోకుదెబ్బ వరంగల్ జిల్లా సలహాదారులు, నర్సంపేట డివిజన్ గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్, సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్ ల మాతృమూర్తి దివంగత నర్సమ్మ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సమ్మ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె కుమారులకు, కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలిపారు.అనారోగ్యంతో అకాల మరణం చెందిన వరంగల్ కీర్తినగర్ నివాసి, సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ కుటుంబాన్ని రమేష్ గౌడ్ పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, వరంగల్-హన్మకొండ జిల్లాల మోకుదెబ్బ అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, జిల్లా సలహాదారులు ధోనికెలా సారంగపాణి గౌడ్, మాచర్ల కొమ్మలు గౌడ్,చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోడిశాల మల్లయ్య గౌడ్ తో పాటు గిరగాని రవీందర్ గౌడ్, వేముల మొగిలి గౌడ్, గిరాగాని శ్యామ్ గౌడ్,నాగేల్లి రాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్, సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 లక్షలకు వినాయక లడ్డూ.. దయాకర్ యాదవ్ సొంతం!

- హోరాహోరీగా సాగిన వేలం.. చివరి వరకు ఉత్కంఠ

- లక్కీ డ్రాలో లడ్డూ దక్కించుకున్న లవనేశ్ -- భక్తుల సందడితో రాఘవేంద్రనగర్‌లో ఘనంగా ఉత్సవాలు



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26 : శ్రీ రాఘవేంద్రనగర్ కాలనీలో జై శ్రీ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణనాథుడి లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీపడగా, వేలం ఉత్కంఠభరితంగా సాగింది. చివరకు రూ.1.20 లక్షలకు దయాకర్ యాదవ్ లడ్డూను సొంతం చేసుకున్నారు. ప్రతి పిలుపుతో లడ్డూ ధర పెరుగుతూ రావడంతో వేలం ఆసక్తికరంగా మారింది. అత్యధిక ధర ప్రకటించిన దయాకర్ యాదవ్ విజేతగా నిలవడంతో కాలనీలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

లక్కీ డ్రాలో లవనేశ్‌కు అదృష్టం

ఇదే సందర్భంగా మరో లడ్డూను లక్కీ డ్రా ద్వారా అందజేశారు. డ్రాలో లవనేశ్ విజేతగా నిలిచి లడ్డూను సొంతం చేసుకున్నారు. వేలం, లక్కీ డ్రాలో కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవ సందడిని పెంచారు.జై శ్రీ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడంతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

రైతుల చెంతకే నాణ్యమైన కంది విత్తనాలు



రాజేందర్, సిబ్బంది సురేష్, రైతు కళ్యాణ్ ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ వెంకటరెడ్డితో పాటు ఎగ్గాం గ్రామ శివారు రైతులు పాల్గొన్నారు.

మీడియా టుడే జిల్లా ప్రతినిధి భైంసా సెప్టెంబర్ 26 : రైతులకు నాణ్యమైన, మేలైన కంది విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన విత్తనోత్పత్తి కార్యక్రమంలో భాగంగా కంది పంటను శాస్త్రవేత్తలు పరిశీలించారు. భైంసా మండలం మిర్జాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆరు ఎకరాల్లో కంది-1డబ్ల్యూఆర్జీ-ఏ -97రకాన్ని సాగు చేస్తున్నారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ, వరంగల్ నుంచి అందుబాటులోకి వచ్చిన ఈ కంది రకాన్ని విత్తనోత్పత్తి కోసం ఎంపిక చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట ఎదుగుదల, తెగుళ్ల పరిస్థితి, పంట నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విత్తనోత్పత్తిలో పాటించాల్సిన పద్ధతులు, పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.ఈ పంట ద్వారా నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసి, పంట కోత అనంతరం సొసైటీ ద్వారా కందులను కొనుగోలు చేసి, విత్తన పరిశోధన సంస్థలకు పంపించనున్నారు. అక్కడ విత్తనాల నాణ్యతను పరిశీలించి, ప్రమాణాలు పూర్తయిన విత్తనాలను తిరిగి రైతులకు సొసైటీ ద్వారా అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. తద్వారా స్థానికంగా రైతులకు నాణ్యమైన కంది విత్తనాలు అందుబాటులోకి రావడంతో పాటు, విత్తనాల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు కంది పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విత్తనోత్పత్తి ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు రాహుల్, ఆకుల దినేష్, సొసైటీ చైర్మన్ ఆమెడా దేవేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చి. లాస్మన్న, సెక్రటరీ

తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ

బహుజనుల కోసం బంధుకులు పట్టి-సమానత్వం కోసం పోరాడిన వీరనారి

ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం-నీలం మధు ముదిరాజ్


చిట్కుల్ లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 26 : పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగదనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోతె సుమలత, కౌన్సిలర్స్ సంగన్నగారి గోపాల్, దస్తగిరి, వెంకటేష్, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ్కూజూ చైర్మన్ పొట్టి నారాయణ రెడ్డి, నర్సింగ్ యాదవ్, రజక సంఘం సభ్యులు చాకలి సత్యనారాయణ, చాకలి బాబు, చాకలి అర్జున్,చాకలి యాదయ్య, చాకలి రవి, చాకలి కిషోర్, చాకలి చందు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ చెవిటి దినోత్సవం సందర్భంగా

వైద్య శిబిరం, ప్రత్యేక లోక్ అదాలత్, న్యాయ అవగాహన కార్యక్రమం



కార్యదర్శి బి.సునీత, సర్పంచ్ సుజాతతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం, న్యాయ అవగాహన, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలిపారు.

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 26) ప్రపంచ చెవిటి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో,సంబంధిత శాఖలు సమన్వయంతో చెవిటి, మూగ వ్యక్తుల సంక్షేమార్థం వైద్య శిబిరాన్ని గద్వాల్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ (అంధుల పాఠశాల) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి జి. నిష్క పాత్రుడు పాల్గొని, దివ్యాంగుల హక్కులు,వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డా. ప్రియాంక, సూపర్‌వైజర్ హనుమంతు, ఏఎన్ఎం లక్ష్మి, సువర్ణ తదితర వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగన్న , సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో, బ్యాంకు ప్రీ-లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. మొత్తం 21 కేసులు రాజీ ద్వారా పరిష్కరించబడి, రూ.16,37,000/- మొత్తానికి సెటిల్‌మెంట్ జరిగింది. అనంతరం గద్వాల మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతుల ప్రయోజనార్థం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సంబంధించిన చట్టాలు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రైతుల హక్కులు మరియు వారికి అందుబాటులో ఉన్న న్యాయ సహాయ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.రాజేందర్, బి. శ్రీనివాసులు లక్ష్మణ స్వామి పాల్గొని రైతులకు సంబంధించిన చట్టాలు, న్యాయ సేవలపై వివరించారు. కొత్తపల్లి గ్రామపంచాయతీ

కరీంనగర్ బస్ స్టేషన్‌లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మంత్రులు పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 26 : కరీంనగర్ డా.బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో శనివారం బాబా సాహెబ్ డా. భీంరావు రాంజీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కార్పొరేషన్ చైర్మన్ లు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,సరితా తిరుపతయ్య యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చరణ్ కౌశిక్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య,ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూభారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కరీంనగర్ బస్ స్టేషన్ లో ఆవిష్కరించుకున్నాం.2013 లో నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు అంబేద్కర్ జయంతి రోజు కరీంనగర్ బస్ స్టేషన్ కి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాం13 సంవత్సరాల తర్వాత బస్ స్టేషన్ లో ఆ మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం.అరెపల్లి మోహన్, దొంత రాజయ్య విగ్రహావిష్కరణ ఏర్పాటు కు ఎంతో కృషి చేశారు. చాకలి ఐలమ్మ జయంతి భూమికోసం భక్తికోసం ఆనాడు తిరుగుబాటు చేసింది అందరిని ఐక్యం చేసింది.భవిష్యత్ రాజ్యాంగం సంక్షోభంలో ఉందని రాహుల్ గాంధీ చెప్పినట్టు రాజ్యంగాన్ని కాపాడుకోవాలిఅంబేద్కర్ స్ఫూర్తి , జ్యోతి బాపులే సావిత్రి బాయ్ పూలే ఆశయాలు కొనసాగిస్తాం.ప్రజా పాలన ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత మూడు అంశాలతో ముందుకు పోతున్నాం.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు మాత్రమే కాదు. సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు.

రైతుకు ఆధార్ తరహాలో "విశిష్ట"

గుర్తింపు కార్డులు - ఏ ఈ ఓ రజిత -సర్పంచ్ సుజాతమ్మ ప్రతాపరెడ్డి



చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 26 చిన్నంబావి : రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పొందాలంటే రైతులకు ఇకనుంచి కచ్చితంగా విశిష్ట గుర్తింపు కార్డు ఉండాలి ఏ ఈ ఓ రజిత అన్నారు. విశిష్ట కార్డు ఉన్న రైతులకు కేంద్ర పథకాలు సక్రమంగా అందుతాయి. అకాలవర్షాలు ,పకృతి విపత్తులు సమయంలో నమోదు చేస్తే రైతు పంట సాగు చేసిన పూర్తి వివరాలు తెలుస్తాయి. మరియు పీఎం కిసాన్, పంటల బీమా ఇతర కేంద్ర పథకాలు రైతులకు సకాలంలో అందుతాయి.ప్రతి రైతు ఆధార్ మరియు ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నెంబరు. వెల్టూరు గ్రామంలో 125 మంది రైతులు విశిష్ట కార్డు ఆన్లైన్లో చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేచారు. వెల్టూర్ రైతు వేదికలో రైతు గుర్తింపు కార్డుల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకు సర్పంచ్ బెఖ్యం సుజాతమ్మ గ్రామరైతులు పాల్గొన్నారు.

డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు: అధికారి సంధ్య

- 28 నుంచి 30 వరకు ఉచితంగా పంపిణీ

- ఉప్పల్ వార్డు కార్యాలయంలో ప్రత్యేక కేంద్రం.. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు

లబ్ధిదారులు నిర్ణీత సమయంలో హాజరుకావాలి

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26:



రేషన్ దుకాణాల వద్ద రద్దీని తగ్గించి లబ్ధిదారులకు సౌకర్యం కల్పించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు డిజిటల్ రేషన్ కార్డులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఉప్పల్ పెద్ద మసీదు సమీపంలోని ఉప్పల్ వార్డు కార్యాలయంలో ప్రత్యేక పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్డుల పంపిణీ జరుగుతుందని సివిల్ సప్లై అధికారి సంధ్య తెలిపారు. సంబంధిత లబ్ధిదారులు నిర్ణీత సమయంలో పంపిణీ కేంద్రానికి హాజరై తమ డిజిటల్ రేషన్ కార్డులను పొందాలని ఆమె సూచించారు.పంపిణీకి సంబంధించిన కార్డు నంబర్లు:3302005, 3302006, 3302007, 3302008, 3302009, 3302010, 3302011,3302015, 3302018, 3302023, 3302026, 3302027, 3302028, 3302029,3202033, 3302037, 3302038, 3302039, 3302041, 3302042,3302043, 3302047, 3302048, 3302049, 3302050, 3302056, 3302057.తమకు సంబంధించిన కార్డు నంబర్లను పరిశీలించుకుని, నిర్ణీత తేదీల్లో ఉప్పల్ వార్డు కార్యాలయంలోని పంపిణీ కేంద్రానికి హాజరై డిజిటల్ రేషన్ కార్డులను పొందాలని అధికారులు సూచించారు.

అబ్బద్దపు హామీలాతో ప్రజలకు కాంగ్రెస్ మోస0

మక్తల్ మాజీ ఎ0ఎల్ఏ చిట్టెం రామోహన్ రెడ్డి



మక్తల్ ప్రతినిది, సెప్టెంబర్ 26,మీడియా టుడే:

అబ్బద్దపు హమీలాతో కాంగ్రెస్ ప్రజలను మోసశీ చెసింది అని మక్తల్ మాజీ ఎ0ఎల్ఏ చిట్టెం రామోహన్ రెడ్డి అన్నారు. శనివారం నర్వ మండలంలోని కల్వాల్ గ్రామశీ ఉపసర్పంచ్ మిట్ట యాదమ్మ చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చెరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం మట్లా డుతు సాగు నీటి విషయం లో, రైతుబందు విషయం లో అదే విదంగా అనేక హామిలను ప్రకటిశీచి తెలంగాణ ప్రజలను మోసశీ చెసింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్వ మండలం బిఆర్ఎస్ అద్యక్షుడు మహేశ్వర్ రెడ్డి,కురుమన్న తదితరులూ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

మహమ్మదాపూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను మహమ్మదాపూర్ మడేలేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘ శ్రీధర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మను బడుగు, బలహీన వర్గాల ప్రజలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో రజక వృత్తిదారుల పాత్రను గుర్తించి తెలంగాణలోని వివిధ జిల్లాలు, నియోజకవర్గాల్లో ఉన్న నామినేటెడ్ పదవుల్లో రజక వర్గానికి చెందిన వారికి చైర్మన్, డైరెక్టర్ పదవులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లాల తిరుమల, ఉపసర్పంచ్ కత్తుల సమ్మరాజు, వార్డు సభ్యుడు బొల్లి తిరుపతి, బీజేపీ జిల్లా నాయకుడు బొల్లి శ్రీనివాస్, మడేలేశ్వర రజక సంఘం గౌరవ అధ్యక్షుడు సంఘ రాజయ్య, అధ్యక్షుడు సంఘరాజు ప్రవీణ్, వెంకటేష్, రమేష్, రాజు, సదానందం, పిట్టల వెంకటయ్య, దుద్దేడ రాజయ్య, కాసర్ల ఐలయ్య, కుంచం మల్లయ్య, కుంచం చెందు, తదితరులు పాల్గొన్నారు.

సీసీఎంబీ ఓపెన్ డేలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

అత్యాధునిక పరిశోధనా ప్రయోగశాలల సందర్శన

శాస్త్రవేత్తలతో ముఖాముఖి.. పరిశోధనలపై అవగాహన



మీడియా టుడే, ఉప్పల్:

సీఎస్ఐఆర్--సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) నిర్వహించిన ఓపెన్ డేలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. సీసీఎంబీలోని అత్యాధునిక పరిశోధనా ప్రయోగశాలలను సందర్శించి జీవశాస్త్ర పరిశోధనలను ప్రత్యక్షంగా పరిశీలించారు.బ్రెస్ట్ క్యాన్సర్, ఎలుకల్లో ప్రత్యుత్పత్తి, జీవ వైవిధ్య పరిరక్షణ తదితర అంశాలపై శాస్త్రవేత్తలతో విద్యార్థులు చర్చించి ఆధునిక పరిశోధనా పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన అవకాశాలపై అవగాహన పొందారు. కణ, అణు జీవశాస్త్ర రంగాల్లో జరుగుతున్న నూతన పరిశోధనలపై ఆసక్తి కనబరిచారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్ ఆధ్వర్యంలో పర్యటన జరగగా, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. ఆర్. చంద్రసాగర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. జంతుశాస్త్ర విభాగం నుంచి సిహెచ్. అంజయ్య పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి)

మూసాపేట ధోబీఘాట్ వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రజాకార్లు, భూస్వాముల దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. “నా భూమి నాదే.. నా పంట నాదే” అంటూ నినదించి తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆమె ధైర్యం, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 26 :

గొల్ల కురుమల సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం కరీంనగర్ లో పద్మ నగర్ లోని ఇందిరా గార్డెన్స్ లో శనివారం ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఇదే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలు, మేకల బీమాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి పథకం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు.ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు గొల్ల కురుమలకు అనేక వాగ్దానాలు చేసి వారిని అభివృద్ధి చేసిన సందర్భం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులవృత్తిదారులను ప్రోత్సహిస్తుందని, వారిని అన్ని రంగాల్లో ముందుంచేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.గొల్ల కురుమలు జీవాలను మేపేందుకు నెలల తరబడి వలస వెళ్తారని, ఈ సమయంలో వారికి అనేక ప్రమాదాలు వచ్చి ఉంటాయని తెలిపారు. గొర్రెలతో పాటు పెంపకం దారులకు తగిన బీమా కల్పించేలా చూస్తామని తెలిపారు. ఏడాదికి కేవలం 13 రూపాయలు చెల్లించి ఒక గొర్రె లేదా మేకకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. మిగతా సొమ్ము ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ప్రతి శనివారం హైదరాబాద్ కూ ఇతర రాష్ట్రాల నుండి వేలకొద్దీ గొర్రెలు మేకలు అమ్మకానికి వస్తాయని తెలిపారు. తెలంగాణలోనూ ఈ దిశగా పెంపకం దారులు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. గొర్రెల పెంపకం దారులపై ఉన్న రుణాల మాఫీకి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా అవినీతికి ఆస్కారం లేకుండా విజిలెన్స్ సహకారంతో గొర్రెల పెంపకం దారులకు మరిన్ని పథకాలు అమలు చేస్తామని అన్నారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, తర్వాత తరం మరింత అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని సూచించారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు, కులవృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 750 వరకు గొల్ల కురుమల సహకార సంఘాలు 3200 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. అనేకమంది సభ్యులు 55 సంవత్సరాలకు పింఛన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నారని తెలిపారు. కులవృత్తిదారులందరికీ 55 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాల్సిందిగా ప్రతిపాదిస్తామని తెలిపారు. ఇందిరమ్మ బీమా పథకంలో భాగంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల బీమాకు కేబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గొర్రెల పెంపకానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సంఘాలకు కేటాయించాల్సిందిగా చర్యలు తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. ఎన్ సి డి సి రుణాన్ని మాఫీ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ముందు ప్రతిపాదన ఉంచుతామని తెలిపారు. అలాగే కరీంనగర్లో హోల్ సేల్ మాంసం విక్రయాల మార్కెట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

-జీఎం దుర్గం రామచందర్.

ఎణుగూరు,సెప్టెంబర్26(మీడియా టుడే):

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను సింగరేణి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం దుర్గం రామచందర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దుర్గం రామచందర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచారని అన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ అన్యాయాలకు భయపడకుండా తన హక్కుల కోసం ధైర్యంగా పోరాడారని పేర్కొన్నారు. నిజాం పాలనలో పేద రైతులు, వ్యవసాయ కూలీలు, అణగారిన వర్గాలు ఎదుర్కొన్న సమస్యల నేపథ్యంలో ఐలమ్మ భూమి హక్కు కోసం భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా నిలిచారని, ఆమె పోరాటం ప్రజా చైతన్యానికి, తెలంగాణ రైతాంగ ఉద్యమానికి స్ఫూర్తిగా మారిందని అన్నారు.తన హక్కుల కోసం పోరాడటంతో పాటు పేదలు, అణగారిన వర్గాల్లో చైతన్యం కల్పించడంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆమె జీవితం మహిళా శక్తికి గొప్ప ఉదాహరణగా పేర్కొంటూ, మహిళలకు సమాన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఐలమ్మ ధైర్యం, పట్టుదల, ఆత్మగౌరవం, సామాజిక బాధ్యత, ఐక్యత వంటి విలువలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని జీఎం సూచించారు. యువత చరిత్రలోని ప్రముఖుల జీవితాలను తెలుసుకుని వారి పోరాట స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని అన్నారు.సింగరేణి సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబాలు, సమాజ సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని



తెలిపారు. సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి భాగస్వామిగా వ్యవహరిస్తూ క్రమశిక్షణ, భద్రత, అంకితభావం, సామాజిక బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఐలమ్మ జయంతి సందర్భంగా సమానత్వం, పరస్పర గౌరవం, మహిళా గౌరవం, సామాజిక బాధ్యత వంటి విలువలను మరింతగా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు విధుల్లో సమయపాలన పాటించాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజారెడ్డి



వరంగల్, సెప్టెంబర్ 26 మీడియా టుడే:

రాయపర్తి (వర్ధన్నపేట) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఓపీ సేవలను మరింత విస్తృతం చేసి, ఓపీ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన అన్ని ఇండికేటర్లను మెరుగుపరచడానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఓ.పి.,గర్భిణీ సేవలు, ఇమ్యూనైజేషన్, 14 సంవత్సరాల బాలికలకు ఎచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన బాలికలందరికీ వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమయపాలన పాటించని సిబ్బంది, నిర్దేశించిన పనితీరు లక్ష్యాలను సాధించని వారి పనితీరును మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హెచ్చరించారు.సంబంధిత వైద్య అధికారులు మరియు డిప్యూటీ డీఎంహెచ్ఓలు తమ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆర్. రాజమౌళి, రాయపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు, సీహెచ్ఓలు, సూపర్‌వైజర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీపీవో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ మండల పంచాయతీ అధికారి బషీర్ ఉద్దీన్ రాయికల్ వాటర్ ఫాల్స్ సందర్శించి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 26

సైదాపూర్ మండల కేంద్రంలోని రాయికల్ గ్రామ పరిధిలో వాటర్ ఫాల్స్ నీ సందర్శించిన ణూూ జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ మండల పంచాయతీ అధికారి బషీర్ ఉద్దీన్ రాయికల్ పంచాయతీ సెక్రటరీ కిరణ్ ్రxజ డైరెక్టర్ చాడ ప్రకాష్ రెడ్డితో కలసి సందర్శించడం జరిగింది అక్కడ గల పరిస్థితిలు పైకి గల మార్గం వాటర్ ఫాల్స్ వార్డ జాగ్రతలు పై వివరాలు అడిగి తెల్సుకోవడం జరిగింది అదే విధంగా రాయికల్ గ్రామపంచాయతీ నుండి ఒక్క సెక్యూరిటీ గార్డ్ నీ ఏర్పాటు చేయడం అదే విదంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి ఒక్క సెక్యూరిటీ గార్డ్ పోలీస్ డిపార్ట్మెంట్ నుండి ఇద్దరు సిబ్బంది ఉండాలని పంచాయతీ శాఖ, ఆడవి శాఖ, పోలీస్ శాఖ లు ముగ్గురు సమన్వయము తో ఉండాలని పర్యాటక్కులకి ఇటువంటి ఇబ్బందులు ఉండరాదు అని తెలపడం జరిగింది ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు నోట్ చేసుకోవాలని ఉదయం 10.టూ సాయంత్రం 4.00 వరకు పర్యాటక్కులని పంపాలని ఆతరువాత అనుమతి ఇవ్వరాదు అని పూర్తిగా ఎటువంటి మద్యపానం ఇక్కడ సేవించరాదు వాతావరణం అనుకూలంగా లేకపోతే లోనికి అనుమతి లేదు అని తెలపడం జరిగింది ప్రతి రోజు పోలీస్ ప్రహర ఉంటుంది అని బ్రీత్ ఎనాలిజర్ ప్రతి రోజు ఉంటున్నది అని తెలిపారు.



శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాలలో ప్రపంచ బదిరుల దినోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, డి ఎం ఎచ్ ఓ డా. బి.రాజా రెడ్డి



వరంగల్, సెప్టెంబర్ 26, మీడియా టుడే:

ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి.పూజ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాల, హనుమకొండ లోని వినికిడి లోపం గల విద్యార్థులకు , వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ బి రాజా రెడ్డి, డా.అప్పయ్య, మెడికవర్ హాస్పిటల్, హంటర్ రోడ్, వరంగల్ వారి సహకారంతో శనివారం ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కందుకూరి పూజ గారు, వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి. రాజారెడ్డి, వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజమణి, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, డా.అనిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.శిబిరంలోని డాక్టర్లు విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన మరియు సంబంధిత వైద్య సలహాలు అందించారు. వినికిడి లోపం గల విద్యార్థులకు సమాన ఆరోగ్య సేవలు, విద్యా అవకాశాలు, న్యాయ సహాయం, వారి హక్కులపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందించే దివ్యాంగజన్ కౌశల్ వికాస్ ద్వారా దివ్యాంగులకు నైపుణ్య శిక్షణ, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు ద్వారా ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది అని వాటి గురించి వివరించారు. ఈ రెండు కార్యక్రమాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఆధారిత జీవనం వైపు ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ “వినికిడి లోపం గల వ్యక్తులతో సమర్థవంతమైన సంభాషణకు సంకేత భాష (ప్రత్యేక భాష) కీలకమైన సాధనమని, అయితే సాధారణ ప్రజల్లో సంకేత భాషపై అవగాహన కల్పించుట కొరకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రాథమిక సంకేత భాష బోధనకు జిల్లా విద్యా శాఖాధికారి సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.వినికిడి లోపం గల వ్యక్తులతో సాధారణ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ఇతర వర్గాలు సులభంగా సంభాషించగలిగేలా ప్రాథమిక సంకేత భాషపై అవగాహన కల్పించడం ద్వారా సమగ్ర సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.వినికిడి లోపం ఒక అడ్డంకి కాకుండా, ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు మరియు గౌరవంతో జీవించే హక్కు ఉందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా.బి.రాజా రెడ్డి, డా.అప్పయ్య మరియు మెడికవర్ హాస్పిటల్, హంటర్ రోడ్ వారి సహకారంతో ఈ.ఎన్.టి., ఆడియోమెట్రీ, కంటి సంబంధ, మధుమేహ, జనరల్ ఫిజిషియన్, దంత, రక్త సంబంధ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు సంబంధిత మందులు అందించడం జరిగింది.

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు: బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి)



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో తూర్పు కమాన్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, వ్రాజజ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (+ఎ=) హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూస్వాములు, రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ఐలమ్మ పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడెపు నాగరాజు, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున, రంగమోహన్, మేకల మహేష్, రమణ, కూకట్‌పల్లి రజక సంఘం అధ్యక్షుడు బాలరాజు తదితర రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా

రవీంద్రభారతిలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
సెప్టెంబర్ 26 న్యూస్

తెలంగాణ వీరనారి, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. భూస్వామ్య అణచివేతకు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు.ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యసాహసాలు నేటి తరానికి, ముఖ్యంగా మహిళలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చూపిన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు.

జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన నడిగూడెం కళాశాల విద్యార్థులు

నడిగూడెం, సెప్టెంబర్ 26
మీడియా టుడే:



వరల్డ్ టూరిజం డే ను పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో డాక్యుమెంటరీ విభాగంలో నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఉమామహేశ్వరి రూపొందించిన ఉండ్రుగొండ గిరి దుర్గం పై ప్రదర్శించిన డాక్యుమెంటరీ ఉత్తమ డాక్యుమెంటరీగా జిల్లాలో ప్రథమ బహుమతికి ఎంపికైంది. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఇంటర్ విద్యాధి గారి సులోచన రాణి చేతులమీదుగా కళాశాల విద్యార్థులు ఉమామహేశ్వరి ,మానస గైడ్ లెక్చరర్ కొల్లు శ్రీనివాసు బహుమతిని అందుకున్నారు .జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది: ఎస్పై తేజస్విని



నడిగూడెం, సెప్టెంబర్ 26.మీడియా టుడే:

మండల కేంద్రంలో గల యాదవ సమితి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్పై తేజస్వినిప్రారంభించారు.ఈ సందర్భంగా భక్తులు అన్నదానంలో. పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు..ఎస్పై తేజస్విని మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. భక్తులు, నిర్వాహకులు సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు దున్న మనీషా, యాదవ సమితి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ దివాకర్ టిఎస్

అసైన్మెంట్ భూములకు పట్టాలు అందజేయాలి.

ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు

మీడియా టుడే ఎర్రుపాలెం:



ఖమ్మం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలను అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి తో కలసి మండల పరిధిలోని మొలుగుమాడ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించిన రీసెర్వే వివరాలు డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. మండలంలో మొదటి విడతగా ఐదు గ్రామాల్లో చేపడుతున్న భూ సర్వే పంచనామా పత్రాలు కంప్యూటర్, డేటా ఎంట్రీ విధానము పరిశీలించారు. అనంతరం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు.ఈ క్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండలంలోని పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ముఖ్యంగా మామునూరు రెవిన్యూ లోని అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని అదేవిధంగా ఎర్రుపాలెంలోనే రైల్వే గేట్ వద్దనుండి జమలాపురం ఆర్చి వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్ నిర్మాణం పనులు చేయించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయం పరిధిలో అంబేద్కర్ సెంటర్ దృష్టిలో ఉంచుకొని డ్రింకింగ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆయనకు విన్నవించారు.మరో కీలకమైన కొత్తపాలెంలోని తీపి చెరువు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్,ఆర్ ఐ రవికుమార్, కార్యాలయం సిబ్బంది,నాయకులు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు

జిల్లెలగూడలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం: అందెల శ్రీరాములు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
సెప్టెంబర్ 26 న్యూస్ :

జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెలగూడ 60వ డివిజన్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు చందన చెరువు సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జి, రాష్ట్ర నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ఒక చైతన్య స్ఫూర్తిని కలిగించిన గొప్ప నాయకురాలని అన్నారు. ఆమె పోరాటం కేవలం తన కుటుంబం, తన వర్గం కోసమే కాకుండా వెట్టిచాకిరీ లేని సమాజం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాగిన పోరాటమని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఐలమ్మ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.జయంతి కార్యక్రమానికి ఆహ్వానించిన బెడుగం ఆనంద్ కుమార్, జిల్లెలగూడ రజక అభివృద్ధి సంస్థ 1, 2 కమిటీ సభ్యులతో కలిసి చాకలి ఐలమ్మకు నివాళులర్పించడం సంతోషంగా ఉందని శ్రీరాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు సుల ప్రభాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు గౌరీ శంకర్, సీనియర్ నాయకులు గడ్డం జగన్, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, ఆవుల సత్తయ్య, కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, నర్రా రవీందర్, గీతా రెడ్డి, వంటేరు నరసింహా రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, నాగేశ్వర్ రావు, ప్రసాద్, కృష్ణ, లింగస్వామి, శ్రీను, అంజయ్య, శ్రీనివాస్, దశరథ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో ది చెన్నై షాపింగ్ మాల్ 9వ మెగా ఎగ్జిబిషన్ సేల్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి)

హైదర్‌నగర్‌లో ది చెన్నై షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 9వ మెగా ఎగ్జిబిషన్ సేల్‌ను ప్రముఖ సినీ నటి హెబ్బా పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ఆమె సందర్శించారు. ప్రదర్శనలో ఉంచిన ఆకర్షణీయమైన చీరలు, డ్రెస్ మెటీరియల్స్, రెడీమేడ్ దుస్తులు, లేటెస్ట్ ఫ్యాషన్ కలెక్షన్లను పరిశీలించారు.ఈ సందర్భంగా హెబ్బా పటేల్ మాట్లాడుతూ.. మహిళలు, పురుషులు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఎంపిక చేసిన చీరలు, డ్రెస్ మెటీరియల్స్, రెడీమేడ్ వస్త్రాలు, ట్రెండీ ఫ్యాషన్ కలెక్షన్లను ఆకర్షణీయమైన తగ్గింపు ధరలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులు, ప్రత్యేక ఆఫర్లు, అందుబాటు ధరలతో వినియోగదారులకు మంచి షాపింగ్ అనుభూతిని అందించేలా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 8 వరకు ఈ మెగా ఎగ్జిబిషన్ కొనసాగనున్న నేపథ్యంలో నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

న్యాయవిద్య పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

నడిగూడెం, సెప్టెంబర్26. మీడియా టుడే:



న్యాయవిద్యపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు శనివారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు న్యాయవిద్య అభ్యసించేందుకు పలు విశ్వవిద్యాలయాలు అందుబాటులో ఉన్నాయని ప్రత్యేకంగా ప్రవేశ పరీక్ష రాసి విద్యార్థులు న్యాయవిద్యనుభ్యసించవచ్చని పేర్కొన్నారు. ఈ యొక్క అవగాహన సదస్సులో న్యాయ కళాశాల విద్యార్థులు నైనిక, సుమేధ, శ్రేయంషి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డివిజన్ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు

ఖైత్లాపూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):



ఖైత్లాపూర్ డివిజన్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా కన్వీనర్ వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ కూకట్‌పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో కొడిచెర్ల మహేందర్, గండ్లోళ్ల సతీష్ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదర్‌నగర్‌లో యువతి అదృశ్యం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):



హైదర్‌నగర్ మిత్ర హిల్స్‌లోని సాయి కృప రెసిడెన్సీలో నివసిస్తున్న 28 ఏళ్ల బినియా ఝాన్సీ అదృశ్యమయ్యారు. శనివారం ఉదయం సుమారు 7:50 గంటలకు ఇంటి నుంచి ఒంటరిగా బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు సీసీటీవీ పరిశీలించి, బంధువులు, స్నేహితులను ఆరా తీసినా ఆచూకీ లభించలేదు.ఆమె 5 అడుగుల 5 అంగుళాల ఎత్తు, తెల్లని ఛాయ, బ్లాక్ టాప్, గ్రీన్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కుడి చేతిపై ప్రమాదం కారణంగా కుట్లు వేసిన గుర్తులు ఉన్నాయి.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు మహిళ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేసు దర్యాప్తు అధికారి హెచ్‌సీ వి. సంగయ్య.

మర్కూక్ లో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి

మండల రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు



మర్కూక్ సెప్టెంబర్ 26మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో తెలంగాణ వీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు పాపోల్ల రాజు ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాపోల్ల రాజు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాన్య మహిళ కాదు తెలంగాణ సాయుధ పోరాటంలో దేశ్ ముఖ్ లు రజాకార్ల గుండెల్లో నిద్రపోయిన ధీరవనిత తన సొంత భూమిని కాపాడుకోవడం కోసం చేతిలో కర్ర పట్టి నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసిన తొలి మహిళా యోధురాలు ఆమె చూపిన తెగువ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఐలమ్మ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తోడుపునూరి రమేష్,సతీష్ గౌడ్,మాధవరెడ్డి, అంజిరెడ్డి,మహేష్,బాబు,హరి, లింగం శేఖర్,బాలకృష్ణ,రజక సంఘ సభ్యులు కర్రోళ్ల కర్ణాకర్, ఎర్రోళ్ల మల్లేశం,తులసి కర్ణాకర్, బాలరాజు, శేఖర్, గణేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ టి యు 80 వసంతాల వైభవోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



చిలుకూరు సెప్టెంబర్ 26 (మీడియా టుడే-:)

ఈనెల 27 ఆదివారం నాడు హైదరాబాదులో జరిగే ఎస్ టి యు 80 వసంతాల వైభవోత్సవాలకి మండలానికి సంబంధించిన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని మండల అధ్యక్షులు సురగాని లింగయ్య, పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే ఉపాధ్యాయుల హక్కుల కోసం ఏర్పడ్డ సంఘం ఎస్టీయూ అని... ఎస్టియు జరిపిన అనేక ఉద్యమాలతోనే ఉపాధ్యాయులకి మేలు జరిగే ఎన్నో జీవోలు పిఆర్సిలు డిఏలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు... ఈ సందర్భంగా వారు చిలుకూరు మండలంలోని పలు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిపారు... ఇంకా ఈ కార్యక్రమంలో గుండు ఆదినారాయణ బాల బోయిన పవన్ ఎలగొండ శ్రీనివాస్ మాదా సామ్సన్ శ్యామ్ సుందర్ గురువారెడ్డి అనంత రామారావు కొండా...

క్రైస్తవ శ్మశానవాటికకు సౌకర్యాలు కల్పించాలి

- పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కమిషనర్‌కు వినతి

- రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26:



చిల్కానగర్ డివిజన్‌లోని క్రైస్తవ శ్మశానవాటికలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మండముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. శ్మశానవాటికలో సౌకర్యాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిషనర్‌ను పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో రాజేష్ ముదిరాజ్ సన్మానించారు. అనంతరం శ్మశానవాటిక సమస్యలను వివరించగా, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొంపల్లి బాల్‌రాజ్, ఆగం రెడ్డి, రఫీక్, మంచాల రఘు, వల్లపు శ్రీకాంత్ యాదవ్, బలరాం, లోకయ్య, కిరణ్, మారపాక నాగయ్య, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల పనులపై సబ్ కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- శాఖల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని సూచన



భద్రాచలం,సెప్టెంబర్26(మీడియా టుడే):

గోదావరి పుష్కరాలకు సంబంధించి భద్రాచలంలో కొనసాగుతున్న పనులను సబ్ కలెక్టర్ మైనాల్ శ్రేష్ట శనివారం పరిశీలించారు. ఆలయ ఈఓ, డీఎస్పీతో పాటు ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు చేపడుతున్న పనుల వివరాలను సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పుష్కరాల అవసరాలకు అనుగుణంగా పనులను శాఖల మధ్య సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భద్రాచలం సహా ముఖ్యమైన పుష్కర ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి, ఘాట్ల పనులపై ప్రభుత్వం దృష్టి సారించింది.పనుల నాణ్యతను పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ సూచించారు.

గణనాథుడి మండపంలో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు


- రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26:

చిల్కానగర్ డివిజన్ పరిధిలోని మర్రిచెట్టు వద్ద డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి మండపాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ పరమేశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డిపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని రంగారెడ్డిపల్లి వద్ద జాతీయ రహదారి-167పై శనివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో బొలెరో వాహనం డివైడర్‌ను ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకింది. ఈ ప్రమాదంలో మహబూబ్‌నగర్ మార్కెట్‌కు చెందిన చేపల వ్యాపారి సిద్దు (32) అక్కడికక్కడే మృతి చెందాడు. హన్వాడ మండలం పలెమోని కాలనీకి చెందిన పలెమోని రమేష్, మహమ్మదాబాద్ మండలం చౌదర్‌పల్లి తండాకు చెందిన రాహుల్ తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన చికిత్స కోసం రమేష్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది పైలట్ చాంద్‌పాషా, ఈ.ఎం.టి. జానమ్మ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):

తెలంగాణ వీరనారి, ధీర మహిళ చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి సమాజానికి ఎప్పటికీ ఆదర్శమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చాతలో ఐలమ్మ జయంతి వేడుకలు



కుభీర్ సెప్టెంబర్ 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

మండలంలోని చాత గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన పోరాటాన్ని, సామాజిక సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాజుల దేవెందర్, మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు పూజారి లక్ష్మణ్, ఉపసర్పంచ్ దార్కొజి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కట్ట సుభాష్, ఉపాధ్యాయులు దెశెట్టి వెంకటేశ్వర్, విరేష్, పంచాయతీ కార్యదర్శి సాయినాథ్, కారోబారి చిన్నన్న, అభిలాష్, రజక సంఘం సభ్యులు భూమేష్, అంజయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, భూమయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గోపాలనగర్‌లో ఘనంగా వినాయక ఉత్సవాలు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గం గోపాలనగర్ అసోసియేషన్ మరియు జనసేన నాయకుల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జ్, జాయినింగ్ కమిటీ కన్వీనర్ శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రేమ్ కుమార్‌కు నిర్వాహకులు, జనసేన నాయకులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. భక్తులు, స్థానికుల సమక్షంలో వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా, నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26:

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్‌లో చాకలి ఐలమ్మ జయంతి

ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26:

రామంతపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలతో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, రజక సంఘం నాయకులు, సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

గురువు చేతిలోనే భావి తరాల భవిష్యత్తు

విద్యార్థులను జ్ఞానంతో పాటు విలువలతో తీర్చిదిద్దాలి: డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(పన్నాల వివేకానంద రెడ్డి)
మీడియా టుడే (సెప్టెంబర్ 26):

ఒక మంచి ఉపాధ్యాయుడు చెప్పే పాఠం తరగతి గది గోడలను దాటి సమాజ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి ఆలోచనలు, నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతను నేర్పినప్పుడే విద్యకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని కేసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని కేఆర్‌కే రెడ్డి డీఎడ్ కళాశాల, డాక్టర్ వైఎస్ఆర్ డీఎడ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'ఎడ్యుకేషనల్ ప్రీచర్ డే' (గ్రాడ్యుయేషన్ డే) వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ కేశవ నారాయణ రావు గౌరవ అతిథిగా హాజరయ్యారు. పాఠం చెప్పేవారే.. జీవితాన్ని తీర్చిదిద్దేవారు: జ్ఞానం లేని చోట అజ్ఞానం పెరుగుతుందని, విద్య ద్వారా ఆ అంధకారాన్ని తొలగించవచ్చని డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి లక్ష్యాలను సాధించే దిశగా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థి విజయమే ఉపాధ్యాయుడి అసలైన విజయం అనే భావనతో ప్రతి గురువు పనిచేయాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని, వారు నేర్చుకున్న జ్ఞానం వ్యక్తిగత ప్రయోజనాలకే కాకుండా ప్రజా సంక్షేమానికి ఉపయోగపడేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే మానవీయ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యకు విలువలు జోడిస్తేనే వికాసం:

కళాశాల చైర్మన్ రాధాకిషన్ రెడ్డి మాట్లాడుతూ,... పుస్తక పరిజ్ఞానంతో పాటు విద్యార్థుల్లో నైతికత, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ పెంపొందించడమే తమ విద్యాసంస్థల లక్ష్యమన్నారు. సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ సాంభారెడ్డి, జ్యోతి, అధ్యాపకులు దీపిక, అనురాధ, ఎల్లేశ్వర్ రావు, లక్ష్మి, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డీఎడ్ పట్టా చేతిలో.. సమాజ నిర్మాణం భుజస్కంధాలపై అన్న భావనతో కొత్తగా పట్టభద్రులైన విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టాలని కార్యక్రమం సందేశమిచ్చింది.

తెలంగాణ పోరాట జ్యోతి,వీరనారి చాకలి ఐలమ్మ

మేకల మల్లి బాబు యాదవ్



నాయకులు శీలం పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, వడ్డెర సంఘం నాయకులు తురక బిక్షం చల్ల మల్లయ్య, ఓబీసీ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, చింతలపెద్ద వెంకయ్య,బాధావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే ఖమ్మం(అర్బన్)

ఖమ్మం : భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటం చేస్తే,తెలంగాణ కోసం వీరనారి చాకలి ఐలమ్మ,దొడ్డి కొమరయ్య లాంటి వారు చేసిన అసాధారణ పోరాట ఫలితంగానే నేడు మనం తెలంగాణ ఫలితాలు అనుభవిస్తున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. పండితాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీసీ కులాల ప్రతినిధుల సమక్షంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ నిజాం నిరంకుశ పరిపాలనలో గ్రామాలలో దొరలు భూస్వాములు దేశముఖ్ లు ప్రజలను,మహిళలను బానిసలుగా చేసి వెట్టి చాకిరి పేరుతో ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ,రైతుల భూములను అక్రమంగా లాక్కొని, ఉచితంగా పనులు చేయించు కుంటున్న ఆ రోజులలో అందరూ భయపడి ఊరుకున్నారు కానీ తనకున్న 4ఎకరాల భూమిని ఇవ్వనని చావనైన చస్తాను గాని భూమి ఇవ్వనని, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరల అహంకారానికి వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసిన చాకలి ఐలమ్మకు మద్దతుగా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీల సహకారంతో తిరుగుబాటు చేశారు. ఐలమ్మకు చదువు లేకపోయినా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసింది. భూమి మనది, శ్రమ మనది, పంటమన్నది. అనుభవించేది పాలించేది దొరలా అని ప్రశ్నించే మొదటి గొంతుక అయింది చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సమాజంలో జరిగే ప్రతి అన్యాయానికి ఒక మహిళగా ఆమె ఒక్కతే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ముదిరాజ్ సంఘం మండల

తెలంగాణ ఆడబిడ్డల ధైర్యానికి ప్రతీక ఐలమ్మ

- హక్కుల కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ స్ఫూర్తిదాయకం



భైంసా సెప్టెంబర్ 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను భైంసా పట్టణంలో రజక సంఘం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్రాంతి భవనం ఎదుట ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి నాయకులు, సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు స్ఫూర్తిదాయకమన్నారు. నిజాం పాలన కాలంలో విసునూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి తన నాలుగు ఎకరాల భూమిని లాక్కోవాలని ప్రయత్నించగా, భూమి కోసం ఐలమ్మ ధైర్యంగా ఎదిరించి పోరాడారని తెలిపారు. భర్త మృతి చెందినా, కుమారుడు జైలులో ఉన్నా ఆమె వెనక్కి తగ్గకుండా తన హక్కు కోసం పోరాడారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చిందని, 'భూమి దున్నేవాడిదే' అనే నినాదానికి ఆమె పోరాటం పునాదిగా నిలిచిందన్నారు. సాధారణ మహిళగా ఉంటూనే దొరల ఆధిపత్యాన్ని ఎదిరించి, హక్కుల కోసం పోరాడే తెగువను సమాజానికి చాటిచెప్పారని కొనియాడారు. భూమి కేవలం ఆస్తి కాదని, ఆత్మగౌరవానికి ప్రతీక అని ఐలమ్మ నిరూపించారని అన్నారు. ఐలమ్మ జయంతిని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మహేష్‌బాబు అన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యం, న్యాయం కోసం నిలబడే గుణాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాలోడ్ శ్రీనివాస్, చింతపండు మహేష్, రాహుల్, హిందూ ఉత్సవ సమితి సభ్యులు తాడేవర్ సాయినాథ్, గాలి రాజన్న, దళిత సంఘాల నాయకులు యశ్వంత్ బాన్సోడే, హౌజేకర్ ప్రకాష్, మున్నూరు కాపు సంఘం నాయకులు లంక గంగాధర్, పద్మశాలి సంఘం నాయకులు సత్యనారాయణ, రజక సంఘం నాయకులు సుంకేట శ్రీనివాస్, సాయినాథ్, భూమన్న, సాయి, బాబు, అన్నాబాహు సాటే కమిటీ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్, ఏంఎస్ఎస్ జిల్లా నాయకులు గాడేకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లోకి చొరబడి తలుపులు ధ్వంసం చేసి బెదిరింపులకు గురి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

గీసుకొండ ఇన్‌స్పెక్టర్ డి. విశ్వేశ్వర్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
గీసుకొండ, సెప్టెంబర్ 26

మండలం లోని ఆదర్శనగర్‌లో తెల్లవారుజామున ఇంటి తలుపులు పగులగొట్టి,అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరించిన ఘటనపై గీసుకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదర్శనగర్‌కు చెందిన శివరాత్రి రాజమ్మ మేనకోడలు రమ్యకు సుమారు 11 ఏళ్ల క్రితం జాన్పాకకు చెందిన శివరాత్రి రాజుతో వివాహం జరిగింది. వీరికి 10 ఏళ్ల కుమార్తె ప్రణవి ఉంది. గత రెండు నెలలుగా భార్యాభర్తల మధ్య విభేదాలు ఉండటంతో రమ్య తన కుమార్తెతో కలిసి రాజమ్మ ఇంట్లో ఉంటోంది. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున సుమారు 3:30 గంటలకు శివరాత్రి రాజు మరికొందరితో కలిసి రాజమ్మ ఇంటి వద్దకు వచ్చి తలుపులు కొడుతూ, అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం బీరు సీసాలు విసిరి ఇంటి తలుపులు, పక్కనే ఉన్న అద్దాన్ని ధ్వంసం చేసి,తలుపులు తీయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు తెలిపారు. భయాందోళనకు గురైన రాజమ్మ చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వగా, వారు అక్కడికి చేరుకునేలోపే నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ ఇన్‌స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న సాల్వేర్ అశోక్

గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం

అందజేసిన మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్




యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 26: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రానికి చెందిన గోర్ల నాగరాజు గ్రామపం చాయతీ కార్మికునిగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని రామన్నపేట మాజీ ఎంపీటీసీ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్వేరు అశోక్ శనివారం సందర్శించి పరామర్శించారు. అనంతరం 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్,నాయకులు జెల్ల వెంకటేష్,బొడ్డు సురేందర్ రావు,వార్డు సభ్యులు కొమ్ము రామస్వామి,గాదె మల్లయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధిపై ఓఎస్‌డీతో ఎమ్మెల్యే భేటీ

పేదల వైద్య సహాయంపై చర్చించిన బండారి లక్ష్మారెడ్డి

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26



: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద జారీ చేసే వైద్య చికిత్స అనుమతి పత్రాలకు సంబంధించిన అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి ప్రత్యేక విధుల అధికారి వేముల శ్రీనివాస్‌ను కలిశారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం అవసరమైన అనుమతి పత్రాల మంజూరు, దరఖాస్తులు, సంబంధిత సమస్యలపై చర్చించారు. అర్హులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వైద్య సహాయం పొందే ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాక్షి విలేకరి ఆదిమూలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ అర్బన్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా ఈ సి సి ఈ దినోత్సవం మరియు వయోవృద్ధుల వారోత్సవాలు.



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 26 :

కరీంనగర్ అర్బన్ ఐ సి డీ ఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోతిరాంపూర్ సెక్టార్ పద్మశాలి స్ట్రీట్ అంగన్‌వాడీ కేంద్రశీ లో ఇ సి సి ఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) దినోత్సవాన్ని మరియు వయోవృద్ధుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సి డి పి వో కవిత మాట్లాడుతూ చిన్నారులలో చిన్న వయస్సు నుంచే అభ్యాసన సామర్థ్యాలు, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు మరియు పాఠశాల సిద్ధతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేస్తున్నాం అని అన్నారు . అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు మరియు తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పాటలు, రైమ్స్, చిత్రలేఖనం, పాత్రధారణ, సంగీత వాయిద్యాలు తదితర సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లలు అంగన్వాడీ లో చేరిన తర్వాత కొత్త వాతావరణానికి సులభంగా అలవాటు పడేలా తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సూచించారు. వయోవృద్ధులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మరియు పోషణ మేలా నిర్వహించి ఉత్తమ వంటలు చేసిన వారికి బహుమతి ప్రధానం చేశారు . యాంసాని అమృతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు యాంసాని ప్రవీణ్ , శ్రీనివాస్ పద్మశాలి స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రానికి ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ డొనేషన్ చేశారు . ఈ కార్యక్రమాలను సి డి పి వో కవిత, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఎస్ అరుణ, డాక్టర్ రాజ్ కుమార్, బి సి సతీష్, హెల్త్ సూపర్వైజర్ మాక్ బేగ్, ఎ ఎన్ ఎమ్ పుల్లమ్మ అంగన్‌వాడీ టీచర్లు వనజ, పద్మ,ఆయాలు , తదితరులు పాల్గొన్నారు .

చిలుకనగర్‌లో చాకలి ఐలమ్మ జయంతి

ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 26:

చిలుకనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ ఇన్‌ఫ్రాటెక్ సంస్థతో నాకు ఎలాంటి సంబంధం లేదు: ఆరెకపూడి గాంధీ వివరణ



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సాహితీ ఇన్‌ఫ్రాటెక్ సంస్థతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 2018లో కార్యాలయ స్థలం కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో తన బ్యాంకు ఖాతా నుంచి సదరు సంస్థకు రూ. 2.1 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. అయితే సంస్థ స్థలాన్ని కేటాయించలేకపోవడంతో, చెల్లించిన రూ. 2.1 కోట్లు తిరిగి తన బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు వెల్లడించారు. ఈ లావాదేవీలన్నీ బ్యాంకింగ్ మార్గంలోనే జరిగాయని, సంబంధిత బ్యాంకు లావాదేవీల రికార్డులు, అవసరమైన ఆధారాలను విచారణలో సమర్పిస్తానని పేర్కొన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, విచారణలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆరెకపూడి గాంధీ తెలిపారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: సీనియర్ సివిల్ జడ్జి

వెలిదండలో న్యాయ విజ్ఞాన సదస్సు



గరిడేపల్లి:సెప్టెంబర్ 26: మీడియా టుడే:

ఈ రోజు మండల న్యాయ సేవా అధికార సంస్థ, హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యామసుందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నక్కా శ్యామసుందర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతికతను చెడు మార్గాలకు కాకుండా మంచి కోసం, సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, గరిడేపల్లి మండల ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, అడ్వకేట్ చెన్నగాని మహేష్, మలిదశ ఉద్యమకారుల జే.ఏ.సీ. కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, హుజూర్‌నగర్ కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదానాయక్, లీగల్ సర్వీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నగాని రామయ్య, వార్డు సభ్యులు ములకపల్లి నాగరాజు, కోర్టు సిబ్బంది జంగం నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళలపై వివక్షత సమాజ అభివృద్ధికి నిరోధకం

ఐకేపీ జిల్లా మేనేజర్ బెనర్జీ.



సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 26, మీడియా టుడే

నేటి ఆధునిక సమాజంలో మహిళలు ఇంకా జెండర్ వివక్షతను ఎదుర్కొంటున్నారంటే ఆది సమాజ అభివృద్ధి నిరోధకంగా ఉంటుందని ఇందిరా క్రాంతి పథకం సూర్యాపేట జిల్లా మేనేజర్ బెనర్జీ అన్నారు. శనివారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో మహిళా జెండర్ వివక్షతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మహిళలు ఏ రంగంలో పని చేస్తున్న వారిపై జెండర్ వివక్షత ఉండ కూడదన్నారు. మహిళలు, ఉద్యోగినులు, విద్యార్థినిల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, వారిని చులకన చేసిన కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో మహిళా సంఘాలసభ్యులు పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఐకెపి ఏపీఎం అనురాధ, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కళ్యాణి, సీసీ నర్సయ్య, అకౌంటెంట్ సుజాత సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలే ప్రథమం.. ప్రతినిత్యం అందుబాటులో ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్

మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 26



ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలతో క్యాంప్ కార్యాలయంలో భేటీపేట్‌బ షీరాబాద్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటమే తమ బాధ్యత అని, ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం

ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్‌దే: మాజీ మంత్రి హరీశ్‌రావు



గజ్వేల్, సెప్టెంబర్ 26 మీడియా టూ డే

భూమి కోసం భుక్తి కోసం ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం మహిళా శక్తికి ఆత్మగౌరవానికి సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.గజ్వేల్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట చరిత్రను వారు గుర్తు చేసుకున్నారు.నిజాం కాలంలో భూస్వామ్య దోపిడీ వెట్టి చాకిరీ వంటి అణచివేతలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. తన భూమి పంటను కాపాడుకోవడంతో పాటు అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆమె ధైర్యంగా పోరాడారని ఆమె జీవితం నేటి తరానికిస్ఫూర్తిదాయకమన్నారు.చాకలి ఐలమ్మ అంటే ఒక పేరు కాదు ఒక పోరాట స్ఫూర్తి అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని హరీశ్‌రావు అన్నారు.ఐలమ్మ వంటి తెలంగాణ వీరుల చరిత్రను గుర్తించి వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందన్నారు.కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చాకలి ఐలమ్మ భవన్ నిర్మాణానికి రూ.కోటి నిధులు కేటాయించి ప్రత్యేకంగా నిలిచేలా భవనాన్ని నిర్మించారని తెలిపారు. ఐలమ్మ పేరుతో నిర్మించిన ఈ భవనం ఆమె పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. పాండవుల చెరువును కేసీఆర్ ఆధ్వర్యంలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. కొండపోచమ్మ,మల్లన్నసాగర్ ప్రాజెక్టుల ద్వారా గజ్వేల్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కేసీఆర్ కృషి చేశారని అన్నారు.ప్రస్తుతం గోదావరి నదిలో నీరు వృథాగా వెళ్తున్నా ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో వేసిన రోడ్లు దెబ్బతిన్నా కనీసం ప్యాచ్‌వర్క్ చేయడం లేదన్నారు.జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రులను నిర్మించి పేదలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేసినప్పటికీ, ప్రస్తుతం వైద్యులు,మందుల కొరతతో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి దారుణంగా మారిందని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో నిర్మించిన భవనాలు అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని, కనీసం వాటికి సున్నాలు వేసే పరిస్థితి కూడా లేదని హరీశ్‌రావు విమర్శించారు.చాకలి ఐలమ్మలాంటి ధైర్యశాలి మహిళల పోరాట చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కల్యాణకర్ పద్మాబాయి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు నావాజ్ మీరా,మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి,ర్యాగల దుర్గయ్య, కౌన్సిలర్లు కప్ప మమత, గోలి మమత,మురళి,అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల స్వప్న సురేష్, మామిడి శ్రీధర్, కనకసేన, గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం ప్రధాన కార్యదర్శి రాంగారి శ్రీధర్,గజ్వేల్ రజక సంఘం గౌరవ అధ్యక్షుడు శివ రాజయ్య, అధ్యక్షుడు ఎల్లన్నగారి రాములు,ఎర్రవాడ బాలకృష్ణ,ఎర్రవాడ నాగరాజు, ఎల్లన్నగారి మల్లయ్య, శంబుగారి కనకయ్య, రామగారి ప్రవీణ్, ఎర్రవాడ వెంకటేశం, ఎర్రవాడ భిక్షపతి, ఎర్రవాడ తిరుపతి, ఎర్రవాడ స్వామి తదితర రజక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వెళ్తున్న సిద్దిపేట జిల్లా జట్టు

క్రీడాకారులకు అభినందనలు తెలిపిన కేడం లింగమూర్తి

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం,సెప్టెంబర్ 26:

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి శనివారం హుస్నాబాద్ మార్కెట్ యార్డులోని కబడ్డీ శిక్షణ కేంద్రానికి వెళ్లి జట్టు సభ్యులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలి అని లింగమూర్తి గారు కోరుకుంటున్నాడు.ఎంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తున్నామని కేడం లింగమూర్తి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కేడం లింగమూర్తి సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, సమయపాలన, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని వివరించారు. క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ జట్టు సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు అవసరమైన వైద్యపరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్‌లు కృష్ణ, గద్దల రమేష్, నాయకులు మహేందర్,తదితరులు పాల్గొన్నారు.....



అక్టోబర్ 4న పద్మశాలి ఇంజనీర్స్ డే వేడుకలు

అఖిల భారత పద్మశాలి ఇంజనీర్స్ విభాగ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 26

హైదరాబాద్,అఖిల భారత పద్మశాలి ఇంజనీర్స్ విభాగ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4న ఆదివారం నారాయణగూడ రాజ్‌మొహల్లాలోని పద్మశాలి భవన్‌లో పద్మశాలి విద్యార్థులు, ఉద్యోగుల కోసం కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం, విదేశీ విద్యపై కౌన్సెలింగ్, గ్రూప్ డిస్కషన్స్, మాక్ ఇంటర్వ్యూలు పై ఒకరోజు ఉచిత అవగాహన సదస్సు, ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించనున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య తెలిపారు. శనివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మసున మోహన్ నారాయణ, చిలుకూరి చంద్రమౌళి, చింతకింది విజయ ప్రసాద్, కస్తూరి శ్రీనివాసులు తో కలిసి ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ (టెక్నికల్/నాన్-టెక్నికల్) చదువుతున్న పద్మశాలి విద్యార్థులు, ఉద్యోగులు ఈ సదస్సు లో ఉచితంగా పాల్గొనవచ్చని వారు తెలిపారు. హాజరైన వారికి సర్టిఫికెట్లు,ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఎస్ఈఓ, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లను నేరుగా సమర్పించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఆసక్తిగల అభ్యర్థులు షషష.జూఫుఎఫుంష్ణుశ్రీఅవఅస్త్రఅఅవవతీం.ఎశీఎ వెబ్‌సైట్ ద్వారా ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 99661 47920 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

ప్రాణాలు తీసే గుంత పట్టించుకోని అధికారులు!

కొనాపూర్ స్టేజీ వద్ద వాహనదారుల నరకయాతన

గజ్వేల్ సెప్టెంబర్ 26 మీడియా టూ డే

గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి – అక్కారం ప్రధాన రహదారిపై కొనాపూర్ స్టేజ్ వద్ద ఏర్పడిన భారీ గుంత ప్రమాదకరంగా మారింది.ఈ ఒక్క గుంత వల్ల నిత్యం వందలాది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

ఈ గుంత గురించి స్థానికులు, వాహనదారులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు మరమ్మతులు చేయాలని, గుంతను పూడ్చాలని వేడుకున్నా ఫలితం లేదు.

మా ప్రాణాలు కావా..?

రోజురోజుకీ గుంత పెద్దదవుతుండటంతో ద్విచక్ర వాహనదారులు బోల్తా పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంత కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.రోడ్డు పన్నులు కడుతున్నాం, మా ప్రాణాలకు విలువ లేదా?” అంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇకనైనా మేల్కోండి..

వర్షాకాలం కావడంతో గుంతలో నీరు నిలిచి మరింత ప్రమాదకరంగా మారింది. వెంటనే అధికారులు స్పందించి ఆ గుంతను పూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, లేని పక్షంలో పెద్ద ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



హరితహారం స్ఫూర్తి ఎక్కడ

పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఏమయ్యాయి?

మొక్కలకు నీళ్లివ్వరు.. నిర్వహణ చేయరు.. తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నా పట్టించుకోరా?

మల్లంపల్లి మండలంలోని అన్ని వనాలు, క్రీడా ప్రాంగణాలపై సమగ్ర విచారణ జరపాలి: మెర్గు రాజు



మల్లంపల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):

పల్లెల్లో పచ్చదనం పెంచుతామని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తామని ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నేత మెర్గు రాజు డిమాండ్ చేశారు.ప్రకృతిని కాపాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచాలనే ఉద్దేశంతో గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం హరితహారం వంటి కార్యక్రమాల ద్వారా మొక్కలు నాటడం, పచ్చదనం పెంపు, గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచే చర్యలు కూడా చేపట్టింది.వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను మన ప్రాంతంలోని వర్షపాతం గణాంకాలు కూడా గుర్తుచేస్తున్నాయి. ములుగు జిల్లాలో 2025 జూన్ నుంచి సెప్టెంబర్ 30 వరకు 1,458 మి.మీ. వర్షపాతం నమోదైంది. అయితే 2026లో జూన్ 1 నుంచి సెప్టెంబర్ 25 వరకు వర్షపాతం లోటు కొనసాగుతోంది. సెప్టెంబర్ 10 నాటికి 56% లోటు నమోదైనట్లు ఐఎండి ఆధారిత నివేదిక పేర్కొంది. వర్షపాతం తగ్గడానికి అనేక వాతావరణ కారణాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు వంటి చర్యలను నిరంతరం కొనసాగించడం ఎంతో అవసరం.కానీ ప్రస్తుత ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు కేవలం నామమాత్రంగా కాకుండా క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు కావాల్సిన అవసరం ఉంది. దీనికి మన ఊరిలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనం పరిస్థితి ఒక ఉదాహరణ. సరైన నిర్వహణ లేకపోవడంతో పచ్చదనం కోల్పోయి, నేడు క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంది.ప్రభుత్వం చేపట్టే ప్రతి పర్యావరణ కార్యక్రమం కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా, మొక్కలు నాటడం నుంచి వాటి సంరక్షణ, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ వరకు నిరంతర పర్యవేక్షణతో అమలు చేయాలి. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన మల్లంపల్లి మండలాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ నేత మెర్గు రాజు విజ్ఞప్తి చేశారు.మల్లంపల్లి మండలంలోని పల్లె ప్రకృతి వనాలకు మొక్కలు నాటడం వరకు ఉన్న శ్రద్ధ.. వాటిని బతికించడంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. నీటి సౌకర్యం లేక మొక్కలు ఎండిపోతున్నా, నిర్వహణ సరిగా లేక వనాలు కళ తప్పుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.ఇంకా దారుణంగా, ప్రజలు కుటుంబాలతో ప్రశాంతంగా గడపాల్సిన పల్లె ప్రకృతి వనాలు, యువత క్రీడలు ఆడాల్సిన క్రీడా ప్రాంగణాలు కొన్ని చోట్ల తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయనే ఆరోపణలు ఉన్నా చర్యలు ఎందుకు లేవని మెర్గు రాజు ప్రశ్నించారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ప్రజా వసతులు అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా మారితే బాధ్యత ఎవరిదని నిలదీశారు.“పచ్చదనం గురించి సభల్లో మాట్లాడటం కాదు.. మల్లంపల్లి మండలంలోని పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలకు అధికారులు వెళ్లి చూస్తే అసలు పరిస్థితి తెలుస్తుంది. ఫొటోలకు, ప్రచారానికి కార్యక్రమాలు నిర్వహించడం కాదు.. ఏర్పాటు చేసిన వసతులను కాపాడే బాధ్యత కూడా ప్రభుత్వానిదే” అని మెర్గు రాజు అన్నారు.మండలంలోని ప్రతి పల్లె ప్రకృతి వనం, ప్రతి క్రీడా ప్రాంగణంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నివేదిక బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మొక్కలకు నీరు, వనాలకు రక్షణ, క్రీడా ప్రాంగణాలకు నిర్వహణ కల్పించడంతో పాటు తాగుబోతులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.“ప్రజాధనంతో నిర్మించిన వసతులు ప్రజలకే ఉపయోగపడాలి.. నిర్లక్ష్యంతో పాడైపోయి, తాగుబోతులకు అడ్డాలుగా మారేందుకు కాదు” అని మెర్గు రాజు స్పష్టం చేశారు.

కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్‌లో నిమజ్జనానికి సిద్ధమైన గణనాథుడు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలోని టెంపుల్ బస్‌స్టాప్ వద్ద వీఎం రంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుట్ట రాంబాబు ఏర్పాటు చేసిన గణనాథుడు నిమజ్జనానికి సిద్ధమయ్యాడు.బుట్ట రాంబాబు ఆధ్వర్యంలో 13 రోజుల పాటు విశిష్ట పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా టెంపుల్ బస్‌స్టాప్ వద్దకు వేలాదిమంది యువతీ యువకులు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.గణనాథుడిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా క్యూ కట్టగా, యువతీ యువకులు “బాయ్ బాయ్ గణేశా” అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు. డప్పు చప్పుళ్లు, భక్తుల నినాదాలతో టెంపుల్ బస్‌స్టాప్ పరిసరాలు సందడిగా మారాయి.13 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడిని శోభాయాత్రగా తీసుకెళ్లి నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గణనాథుడిని చివరిసారిగా దర్శించుకునేందుకు కేపీహెచ్‌బీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ సమావేశం లో పాల్గొన్న రఘునాథ్ యాదవ్

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 26:



కరీంనగర్ జిల్లా లో కొత్త యాదవ భవన్ కోసం రూ.50 లక్షలు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరడం జరిగింది. అలాగే గొర్రెలు, మేకలు ప్రమాదాలు, అనారోగ్యం మరియు ఇతర కారణాలతో మృతి చెందడం వల్ల పశు పోషకులు తీవ్రంగా నష్టపోతున్నారని రఘునాథ్ యాదవ్ పేర్కొన్నారు. అందువల్ల పశుపోషకుల ఆర్థిక భద్రతకు గొర్రెలు, మేకలకు బీమా చేయించడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం అందించబోయే బీమా పథకాన్ని యాదవ, కురుమ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు పశుసంవర్ధక ఉ క్రీడ శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి , లైవ్ స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్ , షీప్ అండ్ గోట్ ఫెడరేషన్ చైర్మన్ సరిత , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ గోట్ అండ్ షీప్ చైర్మన్ మల్లేశం యాదవ్ , వైస్ చైర్మన్ శ్రీనివాస్ కురుమ తోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు యాదవ కురుమ ప్రముఖులు, నాయకులు మరియు గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు. అలాగే యాదవ సమాజం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యనే మనిషికి, సమాజానికి అన్నిటికంటే గొప్ప ఆస్తి అని పేర్కొంటూ, తమ పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని యాదవ సోదరులకు పిలుపునిచ్చారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థ, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని ఆమె విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం గడీల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం ప్రతి ఒక్కరిలో చైతన్యం నింపుతుందని అన్నారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, రజక సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:నాగారం సెప్టెంబర్ 26

నాగారం రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగారం డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణపురం కొండల్ రెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, అన్నంరాజు సురేష్, అన్నంరాజు సంజీవ, అన్నంరాజు మాధవ, అన్నంరాజు మాధు, అన్నంరాజు టిల్లు, అన్నంరాజు రాములు, అన్నంరాజు గంగయ్య, అన్నంరాజు శంకరయ్య, అన్నంరాజు మహేష్ , అన్నంరాజు హరిబాబు, అన్నంరాజు నరేష్ , మామిడాల సతీష్ , ఉప్పులేటి రామచంద్రయ్య , అన్నంరాజు గణేష్ , అన్నంరాజు అర్జున్ పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ములుగు సెప్టెంబర్ 26 (మీడియా టుడే):

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ములుగు జిల్లా సంక్షేమ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరవనిత అని కొనియాడారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన తెగువ, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. మహిళా చైతన్యానికి, సామాజిక మార్పుకు చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సమానత్వం, మహిళల హక్కులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేరెళ్ల శంకర్, పరికిరాల రవి, ఎన్నిల్ల మహేందర్, ముంజాల దీక్షిత్, కండకట్ల సారయ్య, బాసాని రామ్మూర్తి తదితర రజక సంఘం నాయకులు, వివిధ వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సంక్షేమ భవన్ కార్యాలయ సిబ్బంది, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉద్యోగులు మేఘగిరి, సరీత, మానస, సుజాత, ప్రతాప్ రత్నాకర్, కుమారస్వామి, జి. గోపాల్‌రావు, నాలుగో తరగతి ఉద్యోగులు, విరేకదారులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ కుట్టు మిషన్లు

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి: ఎంపీ సురేష్‌కుమార్ శేట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్: మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు.నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బాలసదనం వేదికగా మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ సురేష్‌కుమార్ శేట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్ శేట్కర్ హాజరై లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కుట్టు మిషన్లను వినియోగించుకుని ఇంటి పద్దనే ఉపాధి పొందుతూ కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌శెట్టి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

22ఏ జాబితా నుంచి మూడు కాలనీలకు విముక్తి

బీఆర్ఎస్ పోరాటంతో ప్రభుత్వం దిగివచ్చింది.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం- ఎమ్మెల్యే

మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 26

కుత్బుల్లాపూర్: 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేరి ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గాజులరామారం డివిజన్‌లోని కాలనీలకు ఊరట లభించింది. మహాదేవపురం, మల్లారెడ్డి నగర్, చెన్నకేశవ నగర్ కాలనీలను 22ఏ జాబితా నుంచి తొలగించడంతో ఆయా ప్రాంతాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.కాలనీల సమస్య పరిష్కారానికి బీఆర్ఎస్ చేసిన పోరాటం ఫలించిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కృతజ్ఞత సభకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

సభలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన అనంతరం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్, తాగునీరు, మెరుగైన రహదారులు, భూగర్భ డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. కుత్బుల్లాపూర్ ప్రజలు తనను మూడోసారి అఖండ మెజార్టీతో గెలిపించి ప్రజాసేవలో మరింత బాధ్యత అప్పగించారని, నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా, వారి సేవకుడిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుంది

ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఎమ్మెల్యే అన్నారు. 22ఏ జాబితాలో చేరిన కాలనీల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేశామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహాదేవపురం కాలనీ వాసులు యాదవరావు, అడ్వకేట్ రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, అఫ్సర్, సింహాచలం, రంగారావు, పాడి వెంకట్‌రెడ్డి, ప్రవీణ్, రాజ్, గణపతిరాయుడు, భాస్కర్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మల్లారెడ్డి నగర్ వాసులు దయాకర్‌రెడ్డి, సికిందర్‌రావు, హనుమంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సుబ్బిరామిరెడ్డి, శ్యామ్, బ్రహ్మం, కొండలరావు, పాండురంగారావు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.చెన్నకేశవ నగర్ వాసులు సారా శ్రీనివాస్‌గౌడ్, బైరెడ్డి రాజేందర్‌రెడ్డి, కార్తీక్, హరి, నాయుడు, తిరుమలేష్, రవికుమార్, లక్ష్మణరావు తదితరులతో పాటు స్థానిక బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌రామ్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, అంజన్‌గౌడ్, తెలంగాణ సాయి, నవాబ్‌భాయ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి మూడేళ్ల ప్రణాళిక

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై సర్పంచులకు అవగాహన

విబిజి రాంజీ పథకం పనుల ఎంపిక, అమలుపై అధికారుల సూచనలు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ సెప్టెంబర్ 26

గ్రామాల అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లేందుకు వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వచ్చే మూడేళ్లలో గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ముందుగానే గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులు సూచించారు. వివిజి రాంజీ పథకం కింద చేపట్టే పనుల ఎంపిక, అమలు విధానం, గ్రామాల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రణాళికలో చేర్చే అంశాలపై వివరించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలకు సంబంధించిన అవసరాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందే నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేలా ముందస్తు ప్రణాళిక అవసరమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆరు మండలాల సర్పంచులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో నందివనపర్తి జోరు జిల్లాస్థాయికి నలుగురు!



యాచారం, సెప్టెంబర్ 26(మీడియా టుడే);

క్రీడా మైదానంలో పీఎం శ్రీ నందివనపర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సత్తా చాటారు.ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీఠ్‌లో నిర్వహించిన మా+భీ జోనల్ లెవెల్ కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అండర్-14 వాలీబాల్‌లో కే. శ్రీరామ్, కబడ్డీలో ఎం. విష్ణు, అండర్-17 వాలీబాల్‌లో వై. అఖిల్, కబడ్డీలో ఎన్. అజయ్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రతిభపై ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ శాస్త్రి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.క్రీడల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయిలోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్ రాథోడ్, తెలుగు పండితులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజానికి చాకలి ఐలమ్మ ఆదర్శమూర్తి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):



నేటి సమాజానికి వీరనారి చాకలి ఐలమ్మ ఎంతో ఆదర్శమని గండీడ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భగవంతురెడ్డి అన్నారు.చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా శనివారం గండీడ్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం నవాబులు, రజాకార్లు భూమి శిస్తు కోసం సామాన్య ప్రజలపై రకరకాల జులుంలు చేసి హింసించగా, వారి చెర నుంచి భూమి కోసం, గుత్తేదార్ల వెట్టి చాకిరి విముక్తి కోసం ఎంతగానో కృషి చేసిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని శోభాయాత్రలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 26 న్యూస్



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ, రోడ్ నంబర్-2లో శివాజీ మహారాజ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథుని శోభాయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్న ఈ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై గణనాథుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ తలాటి రమేష్ నేత, ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పిడి లింగస్వామి గౌడ్, అక్బర్, పెద్దపూర సైదులు, నాగేష్ నేత, నబీ, సుధాకర్ రెడ్డి, నాగరాజు, ఖలీమ్, వినయ్, పృథ్వీ, జంగారెడ్డి, వల్లీ శర్మ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.అలాగే శివాజీ మహారాజ్ మిత్ర మండలి ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని శోభాయాత్రను విజయవంతం చేశారు.

లాండ్రీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి



సూర్యాపేట / హుజూర్ నగర్. సెప్టెంబర్ 26. మీడియా టుడే :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ గారి 131 వ జయంతి వేడుకలు పట్టణ లాండ్రీ షాప్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇందిరాల నరసయ్య అధ్యక్షతన స్థానిక పాత బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ రజక సంఘం అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, మరియు పట్టణ రజక సంఘం గౌరవ అధ్యక్షులు రేపాకుల కోటయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ తెగువ, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన చాకలి ఐలమ్మ అని తను పండించిన పంటను రక్షించుకోవడానికి అప్పటి భూస్వాములు, దేశ్ ముక్ లు, పటేల్లు, దొరలకు వ్యతిరేకంగా పోరాడిన దీరవనిత అని ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని, ఆమెను ఒక రజక జాతికి పరిమితం చేయకుండా సబ్బండ వర్గాలు తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని కోరినారు. అదేవిధంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, అప్పుడే ఈ తెలంగాణ ప్రభుత్వం ఆమెకు ఘనమైన నివాళులు అర్పించినట్లుగా భావిస్తామని, జనగామ జిల్లాకు ఆమె పేరును పెట్టాలని, పాలకుర్తిలో ఆమె పేరు మీద స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, దుగ్గి సాయిబాబా, వడ్లనపు శ్రీనివాస్, ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్, అలవాల అంజి, దుగ్గి నరసింహ, వడ్లనపు నరసింహారావు, చిలక రాజు సైదులు, ఇందిరాల నరేష్, చిక్కుళ్ళ తిరపయ్య, పెద్దారపు వీరయ్య, రేపాకుల గురుమూర్తి, అలవాల శివ, నరసింహారావు, రమేష్, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఖిలానగర్ అంగన్వాడీలో పోషకాహార మాసోత్సవం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం ఖిలానగర్ లో పోషకాహార మాస ఉత్సవాల్లో పాల్గొన్న స్థానిక కౌన్సిలర్స్ పచ్చల జగన్మోహన్ మరియు బండారి స్వర్ణలత,ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు ప్రభుత్వం అందించే పోషక ఆహార పదార్థాలను సక్రమంగా వినియోగించుకోవాలని మరియు ముఖ్యంగా డాక్టర్స్ , అంగన్వాడీ టీచర్స్ సూచనల మేరకు పోషక ఆహార పదార్థాలను ఏ విధంగా తీసుకోవాలని, పిల్లల యొక్క బరువు, ఎత్తు దృష్టిలో ఉంచుకొని వారికి ఏ టైంలో ఏ ఆహార పదార్థాలు ఇవ్వాలని తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ చాగంటి సురేష్ , మాజీ కౌన్సిలర్ హేమలత,అంగన్వాడి సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్స్ మరియు ఏఎన్ఎమ్స్ అంగన్వాడి ఆయా, ఆశ వర్కర్స్ స్థానికులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు ఉచిత కాలేజ్ బ్యాగుల పంపిణీ

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే :



సురేంద్రపురి సంస్థ ఆధ్వర్యంలో శనివారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కాలేజ్ బ్యాగులను పంపిణీ చేశారు. సురేంద్రపురి సంస్థకు చెందిన వారు తమ కుమారుని జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా చదువుకోవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి సురేంద్రపురి సంస్థ అందిస్తున్న సహకారాన్ని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జూకంటి వెంకటేశ్వర్లు అభినందించారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం అభినందనీయమని ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలగాని పరుశురాముడు, పి. రాములు, మహమ్మద్ అబ్బాస్, సిద్దంకి జితేందర్ రెడ్డి, అందం మధు, గోగు శ్రీశైలం, రేగొండ భాస్కర్, దేవేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థులు సురేంద్రపురి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

దాచారం రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల హక్కులపై అవగాహన

ముఖ్య అతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ (ఎంఎల్ఎస్సీ) రామన్నపేట ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండలం దాచారం రేపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య హాజరై ప్రసంగించారు. విద్యార్థులు బడిలో ఉన్నప్పుడే వారి హక్కులు రక్షింపబడతాయని పిల్లలే తమ నిజమైన సంపద మరియు దేశ సంపద అని తల్లిదండ్రులు గుర్తించినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్ద టానికి అవకాశం ఉంటుందని అన్నారు. స్థానిక పాఠశాల హెచ్ఎం మరియు అడ్డగూడూరు మండల విద్యాధికారి ఎన్ సబిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రామన్నపేట ఏజి పి శ్రావణ్ , ప్యానల్ అడ్వకేట్లు కూనూరు శ్రీనివాస్,గడ్డం నరసింహులు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, డ్రగ్స్, గంజాయి, పోక్సో , రవాణా చట్టాలు, మరియు సైబర్ నేరాలు మీద, మరియు వివిధ టోల్ ఫ్రీ (2098,108,112,100,) నంబర్ల మీద అవగాహన కల్పించారు.అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యులు కానుగంటి శ్రీశైలం, లీగల్ సర్వీస్ ప్రతినిధి కురిమేటి యాదయ్య, జడ్పీహెచ్ఎస్ (సీపీఓ)కె వకుల,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నర్సయ్య, ఏఏపీసీ చైర్మన్ సూరారం స్వాతి, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బి స్మాట్ భువనగిరి పట్టణ అధ్యక్షులుగా శౌ రెడ్డి

ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 26/మీడియా టుడే:



బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షుడిగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ కరస్పాండెంట్ గాదె శౌరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇండియన్ మిషన్ స్కూల్ ఇంచార్జి బెజవాడ క్లైమేంట్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసి, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి స్మాట్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు తీగల జయలక్ష్మి, జిల్లా కోశాధికారి సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అబోతుల కీర్తి, సభ్యులు మిర్యాల విద్యాసాగర్, పగిడాల పురేందర్ రెడ్డి,నల్ల సత్యనారాయణ రెడ్డి, గోపాగోని రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖాధికారిని కలిసిన భీస్మాట్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్

ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 26/మీడియా టుడే:



బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ -- యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కొండూరి మల్లేష్ గౌడ్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా, శనివారం రోజున పోచంపల్లి మండల విద్యాశాఖాధికారిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బి స్మాట్ జిల్లా గౌరవ అధ్యక్షులు నోముల బస్వ రెడ్డి,పోచంపల్లి మండల భీస్మాట్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి, కరెస్పాండెంట్ రావుల జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం చింతలబస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే :



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని చింతలబస్తీలో చింతలబస్తీ శ్రీ సిద్ది వినాయక కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాని బాలమణి, కౌన్సిలర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.అన్నదానం భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన సేవా కార్యక్రమాల్లో ఒకటిగా భావిస్తారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వం, సేవాభావం, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. అన్నదానం కేవలం ఆహారం అందించే కార్యక్రమం మాత్రమే కాకుండా, అవసరంలో ఉన్నవారిని ఆదుకునే మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అనే భావనకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ ఆహారం అందించాలనే సంకల్పంతో ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చింతలబస్తీ కమిటీ సభ్యులు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం అందించడం ద్వారా భక్తి, సేవ, దానధర్మాల ప్రాధాన్యతను చాటిచెప్పారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీజాని బాలమణి, కౌన్సిలర్లు, చింతలబస్తీ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈకార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.

మండల వనరుల కేంద్రం వద్ద విబిజీ రామ్ జీ కార్యక్రమం కింద చేపట్టబోయే పనులపై అవగాహన

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు మండల కేంద్రంలోని మానవ వనరుల భవనం వద్ద విబి జీ రామ్ జీ కార్యక్రమం కింద చేపట్టబోయే పనులను గుర్తించే విధానం, ప్రతి గ్రామంలో గ్రామ సోషల్ మ్యాప్ / గ్రామ వనరుల (రిసోర్స్) మ్యాప్ ఎలా తయారు చేయాలి అనే అంశంపై ఎంపీడీఓ రాములు నాయక్ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా 28, 29, 30 తేదీలలో అన్ని గ్రామాలలో తప్పనిసరిగా ప్రజల సమక్షంలో గ్రామ సోషల్ మ్యాప్ మరియు రిసోర్స్ మ్యాప్‌లను రూపొందించి, గ్రామ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన పనులను ఎంపిక చేసుకోవాలని ఎంపీడీఓ ఆదేశించారు. అలాగే ఎలినినో ప్రభావం ఉన్నందున, కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పించే విధంగా ముందస్తు ప్రణాళికతో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు బీసు ధనలక్ష్మి,ఏపీఓ బి రమేష్ గౌడ్,ఇంచార్జీ ఈసీ ఒటీఏ ఏ మల్లేష్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్,టెక్నికల్ అసిస్టెంట్లు డి శ్రీశైలం, డి నిర్మల, జె యాదిరెడ్డి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు,సీనియర్ మెట్లు పాల్గొన్నారు.

ఉమ్మడి కుటుంబాల విచ్ఛిన్నం కావడం కుటుంబ వ్యవస్థ చెడుదారి వైపు పట్టింది



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:
ఉమ్మడి కుటుంబాలు ఎప్పుడైతే కుంటుబడి పోయాయో అప్పటి నుండి కుటుంబ వ్యవస్థ చెడుదారిపట్టింది!! అప్పట్లో మంచి చెడు చెప్పడానికి ప్రతి కుటుంబంలో పెద్దలు ఉండేవారు!! ఆ పెద్దలు పిల్లలకు సమాజంలో చెడు నుండి దూరంగా బ్రతకడానికి కావలసిన నీతి, నైతికత నేర్పించేవారు!! అప్పట్లో డబ్బు కొంచెం సమస్యగా ఉన్నా కూడా ఉన్నదంతా పంచుకుంటూ, అందరూ కలిసి సంతోషంగా ఉండేవారు.!!అమ్మమ్మ - తాతయ్య,నానమ్మ - తాతయ్య, పెద్దనాన్న - పెద్దమ్మ, చిన్నాన్న - చిన్నమ్మ,అత్త - మామ, అక్క - బావ, మరదలు - తమ్ముడు, వదిన - అన్నయ్య, అక్కయ్య- బావ, చెల్లి - బావ, మేనమామ - మేనత్త, మేనకోడలు - మేనల్లుడు, అని ఓ బంధాల అల్లికలు ఉండేవి.!!పిల్లలు తప్పు చేస్తే కుటుంబమే వారిని సారీ చెప్పేంతగా, మారేంతగా తీసుకునేది. పిల్లలకు ప్రతి ఒక్కరిలోనూ భయం, భక్తి, ప్రేమ, అభిమానం ఉండేవి.!!కొత్తగా వచ్చే అల్లుడు కానీ, కోడలు కానీ ఆ ఉమ్మడి కుటుంబంతో సరదాగా కలసి పోయేవారు.అల్లుడికి తగిన మర్యాద, కోడలికి తగిన బాధ్యత, ఇలా ప్రతి దానికీ ఒక పద్ధతి ఉండేది.!!ఆ కుటుంబంలో ఒకరితో ఒకరు బాధ్యతగా మెలగడం, ఆదరించడం. అదే కారణంగా ఆ కుటుంబ పరువు మర్యాదలతో వర్ధిల్లేది.!!అలాంటి ఉమ్మడి కుటుంబాలు పెద్దల చేత నడిచే ఒక గొప్ప రథాల్లా ఉండేవి.!! ఇంటిని దేవాలయంలా చేస్తూ, పెద్దలు ఆలయ శిఖరాల్లా వెలిగేవారు.!! ఇప్పుడు వాటిని పక్కన పెట్టేశారు. పెద్దలను భారంగా భావిస్తూ దూరం చేస్తూ, వాళ్ళను ఒంటరిగా విడిచిపెడుతున్నారు. వాళ్లకేమీ లేదు. హాయిగా దేవతామూర్తుల్లా కాలం వెళ్లదీస్తున్నారు.!! ఈ నాడు స్వేచ్ఛగా బ్రతకాలని పల్లెటూర్ల నుంచి పట్టణాలకు వచ్చిన జంటలు వాళ్లు కట్టుకున్న ఇరుకుగదులే సుఖం అనుకుంటున్నారు.!! కానీడబ్బు కోసం పరుగులు తీసే భర్త బాధ్యతలు మరిచిపోయిన భార్య తల్లిదండ్రులను గౌరవించలేని పిల్లలు బాగుపడితే ఓర్చుకోలేని అన్నదమ్ములు దుమ్మెత్తి పోసే బంధువులు సెల్ ఫోన్ లో పలకరించే దిక్కుమాలిన బతుకులు ఇప్పుడు మంచి చెప్పేవారు లేరు, వినేవారు లేరు.!! భయం లేదు.భక్తి లేదు.ప్రేమ ఒక నాటకం.అభిమానం ఒక భూటకం.నవ్వునీ నటిస్తూ బ్రతుకుతున్నారు.అవసరంలేని బంధాలని పట్టుకుని, అవసరమైన బంధాలని విడిచి,బంధీలుగా బ్రతుకుతున్నారు.!! ప్రతి రోజు వార్తల్లో కొన్ని సంఘటనలు చూస్తే బాధగానే ఉంటుంది. చాలావరకు కుటుంబాలు రోడ్డున పడిపోవడానికి కారణం..మంచి చెడు చెప్పే పెద్దలు మనతో లేకపోవడం. బలమైన ఉమ్మడి కుటుంబాలను వదిలేసి, మనమే మన పునాదుల్ని బలహీనపరచుకుంటున్నాం.!ఉమ్మడి కుటుంబాలని తిరిగి స్వాగతిద్దాం. మన పెద్దలను గౌరవిద్దాం. తల్లిదండ్రులను ప్రేమిద్దాం. మన పిల్లలకు సంస్కారం నేర్పుదాం. మనం మన సమాజానికి మంచి పంచుదాం. ఒక్కటిగా జీవిద్దాం - ఆనందంగా బ్రతుకుదాం బంధాలు బలంగా నిలిపిద్దాం!!

ఆలేరులో ఘనంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా 4వ మహాసభలు

ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తున్న పాలకులు -పాలకులు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ఏఐఎస్ఎఫ్ ధ్యేయం -ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలు ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మహాసభల సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యారంగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేసారు.అనంతరం ఆర్యవైశ్య భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్వేతా అరుణ పతాకాన్ని (ఏఐఎస్ఎఫ్ జెండా)ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై, విద్యా రంగ పరిరక్షణ కోసం నిర్వహించిన పోరాటాల చరిత్రను వివరించారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన ఉద్యమాలు, విద్యార్థుల హక్కుల సాధనలో సంఘం పోషించిన పాత్రను ఆయన ప్రస్తావించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా విధానాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా పుట్ట లక్ష్మణ్ మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సౌకర్యాలు, నిరుద్యోగం వంటి అంశాలపై విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి సమస్యలే కాకుండా సామాజిక సమస్యలపై, సమాజంలో జరుగుతున్న అక్రమాలపై పోరాడుతుందని అన్నారు. సామాజిక, సేవా కార్యక్రమాలు చేయడంలో కూడా ఏఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటుంది అని తెలియజేసారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు, మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు, ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటు కోసం, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేవరకు ఏఐఎస్ఎఫ్ పోరాటాలు కొనసాగిస్తుందని, ఇందులో పని చేసిన వారు నేడు ఉన్నతమైన స్థానంలో ఉన్నారని, విద్యార్థి సంఘానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నదని,భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ మహాసభల్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడే చంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య నాయకులు పోతు ప్రవీణ్, రవి ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి,వి. అభిలాష్ ఉప్పుల శాంతి కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కందుల మధు జిల్లా సహాయ కార్యదర్శి మారుపాక లోకేష్ జిల్లా నాయకులు చిప్పలపల్లి నవీన్ జిట్టా గౌతం , శాగ జాను , మహావీర్ , మత్స్యగిరి , శ్రీకాంత్, ముఖేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు26/మీడియా టుడే:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగడి ప్రదేశంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం గౌడ్,రజక సహకార సంఘం అధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్య,మాజీ అధ్యక్షులు వెలిమేకన్నె సత్యనారాయణ,ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ చైర్మన్ ఎలిమినేటి నగేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి జహంగీర్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లాండ్రీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి

సూర్యాపేట / హుజూర్ నగర్. సెప్టెంబర్ 26. మీడియా టుడే :



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ గారి 131 వ జయంతి వేడుకలు పట్టణ లాండ్రీ షాప్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇందిరాల నరసయ్య అధ్యక్షతన స్థానిక పాత బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ రజక సంఘం అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, మరియు పట్టణ రజక సంఘం గౌరవ అధ్యక్షులు రేపాకుల కోటయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ తెగువ, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన చాకలి ఐలమ్మ అని తను పండించిన పంటను రక్షించుకోవడానికి అప్పటి భూస్వాములు, దేశ్ ముక్ లు, పటేల్లు, దొరలకు వ్యతిరేకంగా పోరాడిన దీరవనిత అని ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని, ఆమెను ఒక రజక జాతికి పరిమితం చేయకుండా సబ్బండ వర్గాలు తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని కోరినారు. అదేవిధంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, అప్పుడే ఈ తెలంగాణ ప్రభుత్వం ఆమెకు ఘనమైన నివాళులు అర్పించినట్లుగా భావిస్తామని, జనగామ జిల్లాకు ఆమె పేరును పెట్టాలని, పాలకుర్తిలో ఆమె పేరు మీద స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, దుగ్గి సాయిబాబా, వడ్లానపు శ్రీనివాస్, ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్, అలవాల అంజి, దుగ్గి నరసింహ, వడ్లనపు నరసింహారావు, చిలక రాజు సైదులు, ఇందిరాల నరేష్, చిక్కుళ్ళ తిరపయ్య, పెద్దారపు వీరయ్య, రేపాకుల గురుమూర్తి, అలవాల శివ, నరసింహారావు, రమేష్, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం అంగన్వాడి సూపర్వైజర్ సరిత

నడిగూడెం, సెప్టెంబర్ 26 .మీడియా టుడే:



పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం మని అంగన్వాడి సూపర్వైజర్ సరిత అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని అంగన్వాడీ 3వ సెంటర్ నందు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతిరోజు పాలు గుడ్డు ఆకుకూరలు మంచి ఆహారం తీసుకోవాలని మంచి ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన పండంటి బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు. తల్లులు అంగని వాడి కేంద్రం ద్వారా అందించే ఫుడ్ ను ప్రతిరోజు తీసుకోవాలని కోరారు, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో పాటు ప్రీస్కూల్ విద్యను అందిస్తున్నారని తెలిపారు. అనంతరం పోషకాహారం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సవిత, కొండలమ్మా స్వర్ణకుమారి, శకుంతల,కవిత, ఆశా కార్యకర్తలు సునీత,లక్ష్మి, తల్లులు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

భారత ఎలక్షన్ కమిషన్ చీఫ్ కమిషనర్ రాజీనామా చేయాలి : సీపీఎం

దేశ వ్యాపిత పిలుపులో భాగంగా రామన్నపేటలో సిపిఎం నిరసన



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 26: రామన్నపేట,ప్రతినిధి
ఎన్నికల కమిషన్ కమిషనర్ గా జ్ఞానేశ్వర్ కుమార్ ను వెంటనే తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ లో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ నిరసన లో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం ను ఖూని చేస్తుంది అని అన్నారు. సర్ పేరు తో సామాన్య ప్రజల ఓట్ల ను తొలిగిస్తూ ప్రజలను ఆవేదన లో నెట్టేస్తున్నారు.ఇంగ్లీష్ నుండి తెలుగు లోకి అధికారులు ట్రాన్స్ లేట్ చేస్తున్నప్పుడు మార్పు వచ్చిన వారికీ నోటీసులు రావడం ఇప్పటి వరకు సర్ చేసిన దాంట్లో 13లక్షల ఓట్లను తొలిగించారు.అంటే ఎంత బాధాకరం అంతే కాకుండా 2023లో తెచ్చిన చట్టం ఇ సి ఐ ఎలక్షన్ కమిటీ నీ ఎన్నుకునే చట్టంను రద్దు చెయ్యాలి.గతంలో నియామకంలో దేశ ప్రధాన మంత్రి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రతి పక్ష నాయకులు గా ఉండే దానిని రద్దు చేసి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నీ తొలిగించి వారి స్థానంలో ప్రధాన మంత్రి చూపించిన క్యాబినెట్ మంత్రి కీ అవకాశం ఇవ్వడం అంటే మెజారిటీ గా కేంద్ర ప్రభుత్వ అధీనం లో పెట్టుకోవడంమే కద ఇంత దుర్మార్గంగా ప్రజాస్వామ్యంను నాశనం చేస్తుంది.నిష్పక్షపాతం గా ఉండాల్సిన ఎన్నికల కమిషన్ ను బీజేపీ ఎన్నిక కమిషన్ గా చేశారు. దాంట్లో భాగంగానే జ్ఞానేశ్వర్ ఎన్నికైండు సి ఇ సి కమిటీ లో ఛిఫ్ కమిషనర్,ఇద్దరు కమిషనర్ లు ఉన్న కమిటీ లో ఇద్దరు కమిషనర్ ల అభ్యంతరాలను పక్కనపెట్టి ఏకపక్షంగా ఫార్మ్ 6 కొత్త ఓటర్ నమోదు ప్రక్రియ లో కుటుంబ సభ్యుల వివరాలు ఉండాలి అని నిబంధనలు తేవడం ను దేశ వ్యాప్తంగా ఖండిస్తున్న బీజేపీ దేశాన్ని నాశనం చేస్తుంది అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే సర్ మీరు రద్దు చేయాలి మరియు 2023లో తెచ్చిన చట్టం ఎన్నికల చీఫ్ ఎలక్షన్ ఎన్నిక ప్రక్రియను వెంటనే రద్దు చెయ్యాలి.ఎన్నికల కమిషన్ చీఫ్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రద్దు చెయ్యాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,కందుల హనుమంతు,కల్లూరి నగేష్,మండల నాయకులు బావండ్లపల్లి బాలరాజు,వేముల సైదులు,నీల అయిలయ్య, మునికుంట్ల లెనిన్,మేడి ముకుంద,శానగొండ వెంకటేశర్లు,దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, అప్పం సురేందర్,ఆముద ఆంజనేయులు,బండ జగన్,నాగటి అంజయ్య, వళ్ళమళ్ళ నర్సింహా,అక్కెనపల్లి వీరయ్య,గొరిగే మల్లేష్, తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ టెట్ ఫలితాలలో పట్టణ ఉపాధ్యాయుడి ప్రతిభ

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 26 :



హుస్నాబాద్ పట్టణానికి చెందిన పబ్బ వంశీధర్ 25 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం (ఆర్ టి ఈ) - 2009 ప్రకారం పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేయడానికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ లో ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం మరియు సుప్రీంకోర్టు తెలిపిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 2026 లో నిర్వహించిన తెలంగాణ ఇన్ సర్వీస్ టీచర్ టెట్ పరీక్ష ఫలితాలు నేడు ప్రకటించగా ఆ పరీక్షలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పబ్బ వంశీధర్ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) 150 మార్కులకు గాను 117 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరిశారు. ఈ ఉపాధ్యాయుడు గతంలో 2001 డీఎస్సీలో కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 57 ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు అదే ఉపాధ్యాయుడు 25 సంవత్సరాల తర్వాత కూడా టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ లో అదే స్థాయి ప్రతిభను ప్రదర్శించడం పట్ల సహచర ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు

గ్రామకంఠం భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలి

పాత రికార్డులు పరిశీలించి.. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలి: వెలుపగొండ సతీష్



ములుగు, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):
ములుగు మున్సిపల్ పరిధిలోని గ్రామకంఠం భూమిని ఆక్రమణల నుంచి పరిరక్షించాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుపగొండ సతీష్ అధికారులను కోరారు. 1976 ఏప్రిల్ 15న అప్పటి గ్రామపంచాయతీ సర్పంచ్ ద్వారా నాయి బ్రాహ్మణ సంఘానికి 4 గుంటల 55 పైసల స్థలం కేటాయించినట్లు తెలిపారు.అప్పటి నుంచి సదరు స్థలం నాయి బ్రాహ్మణ సంఘం ఆధీనంలోనే ఉందని, ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు స్థలంలోని కొంత భాగాన్ని ఆక్రమించుకున్నట్లు ఆరోపించారు. స్థలానికి సంబంధించిన పాత పంచాయతీ, రెవెన్యూ రికార్డులను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు.క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి వాస్తవ హద్దులను గుర్తించడంతో పాటు రికార్డుల ఆధారంగా స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. ఆక్రమణలు ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని స్థలాన్ని పరిరక్షించి నాయి బ్రాహ్మణ సంఘానికి న్యాయం చేయాలని సతీష్ కోరారు.

ఘనంగా జై భవాని యూత్ వినాయక నిమజ్జనం

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ రవిరాజు

మర్కుక్,సెప్టెంబర్ 26మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన జై భవాని యూత్ వినాయక నిమజ్జనం కార్యక్రమానికి ఫ్లాష్ ఫ్రేమ్ టీమ్ పిలుపు మేరకు ముఖ్య అతిథిగా సిఐ రవిరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్న ప్రజలందరికీ విఘ్నేశ్వరుని అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జై భవాని యూత్ సభ్యులు యోగి గౌడ్,మణి గౌడ్,శ్రీధర్,తరుణ్,కృష్ణ,యూత్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలేరులో చిట్యాల ఐలమ్మ జయంతి

చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమానత్వ సమాజాన్ని నిర్మిదాం

పలువురు వక్తలు పిలుపు



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజా విముక్తి కోసం సాయుధ మార్గంలో సాహసోపేతంగా పోరాడిన చిట్యాల ఐలమ్మ ఎంచుకున్న సాయుధ విప్లవ మార్గం నాడు భూస్వాముల ఆక్రమణలో ఉన్న వేలాది ఎకరాల పంట భూములను ప్రజలు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్నారని, భవిష్యత్ తరానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మార్గదర్శిగా నిలుస్తుందని మలిదశ తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు ఆర్.జనార్ధన్, చెక్క వెంకటేష్, రచ్చ రామనర్సయ్య, పిక్క శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ మలి దశ ఉద్యమకారుల ఆలేరు మండల కమిటీ కో కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్ అధ్యక్షతన చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు కల్లెపు అడివయ్య, ఆడెపు బాలస్వామి ,కర్రె అశోక్, జినుకల రామకృష్ణ, తునికి రామా రావు, ఎర్ర జాన్సన్, కూళ్ళ నర్సింహులు, కర్రె అశోక్, పూల నాగయ్య, కళ్లెం రాజు,,తునికి దశరథ,సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సమ్మె నేపథ్యంలో ఖాతాదారులకు సూచనలు

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబరు 28 నుంచి 30 వరకు సమ్మె కారణంగా ఖాతాదారులకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి 27.09.2026 అనగా ఆదివారం రోజు పనిచేసేలా ఆర్థిక శాఖ మరియు ఆర్బీఐ చర్యలు తీసుకుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు.కావున ఖాతాదారులు అందుబాటులో ఉన్న వివిధ రకాల డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలనీ, అత్యవసరమైన బ్యాంకింగ్ లావాదేవీలు ఏవైనా ఉంటే ఆదివారం రోజునే పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నాం అని, ఖాతాదారులు ముందస్తు ప్రణాళికతో తమ బ్యాంకింగ్ అవసరాలను పూర్తి చేసుకోవాలని కోరుచున్నామని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.

మేడ్చల్ మల్కాజ్గిరి మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ

నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించాలని కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి: సెప్టెంబర్ 26



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీగా సయ్యద్ షఫీ నియమితులయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సయ్యద్ షఫీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి సయ్యద్ షఫీని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మైనారిటీ వర్గాల సంక్షేమం, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బుయ్యని శివ, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, జలీల్ ఖాన్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. షకీల్, ఎం.డి. ఫెరోజ్, షేక్ షరీఫ్, ఎం.డి. జబ్బర్, ఎం.డి. యాసీమ్, ఖయామ్, అఫాన్, గౌస్ భాయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్, హన్మి రెడ్డి తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

గజానన గణేశ్ మండపంలో ఘనంగా వేడుకలు.

నారాయణఖేడ్: గజానన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు కోట్లాల చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా గజానన యూత్ అసోసియేషన్ నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల అద్భుతమైన నృత్యాలతో మండపం సందడిగా మారింది. కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత: ప్రభుత్వ విప్ యెన్నం

-16వ డివిజన్‌లో ?24 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.



మహబూబ్‌నగర్. సెప్టెంబర్26(మీడియాటుడే ప్రతినిధి):- మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. అన్నారు. డివిజన్ పరిధిలోని బోయపల్లి, రిజర్వ్ వార్డు కార్యాలయ పరిసర ప్రాంతాలతో పాటు వివిధ కాలనీలలో యుఐడిఎఫ్ నిధులు ?24 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అన్ని వీధుల్లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కె శేఖర్ నాయక్, ఆర్ శేఖర్ నాయక్, మైత్రి యాదయ్య, అబ్దుల్ హక్, మోతీలాల్, శరత్ చంద్ర, జాజి మొగ్గ నర్సింహులు, సుందరయ్య గౌడ్, పురుషోత్తం రావు, స్థానిక మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ నగర్‌లో కుక్కల దాడి మూడు లేగదూడలు, కోళ్లు మృతి

పశువుల యజమాని కన్నీరుమున్నీరు -- ఆర్థిక సాయం అందించాలని వేడుకోలు

భైంసా, సెప్టెంబర్ 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



: భైంసా పట్టణంలోని రాహుల్ నగర్‌లో శుక్రవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. పశువుల కొట్టంలోకి ప్రవేశించిన కుక్కలు పశువులపై, కోళ్లపై దాడి చేయడంతో మూడు లేగదూడలు, పలు కోళ్లు మృతి చెందాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.రాహుల్ నగర్‌కు చెందిన ఆశాబాయి పశువుల కొట్టంలో పశువులను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం పశువుల కొట్టం వద్దకు వెళ్లి చూడగా కుక్కలు లేగదూడలు, కోళ్లపై దాడి చేసినట్లు గుర్తించారు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన మూడు లేగదూడలతో పాటు కోళ్లు కూడా మృతి చెందాయి. ఘటనను చూసిన పశువుల యజమాని ఆశాబాయి తీవ్ర ఆవేదనకు గురై కన్నీరుమున్నీరయ్యారు.సమాచారం అందుకున్న 1962 పశువుల వైద్య సేవల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పశువైద్యురాలు శిరీష, పారా వెట్ పశు వైద్య సహాయకురాలు రాణి, పైలట్ దయానంద్ అక్కడికి చేరుకుని గాయపడిన లేగదూడలు, కోళ్లకు చికిత్స అందించేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే తీవ్రంగా గాయపడిన మూడు లేగదూడలు, కోళ్లు చికిత్స పొందుతూ మృతి చెందాయి.పశువులను కోల్పోవడంతో కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆశాబాయి ఆవేదన వ్యక్తం చేశారు. పశువులపై ఆధారపడి జీవిస్తున్న తమకు ఈ ఘటనతో ఆర్థికంగా తీవ్ర నష్టం కలిగిందని, ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందించాలని స్థానిక కౌన్సిలర్‌ను వేడుకున్నారు. కుక్కల బెడద అరికట్టాలి రాహుల్ నగర్‌లో వీధికుక్కల సంఖ్య పెరిగిపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. పశువులు, కోళ్లు మాత్రమే కాకుండా చిన్నారులు, వృద్ధుల భద్రతకు కూడా ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రాహుల్ నగర్‌లో సంచరిస్తున్న కుక్కలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక కౌన్సిలర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో పశువుల వాహనం ఫైలెట్ దయానంద్ సిబ్బంది పాల్గొన్నారు.

పసుపు నీళ్ల కేసులో బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్సీ భరోసా

జైలు నుంచి విడుదలైన వరదరాజ్ పూర్ నేతలను పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి



మర్కుక్,సెప్టెంబర్ 26 మీడియా టుడే
ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద జరిగిన పసుపు నీళ్ల ఘటనకు సంబంధించి కేసులో జైలుకు వెళ్లి తిరిగి వచ్చిన బిఆర్ఎస్ నాయకులను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్‌రెడ్డి శనివారం పరామర్శించారు.మర్కుక్ మండలంలోని వరదరాజపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులను ఆయన కలిసి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన నిరసన అనంతరం పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటన వివాదానికి దారితీసింది.ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టి వరదరాజపూర్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.అనంతరం వారు జైలు నుంచి తిరిగి వచ్చారు.ఈ క్రమంలో శనివారం ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి వారిని పరామర్శించి వారి పరిస్థితులను తెలుసుకున్నారు.రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తమపై కేసులు పెట్టారని బిఆర్ఎస్ వర్గాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ పరామర్శ ప్రాధాన్యం సంతరించుకుంది.కాగా ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సంబంధిత వార్తా కథనాలు వెల్లడించాయి.ఈ కార్యక్రమంలో వరదరాజపూర్ మాజీ సర్పంచ్ అప్పల ప్రవీణ్,జగదేవ్‌పూర్ బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు కవిత,శ్రీనివాస్‌రెడ్డి,పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ 131వ వర్ధంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 26:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండల వృత్తి దారుల సంఘం అధ్యక్షుడు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన వేడుక కార్యక్రమంలో రాష్ట్ర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆమనగంటి స్వామి ఈ గ్రామ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘ నాయకులు మాట్లాడుతూ వీరనారి చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం ఆమె ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టినాయి ప్రతి ఒక్కరూ ఆమెఅడుగుజాడల్లో నడుస్తూతమ యొక్క జీవితాలను సంపన్నం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య,బొడ్డుపల్లి వెంకటేశం,పట్టణ కమిటీ అధ్యక్షుడు అక్కెనపల్లి లింగయ్య, జిల్లా కమిటీ సభ్యులు పొన్నం ఉప్పలయ్య, వడ్ల కొండ రమేష్ వివిధ గ్రామాల రజక సంఘ అధ్యక్షులు ఈ.శంకరయ్య,నాగయ్య నడిగోటి పాండు,మాంద్ర కిష్టయ్య,మాంద్ర మల్లేష్, శేఖర్,శీను,రవీందర్, రాములు,గణేష,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల ప్రతాపరెడ్డి మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 26:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైళ్ల ప్రతాపరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇస్కిల్లా గ్రామమునకు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

వరి విత్తనోత్పత్తిలో మెళకువలపై రైతులకు అవగాహన



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో శనివారం రోజు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతు విజ్ఞాన కేంద్రం-భువనగిరి కోఆర్డినేటర్ శాస్త్రవేత్త శ్రీలత మరియు కంపసాగర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం, సోమేశ్వర రైతు సంఘం సహకారంతో నాబార్డ్ ప్రాజెక్టు- 2026 లో భాగంగా వరి విత్తనోత్పత్తిలో పాటించాల్సిన మెళకువలు, నాణ్యమైన విత్తనోత్పత్తి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వరిలో విత్తనోత్పత్తికి అనువైన రకాల ఎంపిక, నాణ్యమైన విత్తన వినియోగం, విత్తనోత్పత్తి సమయంలో పాటించాల్సిన మెలకువలు, పంటలో కల్తీ నివారణ, విత్తన ధృవీకరణ ప్రక్రియ మరియు నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు.విత్తనోత్పత్తిలో రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా విత్తనాన్ని ఉత్పత్తి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో రైతులు విత్తనోత్పత్తికి సంబంధించిన పలు అంశాలపై శాస్త్రవేత్తలను ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడిఏ నిర్మల, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈవోలు భార్గవి ,శివకుమార్, సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ విజయేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వీర మల్లయ్య , పిఏసిఎస్ సీఈవో వెంకటరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రమేష్, రైతులు, రైతు సంఘం ప్రతినిధులు మరియు పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్రాయి యూత్ యూరియా బస్తాల లక్కీ డ్రా

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ నడి ఒడ్డున ఉన్నటువంటి బొడ్రాయి దగ్గర గ్రామ యువత అందరూ కలిసి ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.ఈ సంవత్సరం ఒక వినూత్న కార్యక్రమం బొడ్రా యూత్ ఆధ్వర్యంలో యూరియా కష్టాలు ప్రజలకు ఉన్నాయి కాబట్టి 99 రూపాయలు లక్కీ డ్రా స్కీమ్ ద్వారా రైతులకు యూరియా అందించాలన్న లక్ష్యంతో లక్కీ డ్రా ఏర్పాటు చేయడం జరిగింది, 99 రూపాయలకు మొదటి బహుమతి మూడు యూరియా బస్తాలు, ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు గవ్వల నవీన్, కర్రె శ్రీకాంత్, కర్రె చింటూ, గవ్వల రాజు, కర్రె లింగం, ఒగ్గు ఉపేందర్ కర్రె రేవంత్ , కర్రె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మున్సిపాలిటీలో కోతుల పట్టివేత



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు మరియు నివాస ప్రాంతాల్లో కోతుల సంచారం అధికమై ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలేరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కోతుల పట్టివేత కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బీజన బాలమణి బాస్కర్ కోతుల పట్టివేత కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి, కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కోతుల పట్టివేత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఇప్పటి వరకు 350కు పైగా కోతులను పట్టుకోవడం జరిగింది.ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి బాస్కర్, మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, జెట్ట నీరజ సిద్దులు, జుకంటి సంపత్, పురప్రముఖులు మల్లెల శ్రీకాంత్, వనరాసి మార్క్, తదితరులు కలిసి పరిశీలించారు.

ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు చింతల రాజగోపాల్

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 26):



ఈనెల 22న పంగూరు మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశం ఘటనపై కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని .తీర్మానాలు ఇచ్చేది గ్రామ పంచాయతీ సెక్రటరీ మాత్రమే, ఎమ్మెల్యే కాదని .ఈ విషయం తెలియకుండా ఎమ్మెల్యేతో గొడవకు దిగడం పద్దతి కాదని ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు చింతల్ రాజగోపాల్ హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని . ఎమ్మెల్యే ఎక్కడ అవమానించారో ఆధారాలు ఉంటే చూపించాలని . జాజాల గ్రామ పర్యటన కు వచ్చిన మీరు ఇసుక దందా నడుస్తుందని, ఈ ఇసుక దందా మొత్తం సీఎం అనుచరులు చేస్తున్నారని, ఆరోపణలు చేయడం సరికాదని వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని అన్నారు.ఇసుక దందా నిజాలు. వాగులో ఎలాంటి ఇసుక దందా జరగడం లేదని.జాజల సర్పంచ్ భర్తే అక్కడ ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ల నుంచి ?2,000 నుండి ?5,000 వరకు వసూళ్లు చేస్తున్నారనేది వాస్తవం.చింతపల్లి సర్పంచ్ రామ్ భీష్మకు సూటి ప్రశ్న మీరూ మరియు బీఆరెస్ సర్పంచ్ లందరూ ఆ రోజు సమావేశంలోనే ఉన్నారు కదా.?అప్పుడే ఎందుకు అడగలేదు? ఇప్పుడు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని అనడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం.ముఖ్యమంత్రిపై గానీ, స్థానిక ఎమ్మెల్యేపై గానీ అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఎస్ సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చింతల రాజగోపాల్ హెచ్చరించారు.

రూ. 77 వేలకు గణేశ్ లడ్డూ కైవసం

సుల్తాన్‌షాహి కోట్ల నవభారత్ యూత్ ఆధ్వర్యంలో వేలంపాట

దక్కించుకున్న కాలే శ్రీనివాస్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 26



హైదరాబాద్ నగరంలోని సుల్తాన్‌షాహి కోట్ల నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేశ్ లడ్డూ వేలంపాటను ఘనంగా నిర్వహించారు. ఈ వేలంపాటలో బీజేపీ మాజీ కార్పొరేటర్ దివంగత కాలే ముత్యాలు రెండో కుమారుడు కాలే శ్రీనివాస్ రూ. 77 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా లడ్డూను కైవసం చేసుకున్న కాలే శ్రీనివాస్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు కె. ఆనంద్, కె. గౌతమ్, కె. రోహిత్, కె. నవ్యాన్ష్, సంజన, మౌనికలను మండప నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాలేశ్రీనివాస్,మాట్లాడుతూ.తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుని లడ్డూ ప్రసాదం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ లడ్డూను ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు, బంధుమిత్రులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగియడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

మోటకొండూరులో సేవా సంకల్పు అభియాన్ కార్యక్రమం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాలుగా ప్రభుత్వ అధినేతగా,13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా విజయవంతంగా పరిపాలన సాగిస్తున్న సందర్భంలో శనివారం రోజు భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్ ఆధ్వర్యంలో సేవా సంకల్పు అభియాన్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటకొండూర్ ఎమ్మార్వో రాజేంద్రప్రసాద్, ఎస్సై కుమారస్వామి యాదవ్, ఆర్ఐ రామారావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి, బిజెపి మండల అధ్యక్షులు యెల్లేంలా శ్రీధర్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల పదాధికారులు, సీనియర్ నాయకులు,మాజీ మండల పదాధికారులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జెండా బాలాజీ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు

నిజామాబాదు సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి):



జెండా బాలాజీ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, రామ్ భూపాల్, జీవి రామకృష్ణ, కార్పొరేటర్లు ఆదిత్య పాటిల్, ప్రవీణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత

కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాదు సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి) :



గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే కందకుర్తి, యంచ వద్ద భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సదుపాయాల కల్పన కోసం పనులను ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావులు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పుష్కరాలకు గడువు సమీపిస్తున్నందున పనులను తక్షణమే చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలోని కందకుర్తి పుష్కర క్షేత్రంతో పాటు బాసరకు ఆనుకుని అత్యంత చేరువలో ఉన్న యంచ వద్ద వద్ద ఎండోమెంట్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు వీలుగా శంకుస్థాపనలు పూర్తయ్యాయని తెలిపారు. కందకుర్తి వద్ద గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నందున కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు. ఎస్సారెస్పీ లో ప్రస్తుతం 46 టీ.ఎం.సీల వరకు నీరు నిలువ ఉందని, 20 నుండి 25 టీ.ఎం.సీలకు నీటి మట్టం చేరిన మీదట పుష్కర ఘాట్ పనులు చేపట్టేందుకు వీలుంటుందని తెలిపారు. మిగితా పనులను వెంటదివెంట చేపట్టి, మైల్ స్టోన్ ప్రకారం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని, మార్చి నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు. కందకుర్తి, యంచతో పాటు జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని, పోచంపాడ్, తడ్ పాకల్ తదితర పుష్కర ప్రదేశాల వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీ.ఐ.పీలు, వీ.వీ.ఐ.పీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్, సరైన రోడ్డు వసతి, అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పుష్కర ఘాట్ల వరకు అప్రోచ్ రోడ్లు, ఘాట్ల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టేలా అధికారులకు దిశానిర్దేశం చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడిలోకి బాల గణపయ్య!

ఓడీఎఫ్ కాలనీలో 11వసారి మట్టి వినాయకుడి ఉత్సవాలు

బాల గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో 3 వేల మందికి మహా అన్న ప్రసాద వితరణ

రూ.2.50 లక్షలు పలికిన పెద్ద లడ్డు

అమీన్‌పూర్, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):



భక్తి.. పర్యావరణ పరిరక్షణ.. సేవా స్ఫూర్తి.. ఈ మూడు కలయికగా ఓడీఎఫ్ కాలనీలో బాల గణపతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో వరుసగా 11వసారి మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మట్టి గణపయ్యను ఆరాధిస్తూ.. పర్యావరణాన్ని పరిరక్షించాలనే సందేశాన్ని కాలనీ వాసులు చాటారు.

ఈ సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బాల గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు నిర్వాహకులు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు.

3 వేల మందికి మహా అన్న ప్రసాదం

అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 3 వేల మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాల గణపతిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రూ.2.50 లక్షలు పలికిన పెద్ద లడ్డు

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పెద్ద లడ్డు రూ.2.50 లక్షలు పలికింది. కరిమెల్ల ప్రసాద్--గాయత్రి దంపతులు పెద్ద లడ్డూను సొంతం చేసుకున్నారు. చిన్న లడ్డూను ఆకుల శివ-ఉదయశ్రీ దంపతులు రూ.112000 లకు దక్కించుకున్నారు.

పర్యావరణ హితమే లక్ష్యం

11వసారి కూడా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ద్వారా ఓడీఎఫ్ కాలనీ వాసులు పర్యావరణ హిత ఉత్సవాలకు ప్రాధాన్యత ఇచ్చారు. మట్టి గణపయ్యకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ప్రకృతికి హాని కలగకుండా ఉత్సవాలను కొనసాగించారు. అనంతరం బాల గణపతికి భక్తుల నినాదాల మధ్య శోభాయాత్ర కొనసాగించారు.

జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా కోరే రేణయ్య నియామకం

నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే.



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 26) :

నాగర్ కర్నూలు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కోరేనయ్య ఎంపిక అయ్యారు ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏమ్మెల్యే డా వంశీ కృష్ణ నియామక పత్రం అందజేశారు.అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే రేణయ్య ని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సందర్భంగా రేణయ్య మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు విలువలకు కట్టుబడి 2005 సంవత్సరంలో మహబూబ్ నగర్ ఎంవీస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ యు అధ్యక్షులుగా ఎన్నికై విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశారు.2010 సంవత్సరంలో అచ్చంపేట ఎన్ ఎస్ యు తాలూకా అధ్యక్షులుగా ఎన్నికై అచ్చంపేట నియోజకవర్గం పార్టీ బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.కాంగ్రెస్ పార్టీకి రేణయ్య సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించారు.అమ్రాబాద్ మండలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేణయ్య పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ గెలుపు కొరకు నిరంతరం శ్రమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ లో మెంబెర్ గా అవకాశం కల్పించిన అచ్చంపేట శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ కి, ఎంపీ మల్లు రవి కి, సీబీమ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధమ్మకు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఇది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని పార్టీల సర్పంచులకు సమాన అవకాశాలు ఉంటాయి

ఇది ప్రజా ప్రభుత్వం ఏ పార్టీ సర్పంచుల కైన భేదాభిప్రాయం లేకుండా చూస్తున్నాం.

బిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ అనవసరమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 26):

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పార్టీల సర్పంచులకు సమాన అవకాశాలు ఉంటాయని ఇది ప్రజా ప్రభుత్వం అని ఏ పార్టీ సర్పంచ్ లేకుండా చూస్తున్నామని టిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని పార్టీలకు చెందిన సర్పంచులకు సమాన అవకాశాలు కల్పిస్తూ, ప్రజల సంక్షేమం మరియు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అచ్చంపేటనియోజకవర్గంలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణాను ప్రభుత్వం ప్రోత్సహించడం లేదని, ప్రభుత్వం ప్రకటించిన "మన ఇసుక -- మన వాహనం" విధానం ప్రకారమే ఇసుక రవాణా జరుగుతోందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుక రవాణాపై అనేక వివాదాలు, ఆరోపణలు వచ్చాయని,నేరెళ్ల ఘటనలో దళితులపై దాడులు , అక్రమ ఇసుక మాఫీయా తో దళితులపై అత్యాయత్నం దాడులు చేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీదని,అచ్చంపేటలో ఎక్కడ కూడా అక్రమ ఇసుక రవాణా జరగడం లేదని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు మన ఇసుక- మన వాహనం ద్వారానే ఇసుక రవాణా జరుగుతుందని, దళిత, బహుజన హక్కుల గురించి మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ఆ పార్టీ నాయకత్వానికి అనుగుణంగా రాజకీయ విమర్శలు చేయడం ఆయన రాజకీయ వైఖరిలో వచ్చిన మార్పు కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ గత పాలనపై ప్రజలకు వాస్తవాలు తెలుసని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పాలన అందిస్తూ అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరాములు, తిరుపతయ్యా,రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, మహేష్ పాల్గొన్నారు.

ములుగు పర్యాటక ప్రగతికి రాష్ట్రస్థాయి గుర్తింపు

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుకు ఘన సత్కారం



ములుగు జిల్లా సెప్టెంబర్26(మీడియా టుడే)

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లోని శిల్పారామం వేదికగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తెలంగాణ సమగ్రాభివృద్ధికి, ములుగు జిల్లా పర్యాటక ప్రగతికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావును ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల శిల్పకళా వైభవం రామప్ప దేవాలయం, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు--వేలాడే వంతెన, తెలంగాణ నయాగరాగా ప్రసిద్ధి చెందిన బొగత జలపాతం, ప్రకృతి వనమూలికల నడుమ దట్టమైన గుట్టపై వెలసిన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు మెరుగైన వసతులు కల్పిస్తూ స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో ప్రతిభ కనబరుస్తున్న అధికారుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ, ప్రోత్సాహం, నిరంతర పర్యవేక్షణతో ములుగు జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. మంత్రి అందిస్తున్న సలహాలు, సూచనలు, ఆదేశాలు జిల్లా పర్యాటక ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ గౌరవం జిల్లా అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి దేశవిదేశాల పర్యాటకులను ఆకర్షించేలా నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు.

స్వయంగా బాసర బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జనం బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

నిజామాబాదు సెప్టెంబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి):

గణేష్ నిమజ్జనం సందర్భంగా బాసర బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన పోలీస్‌బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, క్షుణ్ణంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నిమజ్జనానికి తరలివచ్చే గణేష్ విగ్రహాలు, భక్తులు మరియు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేపట్టిన ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా , సురక్షితంగా జరిగేలా అధికారులు మరియు సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.



జెండా జాతర ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాదు సెప్టెంబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి):
నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో శనివారం నిర్వహించిన జెండా జాతరలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందూరులో ఏళ్లుగా జెండా జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భాద్రపద మాసంలో వినాయకచవితికి ముందు జెండా జాతర ప్రారంభం అవుతుందన్నారు. జెండా ఆలయం నుంచి శోభాయాత్రగా పులాంగ్ వరకు కొనసాగి, అక్కడ వారం రోజులపాటు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు దర్శించుకొని వేంకటేశ్వర స్వామి కృపా కటక్షాలు పొందాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, మల్కాయి మహేందర్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే సెప్టెంబర్ 26:
పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు జాన్సమ్మ ఆదేశాల మేరకు శనివారం రోజు వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించన కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, అంజయ్య, దూలం సతీష్ తదితరులు ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పేదలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రైతుల మహా పాదయాత్రను విజయవంతం చేయండి



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 26
నల్గొండ జిల్లా పాలక వర్గాలు డిండి ప్రాజెక్టు పేరుతో చేస్తున్న జలదోపిడికి వ్యతిరేకంగా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం మహా పాదయాత్రకు సిద్దమైంది రేపు ఉదయం సెప్టెంబర్ 27న ఉల్పర నుండి కల్వకుర్తి కి 25 కిలోమీటర్లు మహా పాదయాత్ర విజయవంతం చేయాలని రైతాంగానికి ప్రజా సంఘాలకు ప్రజాస్వామ్య వాదులకు ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన నేతలు రాజేంద్రరెడ్డి, రాఘవచారి, నదానందం గౌడ్ పిలుపు నిచ్చారు.. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ తక్షణమే రద్దు చేయాలి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అందుకోసమే ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగము మహా పాదయాత్రకు సిద్ధమైంది సెప్టెంబర్ రేపు సెప్టెంబర్ 27 నుండి కల్వకుర్తికి ఈ మహా పాదయాత్ర జరుగుతుంది ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి రైతాంగం స్వచ్ఛందంగా రైతంగం భాగస్వాములు అవుతున్నారు. మన నీటి హక్కులను దక్కించుకోవడం కోసం మన పోరాటాన్ని కొనసాగించాల్సిందిగా ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ విజ్ఞప్తి చేస్తున్నాము.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

రజకుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి :రచమల్ల ఎల్లేష్



జగదేవ్‌పూర్ :సెప్టెంబర్ 26, (మీడియా టుడే)
జగదేవ్‌పూర్: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం రాష్ట్ర నాయకులు రచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, తెగువ, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. రజకుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ,కవిత శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, నర్సింలు, కర్ణాకర్, భాస్కర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక.. చాకలి ఐలమ్మ!

బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్
మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్ 26
పోరాట స్ఫూర్తిని తరతరాలకు చాటాలి
ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కుత్బుల్లాపూర్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం చౌరస్తాలో కుత్బుల్లాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తరతరాలకు చాటాలని, ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ రజక సంఘం అడ్వైజర్ జలిగం రాకేష్, అధ్యక్షుడు చింత స్వామి, ప్రధాన కార్యదర్శి సింగారం మల్లేష్, ఉపాధ్యక్షుడు మురళీతో పాటు సంఘం సభ్యులు సత్యనారాయణ, యాదగిరి, రాజు, చందు, వేణు, నర్సింగ్, విఠల్, నరేష్, వెంకటేష్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు శౌరి రాజ్, అడ్వకేట్ కృష్ణ, నాగేష్, కుమార్ పాల్గొన్నారు.

టీచర్ సోదరుడిపై ప్రిన్సిపాల్ కత్తితో దాడి?



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 26
టీచర్‌ను వేధిస్తున్నారంటూ ప్రశ్నించేందుకు వెళ్లిన వ్యక్తిపై దాడి ఆరోపణలు.. చంపేస్తానంటూ బెదిరించినట్లు ఫిర్యాదు సురారం: ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌ను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ విషయంపై ప్రశ్నించేందుకు టీచర్ శీతల్ సోదరుడు అనిల్ పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ రాజ్‌ను కలిసేందుకు వెళ్లినట్లు సమాచారం. ఈ క్రమంలో తనపై ప్రిన్సిపాల్ కత్తితో దాడి చేసినట్లు అనిల్ ఆరోపించారు. అంతేకాకుండా పాఠశాలను అమ్మినా సరే తనను చంపి అక్కడే పాతిపెడతానంటూ.బెదిరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఘటన అనంతరం బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. టీచర్‌ను వేధిస్తున్నారన్న ఆరోపణలతో పాటు తనపై కత్తితో దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారన్న అనిల్ ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేపట్టాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఇరువర్గాల వాదనలు, దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉంది.

ఆలేరు మున్సిపాలిటీలో కోతుల పట్టివేత



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు26/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు మరియు నివాస ప్రాంతాల్లో కోతుల సంచారం అధికమై ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలేరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కోతుల పట్టివేత కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బీజన బాలమణి బాస్కర్ కోతుల పట్టివేత కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి, కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కోతుల పట్టివేత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఇప్పటి వరకు 350కు పైగా కోతులను పట్టుకోవడం జరిగింది.ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి బాస్కర్, మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, జెట్ట నీరజ సిద్దులు, జుకంటి సంపత్, పురప్రముఖులు మల్లెల శ్రీకాంత్, వనరాసి మార్క్, తదితరులు కలిసి పరిశీలించారు.

సతీష్‌రెడ్డిని పరామర్శించిన బడే నాగజ్యోతి

సర్జరీ అనంతరం ఆరోగ్య పరిస్థితిపై ఆరా
త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



ములుగు, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):
అనారోగ్య సమస్యతో సర్జరీ చేయించుకున్న మాజీ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వై. సతీష్‌రెడ్డిని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి--జగదీష్ పరామర్శించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డిని కలిసి ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సర్జరీ అనంతరం ఆరోగ్యం ఎలా ఉందనే విషయాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సతీష్‌రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ కార్యకలాపాల్లో పాల్గొనాలని బడే నాగజ్యోతి ఆకాంక్షించారు. అనారోగ్య సమయంలో ఆయనకు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు అండగా నిలవాలని పేర్కొన్నారు. సతీష్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు పోరిక విజయరాం నాయక్, బీఆర్ఎస్వీ నాయకులు కొమరం సిద్దు, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం

గ్రామాల సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి
ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 26:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండలంలోని గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల స్థాయి ప్రజాపరిషత్ సమావేశం శనివారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ ఎ.రాములు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై మాట్లాడారు.గ్రామాల్లోని పలు సమస్యలను జిల్లా, మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాపరిపాలన ప్రభుత్వమని,ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని, దీర్ఘకాలిక సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. నకిరేకల్ నియోజకవర్గం రైతులకు సాగునీరు, తాగునీరు అందించేందుకు పిల్లాయి పెల్లి, ధర్మారెడ్డి పల్లి కాల్వలు అధ్వానంగా ఉన్నాయని,తగిన నిధులు కేటాయించి మరమ్మతులు చేయించి గ్రామాల్లో నీటి సౌకర్యం, రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.రామన్నపేట నుంచి అమ్మనబోలు వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని,జనంపెల్లి నుంచి కక్కిరేణి వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి,తాహసిల్దార్ లాల్ బహదూర్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్న జగన్మోహన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి,నాయకులు ఎండి అక్రమ్,రాయిని రమేష్, జెల్లా వెంకటేశం,శంభాల వెంకన్న,గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

ములుగు సెప్టెంబర్ 26 (మీడియా టుడే):



భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 28న ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం చేయడానికి యువత, రక్తదాతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అనేక మంది రోగులకు అత్యవసరంగా రక్తం అవసరమవుతోందని తెలిపారు. ముఖ్యంగా ములుగు ఏజెన్సీ ప్రాంతంలో రక్తహీనతతో బాధపడుతున్న వారు అధికంగా ఉన్నారని, అత్యవసర సమయాల్లో సకాలంలో రక్తం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని కోరారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి సహకారం విలువైనదేనని, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

రామన్నపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే వీరేశం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 26:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండల స్థాయి 2026 సంవత్సరపు ఉత్తమ ఉపాధ్యాయులను శనివారం స్థానిక మత్స్య గిరి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా సన్మానించారు. ఎంఈఓ టి.సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఉపాధ్యాయులు కూడా పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ మోటే రమేష్, సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, ఎమ్మార్పీ లాల్ బహదూర్,ఎంపిడిఓ ఆవుల రాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి,కె.శేఖర్, శేషాచారి,అవార్డు గ్రహీతలు,వివిధ సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇమ్మడి ఓదెలు కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు

మల్లంపల్లి సెప్టెంబర్ 26 (మీడియా టుడే):



మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి ఓదెలు తల్లి ఇమ్మడి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ఇమ్మడి లక్ష్మి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పొనుగంటి రవీందర్, కక్కర్ల సాంబయ్య, వార్డు సభ్యుడు కొంగరి నరేందర్, అంకం మహేందర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.